ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం f: fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
26-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 326, పేజీలు : 12 వెల : 6.50

సామాన్యుడికి అందని 'వైకుంఠం'! 2లో

దంతెవాడలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు నక్సల్స్ మృతి

## మైనారిటీ సంక్షేమం కోసం
# ప్రత్యేక ఆర్థిక ఉపప్రణాళిక



● వక్ఫ్‌బోర్డు ఆస్తుల రక్షణకు చర్యలు ● ప్రత్యేక ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేస్తాం ● ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రత్యేక ఉప ప్రణాళిక ద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా నమకూరతాయని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఉప ప్రణాళిక ద్వారా నిధుల కేటాయింపు, నిర్దేశిత సంక్షేమ కార్యక్రమాల కార్యచరణ సత్వరం జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు..మైనార్టీలకు చెందిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. ఆస్తులపై ఆరా తీయడంతో పాటు కబ్జాకు గురైన వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరు సేవలను వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం.వారి అభ్యున్నతికి చేపట్టిన పలు పథకాల అమలు, ఉప ప్రణాళిక ఏర్పాటు తదితరంశాలపై సిఎం జగన్ సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిము మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్థికంగాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు. వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యపరంగా వారికి అనేక సేవలను అందుబాటులో ఉంచి నట్లు వివరిం చారు. రాష్ట్రం వక్ఫ్ ఆస్తులనుకాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోం దన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహ ≫2

విశాఖలో జనవరి 7న ఒబిసి మోర్చా బహిరంగ సమావేశం 2లో



సోమవారం పులివెందుల చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్, తల్లి విజయమ్మ

## క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో
# సిఎం జగన్
### కిలోమీటర్ల మేర బారికేడ్లు ఏర్పాటు

**పులివెందుల, డిసెంబరు 25, ప్రభాతవార్త:** పులివెందులలోని సిఎస్ఐ చర్చిలో సోమవారం ఉదయం క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మూడోరోజు సోమవారం ఇడుపులపాయ ఎస్టేట్ నుండి హెలికాప్టర్ ద్వారా సిఎం జగన్ పులివెందుల చేరుకున్నారు. చర్చిలో జరిగిన సామూహిక ప్రార్థనా కూటముల్లో సిఎం జగన్, తల్లి విజయమ్మ, సతీమణి వైఎస్ భారతి, వైఎస్ ప్రకాష్‌రెడ్డి, వైఎస్ మనోహార్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితర కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. క్రిస్‌మస్ పర్వదిన ఆవశ్యకత గురించి ఫాస్టర్ వివరించారు. అనంతరం తల్లి విజయమ్మతో కలిసి సిఎం జగన్ కేకు కట్ చేసి ఇరువురు తినిపించుకున్నారు. తల్లి విజయమ్మ కుమారుడు జగన్‌కి ముద్దుపెట్టిఆశీర్వదించారు. అనంతరం నూతనసంవత్సరానికి సంబంధించిన క్యాలెండరును సిఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సత్యపథంవైపు నడవాలని, ఆ కరుణామయుడి ఆశీస్సులు అందరికీ అందాలని ఆకాంక్షించారు. అక్కడున్న క్రైస్తవ మతస్థులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న
# కరోనా కేసులు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కరోనా కొత్త వేరియంట్ జీఎస్-1లు కేసులు పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కేరళలో ఈ వేరియంట్ వ్యాప్తిలో ఉన్నందున అక్కడ నుంచి వచ్చే అయ్యప్పస్వాములకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ వేరియంట్ వలన వచ్చే కోవిడ్ రుగ్మతలు అంతగా ఆందోళనకరమైన అంశాలు కాకున్నా, సాక్షాత్తు ముఖ్యమంత్రి సిఎం జగన్ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ≫2


## 31లోగా పరిష్కరించకుంటే
# సమ్మె మరింత ఉధృతం
### అంగన్‌వాడీ కార్యకర్తల హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** పనిభారానికి తగిన వేతనం అడుతున్న తమ ఆందోళనను చులకన భావంతో చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తీవ్ర ఆక్షేపణీయమని అంగన్‌వాడీవర్కర్స్ సంఘం(సీఐటీయు) నాయకులు వ్యాఖ్యానించారు. తమ సమస్యలను పరిష్కరించడానికి బదులు అణచివేత వైఖరిని ప్రభుత్వం వ్యవహరించడం సహించరానిదన్నారు. తమ సమ్మె విషయంలో ప్రభుత్వం ఈ నెల 31 నాటికి పరిష్కరించకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని సిఐటియు హెచ్చరించింది. కనీస వేతనం రూ.26వేలుకు పెంచాలని, గ్రాట్యూటీతోపాటుగా ఇతరసమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని గత 14రోజులుగా ≫2

# ముంచిన పొగమంచు

◆ పలు రాష్ట్రాల్లో దట్టంగా కమ్ముకున్న వైనం ◆ విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** దేశ రాజధాని ఢిల్లీ సహా పలు రాష్ట్రాలను పొగమంచు కమ్మేసింది. ఢిల్లీలో ఉష్ణోగ్రత 9.4 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఈ కారణంగా రహదారిపై ప్రయాణాలు అత్యంత కష్టంగా మారాయి. మరోవైపు పాలం విమానాశ్రయంలో ఎదురుగా కొద్ది మీటర్ల దూరంలో ఉన్న వస్తువులు కూడా కనిపించనంత దట్టంగా పొగ మంచు కమ్ముకుంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం ఇక్కడ రన్‌వేపై విజిబిలిటీ దారు ణంగా పడిపోయింది. దీంతో అత్యవసరంగా టేకాఫ్ కావాల్సిన విమానాల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సివచ్చింది. పలు జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇప్పటికే ఈ విమానాశ్రయానికి వస్తున్న పలు విమానాలను దారి మళ్లించారు. ప్రయాణికులు ఫ్లైట్ స్టేటస్‌ను తరచూ చెక్ చేసుకోవాలని స్పైస్‌జెట్ కోరింది. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లోని వివిధ ఎయిర్‌పోర్టుల్లో కూడా విజిబిలిటీ 0 మీటర్లకు పడిపోయినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇక హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తున్న కొన్ని విమానాలను కూడా తక్కువ విజిబిలిటీ కారణంగా దారి మళ్లించారు. దట్టమైన పొగమంచు కారణంగా సోమవారం ఉదయం 6 గంటలకు దిగాల్సిన బెంగళూరు, ముంబై విమాన సర్వీసుల ల్యాండింగ్‌కు ఎటిసి అధికారులు అనుమతించలేదు. మరో మూడు విమాన సర్వీసులను గన్నవరం మళ్లించారు.



అమృత్‌సర్‌లోని స్వర్ణాలయంపై పొగమంచు ఆవరించిన దృశ్యం





# సామాన్యుడికి అందని 'వైకుంఠం'!

## నేరుగా కొండకు వస్తే ఆలయానికి నో 'వే'?

**తిరుమల, డిసెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ధనుర్మాసంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలోపల పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం సామాన్యభక్తులకు నిరాశే కలిగిస్తోంది. రోజువారీగా సాధారణ సర్వదర్శనం కల్పించే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఈ పదిరోజులు ఆ దర్శనాలను పూర్తిగా రద్దుచేయడంతో ఇప్పటికే తెలుగురాష్ట్రాలనుండేగాక తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. ఈ భక్తులకు ఎటువంటి దర్శన టోకెన్లుగానీ, టిక్కెట్లు గానీ అందుబాటులో లేకపోవడంతో ఆలయంలోపలకు వెళ్లే అవకాశం లేకపోతోంది. దీంతో చాలామంది రెండు రోజులుగా సరాసరి మూడునాలుగువేలమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుని ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకుని, తిరుమలలో విశేషాలంకరణలతో ఏర్పాటుచేసిన రంగనాథస్వామి ఆలయం దర్శించుకుని తిరుగుప్రయాణమవుతున్నారు. గత రెండు రోజులుగా శని, ఆదివారాల్లో వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి పర్వదినాల్లో తిరుమలకు భారీగా భక్తులు చేరుకున్నారు. 80వేలవరకు టిక్కెట్లు, సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేయడంతో అందుకున్న భక్తులే ఆలయంలోపలకు చేరుకుని మోక్షమార్గం వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శించుకోగలిగారు. టోకెన్లులేని భక్తులు మూడునాలుగు వేలమంది వరకు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఇలాంటి వారిలో తమిళనాడు నుండి వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అధికంగా ఉంది.

పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి డిసెంబర్ 23వతేదీ నుండి జనవరి 1వరకు ఆన్‌లైన్‌లో పదిరోజులకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షల టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో పదిరోజులకు 4.23లక్షలు టైమ్‌స్లాట్ టోకెన్లు విడుదల చేసిన టిటిడి సరాసరి సోమవారం ఉదయం వరకు పూర్తిగా జనవరి 1వరకు దర్శన టోకెన్లు మంజూరుచేసింది. ఈ టోకెన్లు జారీ సంగతి తెలియని భక్తులు సాధారణరోజుల్లాగే తిరుమలకు చేరుకుంటున్నారు. ఇక్కడ వైకుంఠం-2క్యూకాంప్లెక్స్‌లో అనుమతించక పోతుండటంతో పరిస్థితి తెలుస్తోంది. దీంతో చేసేది లేక సామాన్యభక్తులు శ్రీవారిని దర్శించుకోలేమని నిరాశ వెలిబుచ్చుతున్నారు. పెరిగిన భక్తుల రద్దీతో సోమవారం ఉదయం నుండి 2లడ్డూలు ప్రతి భక్తునికి విక్రయిస్తున్నారు. అదనపు లడ్డూలు కావాలంటే కౌంటర్లలోని సిబ్బంది ఇవ్వలేమని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. దీంతో సామాన్యభక్తులు దర్శనం లేకపోయినా లడ్డూలు ఇవ్వలేరా?అని నిట్టూర్చుతున్నారు. గత రెండురోజుల పరిస్థితి గమనిస్తే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు, ఆఫ్‌లైన్ టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు, ప్రోటోకాల్‌లో ఉన్న స్వయంగా వచ్చిన ప్రముఖులకు విఐపి బ్రేక్, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు కలిగిన భక్తులు తిరుమలకు చేరుకుని స్వామివారిని వైకుంఠద్వారంలో దర్శనం చేసుకున్నారు. ఏకాదశిరోజు శనివారం అర్ధరాత్రి వరకు 67,906మంది భక్తులు మహాలఘులో స్వామివారిని దర్శించుకోగా,కానుకల ద్వారా 2.50కోట్లు ఆదాయం, ద్వాదశిరోజు ఆదివారం 63,519మంది భక్తులు దర్శనం చేసుకోగా 5.05కోట్లు హుండీ ఆదాయం లభించింది. సోమవారం సాయంత్రం వరకు 45వేలమంది భక్తులకు మహాలఘులో వైకుంఠద్వార దర్శనం చేయించారు. ఆలయంలోపల అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయడం, సిఫార్సులేఖలు రద్దుతో సామాన్యభక్తులు మాత్రం ముక్తిమార్గం వైకుంఠద్వార దర్శనం చేసుకోలేకపోతున్నామని అసంతృప్తి చెందుతున్నారు. మరీ టిటిడి అధికారులు ఈ సామాన్యభక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుంటారా అనేది చూడాల్సిందే. 2024 జనవరి 1వతేదీ వరకు సాధారణ సర్వదర్శనం రద్దుచేయడంతో సామాన్యభక్తులకు కష్టాలు తప్పడంలేదు.

# ప్రత్యేక ఆర్థిక ఉపప్రణాళిక

≫ రించిందన్నారు.మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకో లేదన్నారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్లకాలంలో మైనార్టీలకు అండగా నిలిచింద న్నారు.అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యాచరణను చేపట్టాలన్నారు.భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోం గార్డులను వాటి రక్షణకోసం ఏర్పాటు చేయాల న్నారు. ఆయా భూములను ఏ మేరకు వాడుకో గలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు. నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు.ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయాల న్నారు. మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సీఎం జగన్మోహనరెడ్డి ఈ సమావేశంలో తెలుసుకుంటూ ఆయా ఉద్యోగా లను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికా రులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సీఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు.ఈ ప్రతిపాదనపై సిఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.హజ్ కమిటీలు,వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాల న్నారు. కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అంద జేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి, అర్థాం తరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు.అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు. విజయవాడలో ఇటీవలనే క్రిస్టియన్ పాస్టర్లుకు గౌరవ వేతనాలను అందజేసినట్లు తెలిపారు. విదారాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం అంకితభావంతో ప్రత్యేక చర్యలు తీసుకు ంటున్నట్లు వివరించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, ఇతరంశాలపై మైనా ర్టీలకు సీఎం జగన్మోహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు.ఆమేరకు మైనార్టీ సంక్షేమానికి సంబంధించి సంబంధిత అధికారులకు సిఎం జగన్ ఎప్పటి కప్పుడు కీలకాదేశాలు జారీచేస్తున్నారు.ఈ సంద ర్భాల్లో అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వక్ఫ్ ట్రిబ్యు నల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించు కోవాలన్నారు. మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశానవాటికలు లేకపోవడ మన్నారు. మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు ఈ ఏడాది ప్రాధాన్యత అంశంగా తీసుకుని మైనార్టీలకు కొత్త శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమా మ్‌లు, మౌజములు, పాస్టర్లుకు సకాలంలో గౌరవ వేతానాల చెల్లింపులు జరగాలన్నారు.వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇమామ్.,మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికా రులు సమాచారం అందిస్తున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాల న్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపన సమాచారంపై సిఎం జగన్మోహనరెడ్డి స్పందిస్తూ ఈ హస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు.ఆ దిశలో జరుగు తున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులను అడిగి తెలుసుకు న్నారు.రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశా లలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన అన్ని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాల న్నారు. వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతో పాటు వక్ఫ్ భూముల సర్వే జరగాలన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 500 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి సూచించారు.

## విశాఖలో జనవరి 7న ఒబిసి మోర్చా బహిరంగ సమావేశం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ, డిసెంబర్25, ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పేద ప్రజల గురించి కార్యచరణతో కూడిన పథకాలను అమలు చేసిన ఘనత దివంగత మాజీ ప్రధాని అటల్‌బీహారి వాజ్‌పాయ్‌కు దక్కుతుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తూ, మరిన్ని పథకాలను అందుబాటు లోకి ప్రధాని నరేంద్రమోడీ తీసుకుని వస్తున్నార న్నారు. జనవరి7న విశాఖపట్టణంలో ఒబిసి మోర్చా బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడ భారతీయ జనతా పార్టీ ఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ కార్యక్ర మంలో భాగంగా దివంగత వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి దగ్గుబాటి పురందేశ్వరి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వాజ్‌పేయ్ రాజకీయ నాయకుడు కాదన్నారు.రాజనీతి కలిగిన వ్యక్తి అని కొనియాడారు.అందరిని కలుపుకొని పోయే వ్యక్తి వాజ్‌పేయ్ అన్నారు.




ఒడిశాలోని పూరీలో సముద్రం ఒడ్డున సోమవారం క్రిస్మస్ సందర్భంగా శిల్పి పట్నాయక్ ఇసుకతో అద్భుతంగా తీర్చిదిద్దిన శాంతాక్లజ్ సైకత శిల్పం

# గిన్నెస్‌కు ఎక్కిన 'సైకత' శాంతాక్లజ్

**భువనేశ్వర్, డిసెంబరు 25:** సైకతశిల్పిగా పేరు పడిన ఒడిశా శిల్పి సుదర్శన పట్నాయక్ ఈసారి ఏకంగా గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కారు. 20 అడుగుల ఎత్తున క్రిస్మస్‌డే సందర్భంగా ఆయన పూరిలోని బ్లూఫ్లాగ్‌లో భారీ శాంతాక్లాజ్ విగ్రహాన్ని రూపొందించారు. రెండు టన్నుల ఉల్లిగడ్డలను కూడా ఈ విగ్రహం ఏర్పాటుకు వినియోగించినట్లు తెలిపారు. 100 అడుగుల పొడవు, 20 అడుగుల ఎత్తు, 40 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని రూపొందించారు. ప్రతి ఏటా క్రిస్మస్‌రోజున ఒక ప్రత్యేకతను రూపొందిస్తామని ఈసారి భారీ శాంతా క్లాజ్ విగ్రహాన్ని రూపొందించినట్లుతెలిపారు. అంతేకాకుండా విగ్రహం దిగువభాగంలో పుడమిని హరితంచేయండి, మొక్కలను బహూకరించండి అన్న సందేశంకూడా ఇచ్చారు.

పర్యావరణ పరిరక్ష ణకు ఈ సందేశం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. మరిన్ని మొక్కలు నాటాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. పర్యావరణ మార్పులు ఎలా ఉన్నాయో మనందరికీ తెలుసునని అందు వల్లనే మరిన్ని మొక్కలు నాటాలన్నారు. ఈ శిల్పాన్ని పూరినతచేసేందుకు ఎనిమిది గంటలు పట్టిందని, ప్రపంచం మొత్తం క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో మానవాళికి క్రిస్మస్ శుభాకాంక్షలు చెపుతూ ఈ శిల్పం తయారుచేసినట్లు తెలిపారు. ఉల్లిగడ్డలు, ఇసుకతోనే రూపొందిం చినట్లు చెప్పారు.

## శాంతి, సమాధానం,ప్రేమ,కరుణల్లోని అంతరార్థాన్ని విశ్వానికి అందించిన మహనీయుడు క్రీస్తు: గవర్నర్ అబ్దుల్ నజీర్



సోమవారం రాజ్‌భవన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గవర్నర్ నజీర్‌ను సన్మానిస్తున్న క్రైస్తవ పెద్దలు

**విజయవాడ.డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి, సమాధానం,ప్రేమ,కరుణల్లోని అంతర్థాన్ని విశ్వానికి అందించిన మహనీయుడు క్రీసు అని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.రాష్ట్ర ప్రజ లకు, క్రైస్తవ సోదరులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాజభవన్‌లో క్రిస్మస్ పర్వదినం సంద ర్భంగా ప్రత్యేకంగా వేడుకలను చేసారు. క్రిస్మస్ ఉత్సవాల్లో భాగంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తన సతీమణి,చిన్న పిల్లలతోకలిసి భారీ కేక్‌ను కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి,కరుణ,సహనం, ప్రేమలు ప్రపంచా నికి చాటి చెప్పిన మహనీయుడు ఏసు ప్రభువన్నారు. విశ్వమానవళికి ఆయన శాంతిసందేశం అందిం చారన్నారు. ప్రజలందరు సంఘటితంగా ఉండాలని ఆకాంక్షించారు.క్రిస్మస్ అంటే యేసు ప్రభువును జ్ఞా పకం చేసుకునే సమయ మన్నారు. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ, సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేలు కొలుపుతూ యేసు బోధ లను ఆదరించే సందర్భం. ధర్మం, విశ్వాసపూర్తి మైన గమనానికి యేసుక్రీస్తు జీవనం మనందరికి ప్రేరణనిస్తుందన్నారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రపంచంలో శాంతి, సామరస్యం కోసం ప్రార్థిస్తు న్నట్లు తెలిపారు."అందరికి హ్యాపీ మెరి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో బిషప్ సంపత్,అబినేజర్‌లు సువార్త వర్తమానం తెలిపారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:25/12/23

| DAY - SINGAM SERIES Dr No:219 | DAY - KUIL SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 471338 | 1st Prize Rs.100000/- 999925 |
| 2nd Prize Rs.7000/- 17139 | 2nd Prize Rs.7000/- 44459 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14514 21352 44304 52986 68834 | 41388 41829 43103 48039 60978 |
| 73582 89313 89387 91784 97731 | 64345 72640 83189 83255 96111 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0644 1791 1811 2022 2511 3465 3789 | 0805 1169 2511 3052 3317 4202 6201 |
| 4225 6207 7785 | 8907 9158 9296 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0543 1052 2223 2258 2811 2860 7765 | 1180 5485 5806 6129 6770 7607 8335 |
| 8510 8778 9778 | 8374 8435 9787 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0137 1239 2659 4463 6131 8068 8789 | 0107 2010 3613 5170 6095 7475 8888 |
| 0140 1242 2742 4687 6137 8202 8854 | 0167 2030 3720 5190 6109 7497 9047 |
| 0173 1263 2837 4728 6306 8248 8867 | 0388 2194 3795 5220 6232 7636 9102 |
| 0454 1291 3186 4858 6441 8300 9492 | 0586 2256 3797 5448 6233 7683 9365 |
| 0758 1311 3371 5128 6709 8319 9648 | 1305 2291 3907 5459 6237 7873 9423 |
| 0830 1376 3444 5224 6740 8339 9650 | 1403 2398 4124 5488 6349 7885 9445 |
| 0887 1478 3446 5235 7166 8403 9787 | 1425 2425 4308 5640 6618 7988 9569 |
| 0910 1566 3795 5352 7334 8438 9874 | 1519 2590 4327 5703 6642 8029 9764 |
| 0911 1757 4017 5416 7403 8441 9899 | 1553 2997 4405 5754 6732 8130 9777 |
| 0929 2176 4020 5645 7484 8466 9927 | 1573 3051 4406 5798 6941 8543 9908 |
| 1041 2284 4084 5695 7504 8474 | 1675 3210 4429 5912 7240 8585 |
| 1060 2395 4153 5825 7505 8639 | 1712 3262 4780 5970 7322 8618 |
| 1074 2420 4157 5975 7560 8779 | 1763 3275 4860 5996 7324 8665 |
| 1118 2495 4171 6002 7827 8782 | 1839 3282 4875 6015 7413 8767 |
| 1222 2555 4433 6054 7956 8785 | 1920 3574 4970 6024 7420 8769 |

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:25/12/23

| DAY - ROSA SERIES Dr No:219 | DAY - DEAR SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 348747 | 1st Prize Rs.100000/- 124854 |
| 2nd Prize Rs.7000/- 99372 | 2nd Prize Rs.7000/- 87648 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02176 13657 28796 29755 30910 | 14664 15296 19174 22092 27102 |
| 32462 44559 46860 68817 77537 | 37539 39465 45357 67988 89396 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2488 4174 4407 4768 5255 5773 6382 | 1125 2255 3259 4167 4210 6529 6608 |
| 7774 9204 9338 | 6866 7527 9982 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0200 1831 2577 5581 5594 6444 7435 | 0802 2343 3241 4035 5364 5479 8637 |
| 8435 8812 9123 | 9074 9491 9603 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1422 3786 4952 6291 7148 8917 | 0106 1914 2967 4735 5853 7454 9354 |
| 0033 1676 3913 4956 6410 7370 9174 | 0144 1932 3038 4736 6026 7505 9361 |
| 0190 1957 3970 4990 6416 7453 9266 | 0434 2054 3123 4746 6450 7620 9420 |
| 0419 2295 4033 5035 6443 7475 9314 | 0583 2105 3189 4812 6694 7688 9550 |
| 0421 2325 4034 5038 6500 7587 9334 | 0640 2126 3403 4827 6788 7708 9617 |
| 0445 2334 4070 5104 6530 7847 9412 | 0663 2134 3534 4837 6812 7765 9723 |
| 0498 2400 4086 5212 6666 8098 9507 | 0877 2179 3901 4849 6943 8206 9855 |
| 0602 2506 4155 5393 6727 8370 9598 | 1042 2244 3924 4936 6982 8240 9857 |
| 0760 2536 4325 5491 6805 8401 9615 | 1065 2417 4071 5047 7014 8312 9975 |
| 0810 2627 4411 5702 6910 8437 9674 | 1134 2446 4257 5055 7124 8547 9995 |
| 0950 2889 4414 5747 6951 8456 | 1221 2499 4293 5120 7253 8712 |
| 1073 3296 4437 5776 6986 8486 | 1230 2537 4424 5172 7288 8841 |
| 1165 3565 4459 5816 7033 8507 | 1311 2670 4531 5563 7354 8890 |
| 1280 3592 4719 6067 7118 8659 | 1553 2690 4633 5702 7375 8986 |
| 1281 3671 4737 6195 7126 8671 | 1560 2911 4668 5808 7398 9038 |

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:25/12/23

| DAY - THANGAM SERIES Dr No:219 | DAY - VAIRAM SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.100000/- 219110 | 1st Prize Rs.50000/- 843500 |
| 2nd Prize Rs.7000/- 15096 | 2nd Prize Rs.7000/- 96330 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10694 28574 39378 55227 56083 | 00141 17238 17855 18723 59636 |
| 60174 82998 84696 87461 99362 | 75153 82629 83206 90904 92001 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0253 1956 3265 5129 5445 5612 6119 | 1494 1615 1625 3949 5740 5906 6244 |
| 6869 6902 7263 | 6749 7061 7390 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1052 1233 1257 2627 5073 5550 6507 | 1414 2079 2093 4145 4669 5091 6908 |
| 6568 8007 9269 | 8192 9613 9615 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1706 3225 4869 6676 7351 9203 | 0023 1243 3224 4597 5847 7896 9074 |
| 0039 1796 3259 4933 6694 7560 9332 | 0026 1393 3369 4642 6081 7962 9255 |
| 0233 1865 3560 5011 6768 7578 9448 | 0336 1454 3524 4782 6095 8307 9461 |
| 0471 1882 3701 5199 6780 7733 9604 | 0354 1481 3624 4883 6165 8317 9502 |
| 0732 1931 3754 5241 6812 8151 9655 | 0394 1586 3689 5035 6278 8509 9574 |
| 0840 2072 4038 5255 6926 8165 9750 | 0565 1629 3777 5104 6346 8513 9731 |
| 0946 2102 4130 5493 6934 8215 9774 | 0703 1749 3835 5266 6399 8614 9740 |
| 1088 2223 4166 5591 7052 8293 9785 | 0706 1853 3894 5267 6456 8682 9839 |
| 1145 2589 4180 5654 7091 8506 9864 | 0742 2095 3976 5515 6484 8771 9922 |
| 1218 2689 4263 5673 7147 8545 9939 | 0831 2256 4166 5527 6745 8861 9985 |
| 1395 2730 4343 5919 7154 8680 | 0895 2261 4240 5567 7163 8883 |
| 1404 2762 4392 6093 7165 8965 | 0972 2574 4260 5696 7415 8921 |
| 1429 3098 4560 6185 7182 9127 | 1183 2627 4271 5749 7569 8995 |
| 1658 3131 4761 6419 7221 9132 | 1210 2697 4348 5805 7604 9031 |
| 1685 3213 4776 6534 7290 9141 | 1219 2817 4579 5827 7801 9070 |

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:25/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:219 | DAY - MANI SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 569253 | 1st Prize Rs.50000/- 546411 |
| 2nd Prize Rs.7000/- 74079 | 2nd Prize Rs.7000/- 95410 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10565 10821 30085 46573 54774 | 10414 12607 33279 58087 59916 |
| 57809 68507 86127 97661 98958 | 68141 72870 75973 89069 90576 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0480 0736 1253 1351 3903 4521 4815 | 1959 2271 2430 2778 2801 4369 4461 |
| 5112 7013 7822 | 4499 6299 7681 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0678 1020 1109 1257 2375 4624 5623 | 0891 2056 6844 6848 7325 7469 8499 |
| 5694 6508 8591 | 9045 9634 9868 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1662 2638 3997 5971 7602 9153 | 0002 1088 3533 4940 6406 7958 9553 |
| 0077 1728 2673 4002 6008 7656 9321 | 0059 1215 3661 5171 6574 7973 9569 |
| 0208 1852 2695 4262 6117 7799 9391 | 0232 1282 3689 5280 6585 8125 9591 |
| 0512 1911 2788 4315 6151 7968 9393 | 0237 1771 3698 5351 6667 8126 9674 |
| 0595 1920 2833 4365 6179 8003 9507 | 0375 1804 3970 5621 6727 8132 9707 |
| 0676 1981 2859 4632 6234 8034 9630 | 0525 1808 4055 5642 6832 8239 9778 |
| 0763 2064 3110 4900 6249 8080 9816 | 0537 1822 4112 5668 6887 8372 9848 |
| 0806 2211 3114 4979 6528 8178 9861 | 0544 1882 4146 5720 7116 8706 9911 |
| 0891 2440 3197 5216 6755 8234 9893 | 0629 2167 4270 5975 7131 8749 9942 |
| 0931 2446 3563 5223 6806 8517 9970 | 0746 2352 4277 6053 7152 8982 9977 |
| 1084 2516 3565 5239 7211 8752 | 0753 2466 4296 6054 7343 9039 |
| 1199 2521 3585 5274 7353 8839 | 0773 2576 4742 6079 7359 9168 |
| 1291 2570 3674 5298 7463 8854 | 0840 2996 4760 6101 7512 9412 |
| 1444 2604 3756 5524 7488 8922 | 0923 3101 4783 6163 7573 9498 |
| 1474 2613 3919 5560 7536 9130 | 1007 3277 4885 6284 7914 9551 |

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:25/12/23

| DAY - KUMARAN SERIES Dr No:219 | DAY - VISHNU SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.50000/- 167439 | 1st Prize Rs.50000/- 443940 |
| 2nd Prize Rs.7000/- 52715 | 2nd Prize Rs.7000/- 34674 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01391 10596 34325 45942 64383 | 00587 10979 14339 30826 31851 |
| 78137 79309 81975 87141 97182 | 38137 41184 51898 81358 83135 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1812 2302 5124 5985 6263 6537 8831 | 0337 1781 4062 5980 6381 6472 8179 |
| 9215 9488 9731 | 8361 8457 8459 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0021 0104 1874 2532 3537 4215 4484 | 1183 2360 2540 3248 3910 4712 4966 |
| 5677 6071 8015 | 6340 8208 8757 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0017 1566 3340 4816 6129 7366 8884 | 0180 2091 3218 5117 6689 8017 9043 |
| 0064 1725 3693 4845 6155 7536 8903 | 0584 2133 3441 5127 6771 8107 9098 |
| 0107 1795 3705 5004 6253 7572 8989 | 0586 2182 3493 5139 6776 8134 9109 |
| 0330 1830 3803 5279 6634 7723 9278 | 0719 2283 3500 5210 6798 8298 9330 |
| 0479 1877 3908 5311 6678 7823 9332 | 0764 2314 3577 5263 6851 8302 9389 |
| 0489 1932 3925 5385 6732 7881 9715 | 0944 2345 3761 5376 7039 8334 9518 |
| 0497 1984 3930 5462 6870 7960 9723 | 0994 2426 3829 5550 7100 8371 9591 |
| 0549 2178 3948 5589 6883 7963 9765 | 1063 2459 3847 5671 7232 8434 9827 |
| 0813 2210 4029 5612 6955 8044 9894 | 1094 2555 3945 5735 7310 8469 9994 |
| 0819 2222 4219 5723 7009 8097 9962 | 1175 2646 3972 5917 7402 8687 9995 |
| 1054 2489 4436 5733 7107 8216 | 1247 2712 3978 6306 7414 8707 |
| 1104 2680 4627 5875 7210 8226 | 1277 2927 4090 6418 7497 8743 |
| 1121 2728 4709 5981 7220 8324 | 1351 3044 4702 6609 7846 8831 |
| 1229 2864 4720 6005 7311 8713 | 1642 3160 4895 6635 7856 8883 |
| 1366 2919 4753 6066 7333 8834 | 1663 3200 4935 6670 7965 8923 |

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:25/12/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:219 | DAY - LION SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 735686 | 1st Prize Rs.50000/- 745982 |
| 2nd Prize Rs.7000/- 68975 | 2nd Prize Rs.7000/- 91279 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13899 24457 35353 46262 57101 | 12506 23883 34898 45569 56109 |
| 57618 68689 79654 81999 92599 | 67725 78790 89707 91580 91891 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2564 2702 2737 3205 5677 5802 6758 | 0366 1357 1898 1994 2669 3357 5195 |
| 7880 9237 9266 | 5631 7065 7281 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1858 2649 2916 3685 3818 4583 5406 | 0521 0641 0911 2079 5824 5874 7987 |
| 6992 9911 9975 | 9022 9302 9350 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1743 2975 4554 6461 7939 9080 | 0040 2393 3778 5237 6240 7845 9397 |
| 0151 1918 3051 4957 6540 8034 9094 | 0475 2676 4084 5263 6366 8042 9418 |
| 0260 1995 3061 5310 6655 8226 9191 | 0618 2805 4087 5264 6443 8043 9483 |
| 0288 2012 3144 5496 6671 8254 9209 | 0662 2813 4411 5302 6457 8084 9496 |
| 0401 2017 3195 5752 6782 8270 9245 | 0800 2868 4438 5322 6632 8457 9560 |
| 0502 2052 3445 5925 7193 8278 9478 | 0996 2911 4679 5419 6863 8532 9720 |
| 0526 2142 3504 5940 7204 8291 9481 | 1100 2954 4686 5518 6927 8575 9754 |
| 0666 2166 3564 6025 7406 8543 9778 | 1168 3105 4707 5539 7038 8715 9810 |
| 0764 2229 3604 6032 7408 8692 9815 | 1336 3122 4803 5603 7066 8908 9882 |
| 1005 2403 3955 6188 7452 8740 9931 | 1532 3244 4863 5606 7571 9089 9927 |
| 1035 2415 4093 6337 7471 8882 | 1569 3273 4990 5873 7576 9114 |
| 1130 2451 4153 6370 7589 8885 | 1971 3277 5071 5886 7629 9178 |
| 1334 2610 4282 6408 7607 8943 | 1987 3292 5153 5964 7738 9267 |
| 1465 2739 4469 6414 7612 9012 | 2098 3375 5160 6010 7748 9378 |
| 1479 2917 4530 6425 7817 9051 | 2374 3680 5207 6113 7755 9385 |



ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

# మరింత ఉధృతం

≫ అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్లు సమ్మె చేస్తునన్నారు. సిపిడిఒ, ఆర్డీవో, మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఆయా జిల్లా,మండల కేంద్రాల్లోని వివిధ కూడళ్లలో ధర్నాలు చేస్తున్నారు.55,607 అంగన్‌వాడీ కేంద్రాలు ఈ ఆందోళన కారణంగా మూతపడ్డాయి. ప్రభుత్వం ఈ కేంద్రాలను సచివాలయ సిబ్బంది తెరిచినా అంగన్‌వాడీ కార్యకర్తలు అడ్డుకుంటున్నారు.దాదాపు లక్షమంది అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు ఈ ఆందోళనలో పాల్గొంటున్నారు. సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ సంఘం(సీఐటీయు) నాయకులు మీడియాతో మాట్లాడుతూ జనవరి మొదటి వారం నుంచి తమ ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

# కరోనా కేసులు

≫ హెచ్చరించిన పరిస్థితులున్నాయి.కోవిడ్ సోకగానే సాధారణ లక్షణాలు జలుబును పోలి ఉంటాయి. తలనొప్పి, గొంతు, రొమ్ముపడిశం, తలనొప్పి.జ్వరం ఒళ్ళు నొప్పులు దగ్గు వంటివి మాత్రమే రోగుల్లో కన్పిస్తున్నాయంటున్నారు, విశాఖ,ఉబయగోదావరి జిల్లాలు,అక్కడ ఉమ్మడి కృష్ణా జిల్లాలో జీఎస్-1 లక్షణాలున్న కేసులు గుర్తిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు.ఇప్పటి వరకు ఈ తరహా లక్షణాలతో 24మంది వరకు రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు చెబు తున్నారు. వీరికి వెంటనే వైద్య రక్షక చర్యలను చేపట్టి,నమునాలను జీనోమ్ టెస్టులకు పంపించినట్లు తెలిపారు.వీటిలో ఇప్పటి వరకు పాజిటీవ్ నివేదికలు రాలేదంటున్నారు. అయిన ప్పటికి ఆస్పత్రుల్లో అన్ని మందులు,ర్యాండప పరీక్షలు అందుబాటులో ఉన్నామని అధికారుల వివరిస్తున్నారు.ఎక్కడిక్కడ వైద్యులు,55వేలకు పైగా కాన్‌సెన్‌ట్రేషన్లను ఏర్పాటు చేసామని వైద్యులు చెబుతున్నారు.

# దంతెవాడ సుక్మా సరిహద్దులో ఎన్‌కౌంటర్

## ముగ్గురు నక్సలైట్లు మృతి

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ సుక్మా సరిహద్దు ప్రాంతంలోని తుమ్మాపాల్, డబ్బాకున్నా గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, నక్సలైట్లకు మధ్యజరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు నక్సలైట్లు మరణించారు. ముగ్గురి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ సమయంలో భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నక్సల్స్ సంబంధిత సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. కాటేకళ్యాణ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దబ్బకున్న గ్రామ సమీపంలోని కొండ సమీపంలో ఎన్‌కౌంటర్ జరిగిందని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) సుందర్ రాజ్ పి. మీడియాకు తెలిపారు. ఆదివారం సాయంత్రం 5.30గం.ల ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.

నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ సమయంలో భద్రతా సిబ్బంది ఉమ్మడి బృందం ఆ ప్రాంతంలో ఉందని ఆయన చెప్పారు. ఆ సమయంలో నక్సలైట్లతో ఎదురుకాల్పులు జరిగాయి. రాష్ట్ర పోలీసు, జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి), బస్తర్ ఫైటర్స్‌లోని రెండు విభాగాల సిబ్బంది ఆపరేషన్‌ను ప్రారంభించారని సుందర్‌రాజ్ పి. చెపాపరు. ఈ ఆపరేషన్ దంతెవాడ సుక్మా అంతర్ జిల్లా సరిహద్దులోని తుమ్‌క్‌పాల్ పోలీస్ క్యాంపు నుంచి దబ్బకున్న వైపు సాగుతోంది.

## వారం - వర్జ్యం

తేది : 26-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి తె.6.02, మృగశిర రా.10.21,
వర్జ్యం లేదు, దు.ఉ.8.47-9.32,
2) రా.10.50-11.42
శుభసమయం ఉ.7.00-7.40, మూల కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** గృహం, వాహనాల కొనుగోలు యత్నాలను ముమ్మరం చేస్తారు. స్పెక్యులేషన్ లాభించదు.

**వృషభం:** ఆర్థికంగా బాగుంది. రావాల్సిన ప్రయోజనాలకు ప్రయత్నాలు ముమ్మరం

**మిథునం:** వృత్తి, ఉద్యోగాల పరంగా పురోభివృద్ధి గోచరిస్తోంది. నిర్మొహమాట వైఖరి లాభిస్తుంది.

**కర్కాటకం:** దైవానుగ్రహం వెన్నంటి రక్షిస్తున్నట్లుగా సంఘటలు చోటు చేసుకుంటాయి.

**సింహం:** కొత్త వ్యాపారాన్ని ప్రారంభించడానికి గాను సమాలోచనలు ప్రారంభిస్తారు.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలున్నాయి.

**తుల:** అపార్థాలు పొరపాట్లు చోటు చేసుకోకుండా ముందుచూపుతో వ్యవహరించండి.

**వృశ్చికం:** పెన్షన్ తాలూకు వ్యవహారాలలో ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి.

**ధనుస్సు:** ఎడ్డెమంటే తెడ్డెమనే వారితో చికాకులు ఏర్పడతాయి. చాలా వరకు అనుకూలంగానే ఉంది.

**మకరం:** కొనుగోళ్ళు, చిన్నపాటి పెట్టుబడులు, ధనవ్యయానికి కారణం అవుతాయి.

**కుంభం:** అనుకూలమైన బదిలీ లేక ఉపకరించే రాయితీలు లభిస్తాయి. ఋణాలను చేస్తారు.

**మీనం:** న్యాయపరమైన అంశాలు ఆశించిన స్థాయిలో ఉండవు. దైవ దర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్



# శాంతి సమాధానం కలిగి ఉండాలి

## సిఎం జగన్ క్రిస్మస్ సందేశం

**విజయవాడ.డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా శాంతిసమాధానం కలిగి ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. కిస్మస్ పర్వదినం సందర్భగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువులపట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులులేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలన్నారు. క్రీస్తుబోధనలు ఎప్పటికి మనుషులందరిని సన్మార్గంలో నడిపిస్తాయి అని సిఎం జగన్ పేర్కొన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉండటం ఎంతో మంచిదన్నారు. సహోదరులంతా ఐక్యంగా ఉండటం ఎంతో సుందరమన్నారు. రాష్ట్ర ప్రజలందరికి మంచి జరిగేలా ఎల్లప్పుడు దేవుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఆయన పులివెందుల సీఎస్ఐ చర్చిలో తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతితో కలిసి ప్రత్యేక ప్రార్దనలు చేసారు.

# రాష్ట్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. రోమన్ కాధ్యలిక్, ప్రొటెస్టెంట్‌లకు చెందిన వివిధ ప్రార్దనాలయాల్లో నిన్నటి రాత్రి నుంచే వేకువ జాము వరకు క్రిస్మస్ ప్రార్దనలు జరిగాయి,రాష్ట్రంలోని చర్చిలన్నింటిని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసారు.పలు చర్చిల్లో క్రీస్తు జనన ఘట్టాన్ని ఆవిష్కరించే దృశ్యాలతో కూడిన బొమ్మలను ఏర్పాటు చేసారు.మరియతల్లి క్రీస్తును తన పొత్తిళ్ళలో ఎత్తుకుని ముద్దాడుతున్న శిల్పాలను ఏర్పాటు చేసారు.క్రైస్తవ భక్తులు అర్ధరాత్రి నుంచే క్రీస్తు ఆలయాల్లో ప్రార్ధనలో నిర్వహించారు,అనేక ఆర్సీఎం చర్చిల్లోను,ఇతర డినామినేషన్‌ల మందిరాల్లోను దేవదూతగా శాంతాక్లాజ్ బహుమతులు ఇచ్చి ఆశీర్వచనాలు అందచేస్తున్నారు. పర్వదినం సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌ను విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రీస్తు జననాన్ని తెలియచేసేలా చర్చిల్లో బొమ్మలు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి పులివెందుల సీఎస్ఐ చర్చిలో ప్రార్ధనలను నిర్వహించారు. హోంమంత్రి తానేటి వనిత, సమాచారశాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, జోగి రమేష్ తదితర మంత్రులు తమ నియోజక వర్గాల్లోని వివిధ చర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ,టిడిపి కార్యాలయాల్లోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. విజయవాడలోని పలు డినామినేషనులకు చెందిన క్రీస్తు మందిరాల్లో గుణదల మేరిమాత ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి, క్రీస్తు గీతాలను ఆలపించారు. కృష్ణాజిల్లా నందిగామలో ప్రార్ధనల కోసం ప్రార్ధనా మందిరాల ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాఘవాపురంలోని పురాతన చర్చిలో ప్రార్ధనలు జరిగాయి.కోటగిరి లంకలో ఆర్సీఎం చర్చిలో ఏర్పాటు చేసిన భారీ క్రిస్మస్ స్టార్ ఆకర్షణగా నిలిచింది. అన్నివర్గాల ప్రజలు ఏసుక్రీస్తును ప్రార్ధించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. నగరంలోని ప్రధానప్రాంతాలమందిరాలకు భక్తులు పెద్ద ఎత్తునతరలివచ్చారు.ప్రకాశంజిల్లాలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి.చీరాల, వేటపాలెం,పరుచూరు ప్రాంతాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది.విజయవాడ పాతబస్టీలోని సిఎస్ఐ చర్చిలోను, ఆర్సీఎం చర్చిలోను, నగరంలోని బాపిస్టు,ఎల్ఈఎఫ్ చర్చిల్లోను ప్రత్యేకంగా క్రిస్మస్ ప్రార్ధనలు నిర్వహించారు. అనంతపురం, కడప, కర్నూలు, ఉభయగోదావరి జిల్లాల్లోను, విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు జిల్లాల్లోని క్రైస్తవ ఆరాధనాలయాలు, ప్రార్ధనా స్దలాల్లోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.రాష్ట్రంలోనిదాదాపు క్రైస్తవ దేవాలయాన్నింటి లోను క్రిస్మస్ సందడి కన్పించింది.



క్రిస్మస్ సందర్భంగా విద్యుత్‌దీపాలతో అలంకరించిన చర్చిలు

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు ప్రముఖులు ఆకాంక్షించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో భాగంగా మూడవరోజు సోమవారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృపాసాగర్, జస్టిస్ సురేష్‌రెడ్డి, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్టోరియా గౌరి, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హేమలేఖ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తదితరులు కుటుంబసభ్యులతో కలసి విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామిని వైకుంఠద్వారంలో దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్ధప్రసాదాలు అందజేశారు.



## వరుససెలవులతో తిరుమలకు పోటెత్తుతున్న భక్తులు

### పదిరోజుల టోకెన్లు పూర్తిగా కేటాయింపు, జనవరి 2నుండే సర్వదర్శనం టోకెన్లు జారీ



**తిరుమల,డిసెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాల్లో భాగంగా మూడవరోజు సోమవారం తిరుమలకు భక్తులు భారీగా చేరుకున్నారు. రోజువారీగా దర్శన టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులు 80వేలమంది వరకు ఉండగా, ఎటువంటి టిక్కెట్లు,టోకెన్లులేని భక్తులు కూడా తిరుమలకు చేరుకొంటుండటంతో విపరీతంగా రద్దీ ఏర్పడింది. నిత్యాన్నదానంలో లక్షమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండటం ఇందుకు నిదర్శనం. సోమవారం ఉదయానికి తిరుమలలో భక్తులుభారీగా ఉన్నారు. ఉదయం నుండి అలిపిరి తనిఖీ కేంద్రంలో భక్తుల వాహనాలు బారులు తీరాయి. భక్తుల సంఖ్య పెరగడంతో తనిఖీలు కూడా ఆలస్యమవుతున్నాయి.ఆఫ్‌లైన్‌లో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి జనవరి 1వ తేదీవరకు ఉన్న 4.23లక్షల టోకెన్లన్నీ సోమవారం ఉదయానికి జారీ చేసేశారు. ఈ టోకెన్లు పూర్తవడంతో ఇక జనవరి 2వతేదీ నుండే సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు తిరిగి పునరుద్దరిస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని టిటిడి అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇదిలా ఉండగా వరుసగా శని, ఆది, సోమ వారాలు సెలవులు రావడంతో తిరుమలకు లక్ష మందికిపైగా భక్తులు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. లడ్డూ ప్రసాద వితరణశాలలో ఒక్కో భక్తునికి 2లడ్డూలు మాత్రమే ఇస్తున్నారు.

# భారత్‌ను అణుశక్తి దేశం చేసిన ఘనత వాజ్‌పేయిదే

## రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా భారతదేశానికి అణుశక్తి దేశంగా నిలిపిన ఘనత దివంగత ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పాయ్‌దని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌అన్నారు. సంపన్నదేశాలు, అధిపత్య శక్తులు అభ్యంతరాల నడుమ దేశంలో అయిదు అణుపరీక్షలను నిర్వహించిన ఘనత ఆయనదన్నారు. భారత్ శాంతి కాముక దేశమనైప్పటికి, శత్రుదేశాలకు దీటుగా సమాధానం చేప్పే అణుశక్తి సంపద ఉందనే విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. నాలుగు ప్రధాన నగరాలను కలుపుతూ ఆయన హైస్పీడ్ రహదారులను ఏర్పాటు చేసారన్నారు. దివంగత భారత మాజీ ప్రధాని అటల్‌బీహారీ వాజ్‌పాయ్ జయంతిని రాజ్‌భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత వాజ్‌పాయ్ చిత్రపటానికి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దర్బారు హాలులో జరిగిన సమావేశంలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ మాట్లాడుతూ వాజపాయ్ జయంతి సందర్భంగా సుపరిపాలనా దినోత్సవం దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా జరుపుకోవడం గొప్పవిషయమన్నారు. వాజ్‌పేయ్ ధైర్యవంతమైన చర్యలు ఫలితంగా ప్రవాస భారతీయులు గర్వంగా, గౌరవంగా జీవించగలుగుతున్నామన్నారు. అణు పరీక్షల తరువాత పశ్చాత్తాపం పొందిన పెద్ద శక్తులు ప్రపంచసమస్యల పరిష్కారానికి భారత దేశాన్ని ఆహ్వానించాయన్నారు. భారత్‌దేశం ఏ దేశంతో యుద్దం చేయదని,ఇతర దేశాలు దాడికి వస్తే గట్టిగా తిప్పికొట్టగలమని ఆయన ప్రపంచదేశాలకు తన నిర్ణయంతో స్పష్టం చేసారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ అన్నారు. వాజ్‌పేయ్ స్ఫూర్తితో తమ ప్రభుత్వంలో పారదర్శకత, జవాబు దారీతనం పెంపొందిస్తూ వారికి అవగాహన కల్పించడానికి కృషి జరుగు తుందన్నారు. సమాజంలో అవినీతికి చోటులేదన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందం, గౌరవం, సమాన అవకాశాలతో జీవించే హక్కు ఉందని ఈ రోజుమనకు గుర్తు చేస్తుందన్నారు. దేశంలో 60ఏళ్ళుదాటిన వారికి ఉచితంగా బియ్యం, గ్రామీణ రహదారుల అభివృద్ధి ఆయన కృషిచేసారని తెలిపారు. గవర్నర్‌ప్రత్యేకప్రధాన కార్యదర్శి అశోక్ సింఘాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏసు ప్రేమను అందరికి పంచుదాం

### పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించారు. ఆదివారం రాత్రి నుంచి ప్రార్ధనల్లో క్రైస్తవ సోదరులు తలమునకలయ్యారు. పట్టణంలోని లూథరన్‌చర్చి, కేథలిక్‌చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. ఇక్కడి కాసాగార్డెన్ సమీపంలోని లూథరన్‌చర్చి క్రైస్తవసోదరులతో కిటకిటలాడింది. ఆదివారం రాత్రి ఇక్కడి చర్చిలో పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలు అంశాలతో కూడిన నాటకాలను ప్రదర్శించారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా ఇక్కడ వేడుకలను నిర్వహించడం జరుగుతోంది. ఇక్కడి ఫాస్టర్ ఆద్వర్యంలో ఏసుక్రీస్తు సందేశాన్ని సోదరులకు వినిపించారు. పలుప్రాంతాలనుంచే కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లోని క్రైస్తవసోదరులు ఇక్కడి చర్చికి విశేషసంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న ఆర్‌సిఎం చర్చిలో మేరిమాత విగ్రహం ముందు క్యాండిల్స్ వెలుగులతోనిండిపోయింది. ఇక్కడి చర్చిలో సోమవారం ఉదయం రేణిగుంటలోని ఎస్టి జాన్ లూథరిన్ చర్చి,ప్రేయర్ టవర్ చర్చలో ప్రార్థనలను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నారు.

**మేరీమాత నామస్మరణలో నిమగ్నం:** పట్టణంలోని



పలు చర్చిల్లో క్రైస్తవ సోదరులు,మహిళలు మేరిమాతను స్మరిస్తు క్రైస్తవులు ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించారు. చిన్నారులు ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు జననంకు సంబందించి ఘట్టాలను ఏర్పాటుచేశారు. ఇక పట్టణంలోని పాగనల్‌లో వెలసిన చర్చిలో ఉదయం నుంచే క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార్ధనల్ని ఫాస్టర్,కమిటి సారధ్యంలో నిర్వహించారు. ఎంఎల్‌ఏ లూథరన్, పునీతశౌరి వారి చర్చిలతోపాటు పలు చర్చిల్లో క్రిస్మస్‌వేడుకల్లో ఎంఎల్‌ఏ బియ్యపు మధు సూధన్‌రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, ఆయన కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డిలు వివిధ మండలాల్లో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏతో పాటు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తల పనితీరు మెరుగుకు పుస్తకావిష్కరణ



సోమవారం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఇస్రో ప్రతినిధులు

**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఇస్రో ఇంజనీరింగ్ విభాగాన్ని పటిష్టం చేయడం, తద్వారా శాస్త్రవేత్తల పనితీరును మెరుగుపరచడం కోసం ఫీస్ట్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. త్రివేంద్రంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్‌లో ఈ పుస్తకాన్ని ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్, ఎఐసిటిఎఫ్ ఛైర్మన్ ప్రొఫెసర్ సీతారాములు ఆవిష్కరించినట్లు సోమవారం ఇస్రో ప్రతినిధులు పేర్కొన్నారు. ఇంట్రడక్షన్ టు ఫినయిట్ ఎలిమెంట్ అనాలసిస్ ఆధ్వర్యాన ఇంజనీరింగ్ స్టుడెంట్ల కోసం ఈ పాఠ్య పుస్తకాన్ని సోమనాథ్‌తో పాటు విఎస్‌ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్‌ల సంపాదకీయంతో రూపొందించారు. పరిమిత మూలక విశ్లేషణ రంగంలో ఉన్న నిపుణులు దీన్ని రచించారు. సాఫ్ట్‌వేర్ వినియోగం ద్వారా వాణిజ్యపరంగా లభించే ఇతర పరిమిత ఎలిమెంట్ ప్యాకేజిలతో పోలిస్తే ఇది తక్కువ ధరకే విక్రయించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆత్మనిర్భర్ భారత్ కోసం విస్తృత శ్రేణి ఇంజనీరింగ్ సమస్యలను పరిష్కరించడం, సాఫ్ట్‌వేర్ సామర్ధ్యాన్ని మరింత మెరుగుపరచడం దీని లక్ష్యంగా చెబుతున్నారు. నేషనల్ ఫినిట్ ఎలిమెంట్ డెవలపర్ (ఫీస్ట్) ప్రతి సంవత్సరం యూజర్స్ మీట్ నిర్వహిస్తుందని, దీనిద్వారా సాఫ్ట్‌వేర్ రంగంలో విద్యార్థులు మరియు ప్రాక్టీస్ చేసే ఇంజనీర్లను దృష్టిలో ఉంచుకొని ఈ సారి ఈ పుస్తకం రూపొందించినట్లు చెప్పారు. ముఖ్యంగా అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ పాఠ్యాంశాలకు ఉపయోగకరంగా ఇది ఉంటుందని పేర్కొన్నారు.

ఇస్రో ప్రధాన కార్యాలయంలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సంపాదకత్వం వహించిన ఇస్రో చీఫ్ ఎస్.సోమనాథ్, విఎస్‌ఎస్‌సి డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్‌తో పాటు ఇస్రో సైంటిఫిక్ సెక్రటరి శాంతను పతావుదేకర్, ప్రొఫెసర్ టిజి సీతా రామ్, పబ్లిషర్ తరపున స్ప్రింగర్ నేచర్ స్వాతి మెహరిషి, విఎస్ ఎస్‌సి డిప్యూటీ డైరెక్టర్ సిరాజుద్దిన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపి ఎక్స్‌ప్రెస్ సహా తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్ల దారిమళ్లింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** విశాఖపట్నం-న్యూఢిల్లీ-విశాఖపట్నం మధ్య తిరిగే ఆంధ్రప్రదేశ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న మూడో రైలు మార్గానికి సంబంధించిన సాంకేతిక పనుల కారణంగా రైల్ల రాకపోకల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్వే డివిజన్ ఖాజీపేట-బల్హార్షా సెక్షన్‌లోని హసన్ పర్తిరోడ్-ఉప్పల్ స్టేషన్ మధ్య జరుగుతున్న మూడో రైలు మార్గం ప్రీ-నాన్ ఇంటర్లాకింగ్/నాన్ ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్నందున విశాఖపట్నం-దువ్వాడ- విజయవాడ-వరంగల్లు-బల్హార్షాల మీదుగా రెగ్యులర్ గా తిరిగే పలు రైలు సర్వీసులను, విజయనగరం-రాయ్‌గడ్-తిర్లాఘర్-రాయ్‌పూర్-నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. విశాఖపట్నం-న్యూఢిల్లీ-విశాఖపట్నంల మధ్యతిరిగే నెంబర్ 20805/06 ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనవరి 01 నుంచి 12 వరకు విజయనగరం- రాయ్‌పూర్-నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించామన్నారు. అలాగే జనవరి 01, 11 శుక్రవారాల్లో విశాఖపట్నం నుంచి గాంధీధామ్‌కు బయల్దేరే నెంబర్ 20803 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 07న ఆదివారం గాంధీధామ్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 20804 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును, జనవరి 01, 05, 08, 12 తేదీల్లో మంగళ, శుక్రవారాల్లో విశాఖపట్నం నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12803 స్వర్ణజయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 07, 10 తేదీల్లో బుధ, ఆదివారాల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి విశాఖపట్నం బయల్దేరే నెంబర్ 12804 స్వర్ణ జయంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, జయనవరి 07 ఆదివారం పూరి నుంచి ఓఖాకు బయల్దేరే నెంబర్ 20819 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో బుధవారాల్లో ఓఖా నుంచి పూరి వెళ్లే నెంబర్ 20820 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను విజయనగరం, రాయగడ, తిత్లాఘర్, రాయ్‌పూర్, నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. ఇదిలా ఉండగా సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలో సాంగ్లీ-మిరజ్‌ల మధ్య పూర్తి అయిన డబ్లింగ్ రైలు మార్గానికి సంబంధించిన నాన్ ఇంటర్లాకింగ్ పనుల కారణంగా ఈ నెల 26 నుంచి జనవరి 06 వరకు తిరుపతి- కొల్హాపూర్-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 17415/16 హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైళ్లను బెల్గాం-కొల్హాపూర్-బెల్గాంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైళ్లు జనవరి 06 వరకు తిరుపతి-బెల్గాం-తిరుపతిల మాత్రమే రాకపోకలు సాగిస్తాయి.

# గణతంత్ర వేడుకల్లో పాల్గొనడంతో ఏకాదశ రుద్రులకు ప్రపంచ ఖ్యాతి

## సమాచారశాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్‌కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలలో ఈ ఏడాది (జనవరి 26, 2023) ప్రదర్శించిన ప్రభల శకటంతో ఏకాదశ రుద్రులకు ప్రపంచ ఖ్యాతి లభించిందని సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్ కుమార్ చెప్పారు. మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో శివకేశవ యూత్, గ్రామస్థుల సంయుక్త ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమం ద్వారా గుర్తింపు లభించిన బృంద అధికారులకు, కళాకారులకు, సభ్యులకు ఆదివారం సన్మానం జరిగింది. గ్రామ సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ తాను కూడా కోనసీమలోని రాజోలు వాసి కావడంతో గణతంత్ర దినోత్సవం వేడుకలలో కోనసీమ ప్రాంతం నుండి ఒక ప్రదర్శన నిర్వహించాలనే ఆలోచన ఆరు సంవత్సరాల క్రితమే వచ్చిందన్నారు. అయితే గణతంత్ర వేడుకల ప్రదర్శనను 11 మంది విశిష్ట వ్యక్తుల కమిటీ పరిశీలిస్తుందని ఏకాదశ రుద్రుల ప్రభల శకటాన్ని ప్రదర్శిస్తే మంచి ఫలితం లభిస్తుందని భావించామన్నారు. దీనిపై గంగలకుర్రు అగ్రహారం శివకేశవ యూత్ సభ్యులను సంప్రదించి, వారి సహకారంతో



పూర్తిగా అవగాహన చేసుకుని పూర్వపరాలు సేకరించి, ప్రభ, ఆకృతి, ఎత్తు, వాహనం ఊరేగించే విష యంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. చిన్నతనం నుండి తనకు, తన కుటుంబానికి ఎంతో ఆధ్యాత్మిక పథం, చింతన ఉందని, దీపావళికి బాణాసంచా సామాగ్రి ఎక్కువగా తయారు చేసేవారమని, శివకోడు వెళ్లే మార్గంలో ఉన్న వుంతలో ముసలమ్మ ఉత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించేవారని, మేము తయారు చేసుకున్న బాణాసంచాను అమ్మవారి గుడికి విరాళంగా ఇచ్చేవారమన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ నుండి గత 20 ఏళ్ళ నుండి గణతంత్ర వేడుకల ప్రదర్శనలకు ప్రాతినిధ్యం వహిస్తున్నానని చెప్పారు. అయితే ఈ ఏడాది ప్రదర్శించిన ఏకాదశ రుద్రుల ప్రభల నమూనా తనకెంతో సంతృప్తినిచ్చిందని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కోనసీమ ప్రాంత వాసుల సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేటట్లు ప్రభ తయారీపై తన సహాయకులైన గంటా మధు తదితరులకు చెప్పడంతో వారు కూడా అంగీకరించామన్నారు. అయితే ప్రభల శకటం ప్రదర్శించడానికి సాంకేతికరమైన ఇబ్బందులు వచ్చాయని వాటిని ఏకాదశ రుద్రుల అనుగ్రహంతో అధిగమించామన్నారు. అలాగే కోనసీమ ప్రాంత వరిచేల పచ్చదనాన్ని కనిపించేలా ఒక సెంటు భూములో వరి పెంచి యధాతథంగా అక్కడికి తీసుకు వెళ్ళామని, కోనసీమ కొబ్బరి చెట్లను బ్యాక్ గ్రౌండ్ సీన్‌గా కనిపించేందుకు సజీవమైన కొబ్బరి చెట్లను తీసుకు వెళ్లి ప్రత్యేకంగా రూపుదిద్దామన్నారు. ఇన్ని చర్యలతో పాటు ఏకాదశ రుద్రుల ఆశీస్సులతో ప్రభల శకటానికి కీర్తి లభించిందన్నారు. దేశ ప్రథమ పౌరురాలైన ద్రౌపదీ ముర్మ స్వతహాగా శివ భక్తురాలు కావడంతో ఏకాదశ రుద్రుల ప్రభల శకటం వస్తుండటంతో తన్మయత్వం చెందడం తమ కష్టానికి ఫలితం దక్కిందన్నారు. అనంతరం గంగలకుర్రు అగ్రహారంతో పాటు కోనసీమలోని పలు ప్రాంతాల అభివృద్ధి కారకుడు జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్‌కు ఘన సన్మానం జరిగింది. అలాగే శివ కేశవ యూత్ సభ్యులు, గ్రామస్థులు జయంతి భాస్కర సుబ్రహ్మణ్యానికి కూడా సన్మానం చేశారు. ఈ బృందంలో పనిచేసిన నృత్య కళాకారులకు, ప్రతీ ఒక్కరికీ గ్రామస్థులు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగలకుర్రు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ మట్టపర్తి చంద్రశేఖర్, ఎంఎం శెట్టి, అడబాల బాబ్జి, పెద్దిరెడ్డి సతీష్, విత్తనాల శేఖర్, రాయుడు కృష్ణ మహేష్, మట్టపర్తి రెడ్డమ్మ, శివ కేశవ యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోంది

## ప్రజలకు 10 ఇచ్చి 100 రూపాయలు లాకున్న జగన్‌మోహన్‌రెడ్డి

### నెల్లూరుజిల్లా ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

**బద్వేలు, డిసెంబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని, ఎదురుచెప్పిన వారిని అణగదొక్కడమే కాకుండా ఇబ్బంది పెట్టే నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. బద్వేలులో బిజివేముల వీరారెడ్డి 23వ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన నెల్లూరు జిల్లా ఇబ్బందిపెట్టడమేకాకుండా బయటకు పంపే కార్యక్రమాలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి సాటి లేరన్నారు. ఈసారి కడప జిల్లాలో తెలుగుదేశం జెండా ఎగురవేయడమే కాకుండా పులివెందులలో కూడా జగన్‌ను ఎదుర్కొనే నాయకులు సిద్దంగా ఉన్నారని గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ సారి ఎన్నికలలో మార్పులు తధ్యమన్నారు. రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్న నాయకులు జగన్ అని



మాట్లాడుతున్న, నెల్లూరుజిల్లా ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి

ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పరిపాలనకన్నా నియంత పాలన సాగుతుందని ఎదురుచెప్పినవారిని ఇబ్బంది పెట్టేలా ముఖ్యమంత్రి తయారయ్యారని మండిపడ్డారు. 2024 ఎన్నికలలో టీడీపీ, జనసేన పొత్తుతో రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీ సాధించి వైసీపీకి గుణపాఠం చెబుతామన్నారు. ప్రజలకు ముఖ్య మంత్రి రూ.10లు ఇచ్చి 100లు లాక్కునే విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికే ఓటమి భయం పట్టుకున్నదని అందుకే నియోజకవర్గంలో మార్పులు చేర్పులు చేపడుతున్నారని ఈ ఎన్నిక టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగుతుందన్నారు. ఎవరో చెప్పిన మాటలు విని పరిపాలన సాగిస్తున్న ఎమ్మెల్యేలను విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన స్వస్తి పలికారని, ఆయన భజన చేసేవారిని నెత్తిన ఎక్కించుకోవడం, మిగిలిన వారిని చిన్న చూపు చూడడం సమంజం కాదన్నారు. వీరారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని ఆనాడు రాజకీయాలు వేరు, నేటి రాజకీయాలు వేరన్నారు. అప్పట్లో జగన్ మోహన్‌రెడ్డి రాజకీయం ఉండి ఉంటే ఎన్నో మార్పులు జరిగేవని, ఒక నిబద్ధతతో రాజకీయాలు చేశామని ఇలాంటి రాజకీయాలు ఎన్నడూచూడలేదని, కక్ష సాధింపునకు ప్రాధాన్యత ఇవ్వడం, అభివృద్ధికి వెనకడుగు వేయడం లాంటివి జగన్ చేస్తున్నారని ఎమ్మెల్యేలుమండిపడ్డారు. ప్రభుత్వం పైవ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, జయం టీడీపీదేనని అన్నారు.

ప్రతి ఆధ్యాత్మిక ధోరణి వెనుక రాజకీయ భావన దాగి ఉంటుంది.

-థామస్ మాన్

# మాటలు కాదు చేతలు కావాలి!

బాధపడమే తప్ప బాధించడం తెలియని రైతన్నల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాటపడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి అయినా సిద్ధపడతారేతప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు, ఆందోళనల కార్యక్రమాలు చేపట్టేందుకు సాహసించక పోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో మోసాలకు గురవుతున్నా తమకర్మకు తామే బాధపడి మౌనరోదనతో ఇంటి ముఖం పట్టేవారు. ఇటీవలకాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు రాజకీయాలకు అతీతంగా అన్నదాతలు ముందుకు వస్తున్నారు. అవి ఆయా సందర్భాలను బట్టి అప్పటికప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరగడం లేదనే చెప్పొచ్చు. దేశవ్యాప్తంగా చూసినా అధిక మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయే వారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారంటే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీవో, నాసిరకమో అయితే రైతులు నిస్సహాయులైపోతున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువునా మోసం చేసేవారిని ఏ పరిస్థితిలో వదిలిపెట్టే ప్రసక్తి లేదని పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని హెచ్చరికల మీద హెచ్చరికలు పాలకులు చేస్తూనే ఉన్నారు. మొన్న తెలంగాణ నూతన ముఖ్యమంత్రి నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించారు. రైతులను మోసం చేసేవారిపై పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. ఇప్పుడే కాదు గత రెండు, మూడు దశాబ్దాలుగాముఖ్య మంత్రులు,మంత్రులు ఈ హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. కొందరు నకిలీ విత్తనాల వ్యాపారులు పట్టుబడుతూనే ఉన్నారు. అందులో కొందరు జైళ్లకు పోయి తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు ఈ నకిలీ విత్తన వ్యాపారులకు ప్రభుత్వమన్నా, చట్టాలన్నా ముఖ్యంగా అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లాయని చెప్పొచ్చు. అందుకే యేడాదియేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. కొన్ని నిషేధించిన విత్తనాలను కూడా నిరాటంకంగా అమ్ముకుంటున్నారు. కూరగాయల విత్తనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు లాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలను ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెప్పించుకొని ఇష్టానుసారంగా అమ్ముతున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా ఆధారాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా అధికారులకు తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యల వైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారు మూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడం లేదు. అన్ని నగరాల్లోనూ, పట్టణాల్లోనూ బాహాటంగానే జరుగుతుంది. ప్రస్తుతం తెలంగాణలో రబీ సీజన్ ఆరంభమైంది. విత్తనాల కొరత స్పష్టంగా కనపడుతున్నది. మొన్న ఖరీఫ్‌లో కూడా ఈ నకిలీ విత్తనాలు కొని నష్టపోయిన రైతులు ఎందరో ఉన్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా రైతులు ఈ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా అసలు విత్తన చట్టమే రైతుల కంటే దళారులకే ఉపయోగకరంగా ఉండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. కొత్త పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. మనదేశంలో విత్తనచట్టం 1966 నాటిది. 1983లో విత్తన నియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్రప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన చట్టం 1986లో తీసుకువచ్చారు. ఉన్న చట్టాలను కూడా త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలను సేకరించి ప్రయోగశాలలో క్షుణ్ణంగా పరిశీలిస్తే తప్ప నకిలీవో, నాణ్యమైనవోననే విషయం బయటపడే అవకాశాలు లేవు.కానీ కీలకమైన ఈ పరీక్షలు అవసరం మేరకు జరగడం లేదు. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమేకాక అన్నదాతలను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనా లాంటి దేశాల్లో తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ నాసిరకం విత్తనాలు అసలు లేవనే చెప్పొచ్చు. ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారు అధికశాతం ఉన్నారు. నకిలీలపై ఉక్కుపాదం మోపుతామని రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యం కాదు కావల్సింది చేతల్లో చూపాలి.

ఒక సవాలు ఎదురైతే నీలోని అహం ఎలా స్పందిస్తుందో నిర్ణయించేది నీ మనసు నాణ్యత.



స్వామి చిన్మయానంద

తెలివైన మనసు, వయసు తీసుకుపోయిన దానిని గురించికాక, అది వదిలిపెట్టిన దానిని గురించి విలపిస్తుంది.



విలియం వర్డ్స్‌వర్త్

## ప్రజావాక్కు



### తక్షణమే పదోన్నతులు కల్పించాలి

తెలంగాణరాష్ట్రంలో పాఠశాలవిద్యాశాఖలో వివిధ స్థాయిల్లో అనేక టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిఓ నెం.5 ప్రకారం తెలంగాణ రాష్ట్రం మొత్తం గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల పదోన్నతులు ఇచ్చినప్పటికీ కేవలం రెండో మల్టీజోన్‌లో కోర్టుకేసు కారణంగా ఇవ్వలేదు.దీనివల్ల 750 జిహెచ్‌ఎమ్ పోస్టులు ఖాళీగా ఉంటూ విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రాష్ట్రంలో టీచర్‌ల ప్రమోషన్లు చేసి ఎనిమిది సంవత్సరాలు అయింది. ఏ శాఖలో లేని విధంగా విద్యాశాఖలోనే ఏ పోస్టులో నియమింపబడిన టీచర్లు అదే పోస్టులోనే రిటైర్ అవుతున్నారు. ఉపాధ్యాయుల విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా వెంటనే రెండో మల్టీజోన్‌లో ఆగిపోయిన గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌ల పదోన్నతులు చేపట్టి విద్యా ప్రమాణాలు కాపాడాలి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

### రెజ్లింగ్ సమాఖ్యపై వేటు

భారత రెజ్లింగ్ సమాఖ్య నూతన కార్యవర్గం అత్యుత్సాహ నిర్ణయంతో కేంద్రం స్పందించి సస్పెన్షన్ విధించింది. ఇటీవల జరిగిన డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ కొత్త ప్రసిడెంట్‌గా ఎన్నికయ్యారు. కొత్త కమిటీపై తీవ్రంగా స్పందించిన రెజ్లర్లు తమకు లభించిన పతకాలు, అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. రెజ్లర్ల పోరాటంతో పాటు సమాఖ్య ఏకపక్ష నిర్ణయాలతో కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ తక్షణమే స్పందించడం స్వాగతించదగ్గ నిర్ణయం.అయితే సమాఖ్యకు మహిళా అధ్యక్షురాలు ఉంటేనే మహిళా రెజ్లర్లకు మెరుగైన రక్షణ ఉంటుందన్న మహిళా రెజ్లర్ల డిమాండ్ నెరవేరాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### దళిత దివ్యాంగులకు దళితబంధు!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో దళితబంధు దరఖాస్తులు స్వీకరించడంతో గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా దళిత దివ్యాంగులు, దళిత తెలంగాణ ఉద్యమకారులు, దళిత ఉన్నత విద్యావంతులు దరఖాస్తులు చేసుకొని బ్యాంకులలో ఖాతాలు తెరిచి గ్రౌండింగ్ వర్క్‌పూర్తి చేశారు. ముఖ్యమంత్రి దీనికి నిధులు విడుదల చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### బుసలు కొడుతున్న ర్యాగింగ్

హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం అయిన హన్మకొండ జిల్లాలో వేలాదిమంది విద్యార్థులకు ఉన్నతమైనటువంటి విద్యనందిస్తున్న కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ భూతం జడలు విప్పుతోంది.ఒకప్పుడు కాకతీయ మెడికల్ కాలేజీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎక్కువగా ర్యాగింగ్ జరిగేది. ర్యాగింగ్ చేయబడ్డ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడాగలవు. ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ మహిళా హాస్టల్స్‌లో అధికంగా ర్యాగింగ్ జరుగుతున్నది. అన్ని విభాగాలకు పాకుతుంది.ముఖ్యంగా మహిళాహాస్టల్‌లోనే ఈ ర్యాగింగ్ అనేది సాగుతున్నట్లు తెలుస్తుంది.మొత్తం 84మంది సీనియర్స్ విద్యార్థినిలు ర్యాగింగ్ చేసినందుకుగాను వారిని సస్పెండ్ చేయడం యూనివర్సిటీ చరిత్రలోనే మొట్టమొదటిసారి .

-కామిడి సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

### ఆన్‌లైన్ గేమ్స్‌తో బహుపరాక్!

ఈమధ్యకాలంలో మీడియాలో వచ్చిన ఓ వార్త తీవ్ర ఆందోళన కలిగించేలాఉంది.అదేమిటంటే కింగ్ 567అనే ఆన్‌లైన్ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మరీ ఆడిన హర్షవర్ధన్ రెడ్డి అనే డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఏకంగా ఏదో అవసరం నిమిత్తమై తమ తల్లిదండ్రులు తన ఖాతాలోకి బదలీ చేసిన 95 లక్షల రూపాయలనుపోగొట్టుకున్న తీరునుచూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలా చెడు, వక్రమార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించుకోవచ్చు.ఈ సంఘటనకు కేవలం ఆవిద్యార్థిని ఒక్కడినే బాధ్యున్ని చేయలేం.దీనికితమ పిల్లల అలవాటును పసిగట్టలేక అత్యంత నిద్రాణావస్థలోఉండి బాధ్యతరాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లి దండ్రుల ఘోర తప్పిదం కూడా అందులో దాగి ఉంది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### పోటీతత్వం పెరగాలి

దక్షిణాది రాష్ట్రాలకు ప్రోత్సాహకం అవసరం అయితే డిలిమిటేషన్‌లో లోక్‌సభఅసెంబ్లీ ఎన్నికలసీట్ల పెంపు అనేది ఆయా రాష్ట్రాలు సామాజికంగా ఆర్థికంగా సాధించిన ప్రగతిపైన ఆధారపడి చేయాలి.పేదరికం తగ్గింపులో చేపట్టిన చర్యల ఆధారంగా చేపట్టాలి. జనాభా ఆధారంగా చేస్తే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేసిననేపథ్యంలో ఆయా రాష్ట్రాలు ఆర్థికాభివృద్ధిని ఆధారంగా చేసుకుంటే రాష్ట్రాల మధ్య పోటీతత్వం నెలకొని రాష్ట్రాలు ముందడుగు వేస్తాయి.

-నైనిక, హన్మకొండజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కల్తీకాటుతో ప్రజారోగ్యం విలవిల

**ప్రపంచ ఆరోగ్య సంస్థ, అన్నిదేశాల ప్రభుత్వ యంత్రంగాలు కల్తీ వలన ఏర్పడుతున్న ప్రాణహానిని నివా రించడానికి పటిష్టమైన చర్యలుతీసుకోవాలి.కాలుష్యం కంటే అతి భయంకరంగా తయారైన ఆహార పదార్థాల కల్తీని అరి కట్టకపోతే ముమ్ముందు ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదముంది. ప్రజా చైతన్యం వెల్లివిరియాలి. కల్తీభూతం కోరలు పెకిలించాలి.కల్తీతో కాసులు సంపాదించడంఅత్యంత దారుణం,అమానుషం.కల్తీవ్యాపారంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడడం వికృతమైన చర్య. ఇలాంటి చర్యలను ఉపేక్షించడం తగదు. కల్తీ కారకులపై ఉక్కుపాదం మోపాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఎన్నో ఆరోగ్యసమస్యల మధ్య ఆర్థిక ఇబ్బందుల మధ్య మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారు. చాలీచాలని సంపాదనతో కుటుంబాలను నెట్టుకొస్తున్న వారు అనారోగ్యం పాలైతే వారి బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిపోయింది. ఇలాంటి నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ తీసుకోవాలి. అయితే ఇలాంటి సలహాలు వినడానికి ఇంపుగానే ఉంటున్నాయి. అలసత్వం పనికి రాదు. ప్రభుత్వాలు, ప్రజలు సమిష్టిగా సమస్యను పరిష్కరించడంలో తోడ్పాటునందించాలి. పలురకాల ఆరోగ్య సమస్యలకు "కల్తీ" పాత్ర వహిస్తున్న నేపథ్యంలో కల్తీ నివారణ విషయంలో తగిన శ్రద్ధతీసుకోవాలి. నిత్యావసర వస్తువులే కల్తీకి లక్ష్యంగా చేసుకోవడం జరుగుతున్నది. సరఫరా తక్కువగా ఉండి,డిమాండ్ ఎక్కువగా ఉండి, మధ్య, దిగువగా ఉండి,మధ్య, దిగువ తరగతి ప్రజలు కొనలేని స్థితిని ఆసరాగా చేసుకుని సృష్టించిన అనైతికమైన ప్రక్రియకు వినూత్న పర్యాయపదమే "కల్తీ". లాభాపేక్షతో కొంత మంది స్వార్థపరులు పేద ప్రజల బడ్జెట్‌కు వీలుగా,ఆహార పదార్థాల్లో హానికరమైన పదార్థాలు కలపడం,ఆకర్షణ కోసం,అసలు రంగును తలపించే విధంగా కృత్రిమమైన రంగులు మిళితం చేసి,రుచికోసం,నిల్వకోసం రకరకాల రసాయనాలను కలిపి, అత్యంత చాకచక్యంగా ప్రజల ముందు కల్తీప్రపంచాన్ని ఆవిష్కరిస్తున్నారు.కాయాకష్టం చేసి అష్టకష్టాలు పడి సంపాదించిన డబ్బుతో కల్తీసరుకులను కొని, రోగాలను కొని తెచ్చుకుంటున్నాం.నిత్యావసరాలు నిత్యనరకప్రాయంగా మారిపోయాయి.పాలు కల్తీ, నీరు కల్తీ,కూరగాయలు,పండ్లు,బియ్యం అన్నీ కల్తీ మయమే. కల్తీకి అనర్హమైన వస్తువంటూ ఏదీ లేదు.అంగట్లో కల్తీని కొని ముంగిట్లోకి తెచ్చుకుంటున్నాం. కల్తీని ఆరగించి, శరీర అవయవాలను రోగాలతో నింపి పూర్ణాయుష్షును అల్పాయుష్షుగా మార్చేస్తున్నాం.'రవి గాంచని చోటు కవి గాంచును' అనే కల్తీ విషయంలో అక్షర సత్యం.కల్తీని చవిచూడని ఆహార పదార్థామంటూ ఈ భూ ప్రపంచలో లేనేలేదు. కల్తీ వ్యాపారుల ఘరానా మోసానికి ఘోరంగా బలైపోతున్నాం. ఈ తప్పెవరిది. శిక్షెవరికి? కల్తీ కారకులు కోటీశ్వరులౌతుంటే, అమాయకులేమో బలిపీఠం మెక్కుతున్నారు. ఈ దారుణ కల్తీ ఘోరకృత్యాలు ఇంతింతై వాటుడింతై..అన్నట్టుగా దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుతున్నాయి.విపణి వీధులన్నీ కల్తీకి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.అయినా చలనం లేని వ్యవస్థ చేష్టలుడిగి చూస్తున్నాది. కల్తీరాయుళ్ల స్వార్థచింతనకు రెక్కలొచ్చాయి. అమ్మబోతే అడవి కొనబోతే కొరివిలా తయారైన మార్కెట్ వ్యవస్థలో చెమటోడ్చి,కష్టించిన రైతన్న శ్రమ ఫలితమంతా దగాకోరుల భోషాణాల్లో స్వర్ణకాంతులీనుతున్నది. ఆరుగాలం కష్టించిన రైతన్న అప్పుల తిప్పలు పడలేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే,పంటచేలో తయారైన నికార్సయిన సరుకంత స్వార్థపరుల చేతుల్లో కల్తీగా మారి, కాలకూట విషంలా జనం ఊపిరి తీయడం ఘోరం. మానవ జీవితమే కల్తీమయమైన దారిలో పయనిస్తుంది. ప్రస్తుత ప్రపంచంలో ఆద్యంతాలు కనుగొనడం కూడా అసాధ్యమైన అవినీతి ప్రక్రియగా మారిన కల్తీ గురించి ఎంత చెప్పినా తక్కువే. సంపూర్ణ పౌష్టికాహారంగా పేరొందిన 'పాలు' హానికారకాలతో విషతుల్యమౌతున్నాయి. పాలల్లో పలురకాల టాక్సిన్లు కలపడం ద్వారా ప్రజారోగ్యం పడకేస్తున్నది. మనకు లభిస్తున్న పాలతో 60శాతం పైగా కల్తీనిండి ఉన్నది. చిన్న పిల్లలు ఇలాంటి పాలు త్రాగడం ద్వారా బాల్యంలోనే అనేక రోగాలకు గురౌతున్నారు. పాలలో యూరియా, అమ్మోనియం సల్ఫేట్ వంటి హానికారకాలను కలపడంవలన కేన్సర్, జీర్ణ కోశవ్యాధులు ప్రబలుతున్నాయి. పాల చిక్కదనానికి స్టార్చ్, పాలు త్వరగా చెడిపోకుండా కాస్టిక్ సోడా కలుపుతున్నారు.



పాల చిక్కదనాన్ని ఎస్.ఎస్.ఎఫ్.స్కేలు ద్వారా గుర్తిస్తారు. వాషింగ్ సోడా, బేకింగ్ సోడా వంటివి పాలతో కలిపి కలుషితాలు, కృత్రిమ పాల తయారీలో యూరియా, డిటర్జెంటులను ప్రధానంగా వినియోగిస్తున్నారు. బెల్లంతో చాక్‌పౌడర్, వాషింగ్ సోడా, టీ పొడిలో వాడేసిన టీపొడి, ఇనుపరజను కలపడం, కాఫీపొడిలో చింతగింజల పౌడర్‌ను కలపడం, అద్భుతమైన రుచికోసం చకోరీని కలపడం ద్వారా కాలేయ సంబంధిత వ్యాధులు, గుండె జబ్బులు,పక్షవాతం సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కందిపప్పులో కేసరి పప్పులో కలవడం వలన బ్రెయిన్ కేన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయి. రంగు కోసంమెటనిల్ రంగు కలపడం వలన పలు రోగాలు వస్తున్నాయి.కృత్రిమ రంగుల వలన లివర్, కిడ్నీ వ్యాధులు తలెత్తుతున్నాయి. ఆవాల్లో బ్రహ్మ జెముడు, మిరియాల్లో బొప్పాయి గింజలు,కారంలో రంపపు పొడి లేదా ఇటుకల చూర్ణ, గోధుమ పిండిలో గంజిపొడి, వేరుశనగలో పత్తి గింజల నూనె, యాలకుల్లో ఎండిన ఆకుల చూర్ణం వంటి ఇతర పదార్థాలను మిళితం చేసి కల్తీకి పాల్పడుతున్నారు. కల్తీ గోధుమ పిండి వలన ఉదర సంబంధ వ్యాధులు ఏర్పడుతున్నాయి.పక్వానికి రాని పండ్లను కార్బైడ్ వంటి రసాయనాలతో మగ్గబెట్టడం వలన కలిగి దుష్ఫలితాల గుంచి అవగాహన చేసుకోవాలి. అధిక ధరలు గల నూనెల పేరుతో నాసిరకం నూనెల తయారీ, తక్కువ ధర గల నూనెలతో కల్తీమయం చేసి, ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లతో బ్రాండెడ్ నూనెలుగా విపణిలో చెలామణి చేస్తున్నారు. ఒక సారి వినియోగించిన నూనెలను మరలా వినియోగించే విధంగా నరికొత్త పద్ధతుల్లో నూనెలను కల్తీ చేస్తున్నారు. మనం ఉపయోగించే నూనెల్లో దాదాపు 10 నుంచి 20 శాతం వరకు కల్తీమయమేనని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి కూడా కల్తీమయమైపోతుంది. కల్తీ ఆహార పదార్థాల వాడకం వలన కేన్సర్, పక్షవాతం,పలురకాల చర్మ సంబంధమైన సమ్యలు ఏర్పడుతున్నాయి. శరీర అవయవాలు చెడిపోయి అకాల మరణాలు సంభవిస్తున్నాయి.కల్తీ ఆహారపదార్థాల నుండి ప్రజలను రక్షించడానికి 1954లో అమల్లోకి వచ్చిన ఆహారకల్తీ చట్టం లక్ష్యాలు నెరవేరలేదు. సరికొత్త చట్టం ఆవశ్యకత,అమలులో చిత్తశుద్ధి అవసరం.డబ్బుపోయినా సరిపెట్టుకోవచ్చు.ఆరోగ్యాలు చెడి,రోగాలతో ఆసుపత్రుల పాలైతే ఆదుకునే నాథుడెవరు? ఖరీదైన వైద్యానికి తట్టుకోలేక, కిడ్నీలుచెడి, కేన్సర్,అల్సర్,ఉదర,శ్వాసకోస వ్యాధులు పట్టి పీడిస్తే, వైద్యం చేయించుకునే స్తోమత లేక గతిస్తున్న మధ్య తరగతి ప్రజల దయనీయ గాథలు కంటికికనబడవు. చిరుప్రాయంలోనే కంటిచూపు పోవడం, పక్షవాతం, గుండె జబ్బులు, కాలేయ సంబంధిత వ్యాధులు ప్రబలుతుంటే భావితరాల భవితవ్యం ప్రశ్నార్థకమౌతున్నది. మనం త్రాగే నీరుకూడా కల్తీమయం, వ్యాపారమయమైపోయింది. పూర్వకాలంలో చెరువుల్లో,బావుల్లో నీటినిత్రాగి ఆరోగ్యంగా ఉండే మనం ప్రస్తుతం స్వచ్ఛమైనజలం పేరుతో విక్రయించేనీటిని తాగుతున్నాం.సరైన నాణ్యతా ప్రమాణాలు లేని నీటిని వినియోగించడంవలన ఆరోగ్యకరమైన సమస్యలు తలెత్తుతున్నాయి.నీటిలో ఉండే ఉప్పు,సీసంవంటి హానికారకాలతో పాటు ఆరోగ్యానికి ఉపకరించే ఖనిజాలు ఆర్.ఓ ప్రక్రియలో తొలగించబడతాయి.అయితే నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వ్యాపార దృక్పథంతో నీటిని అమ్మడంనేరం, స్వచ్ఛమైన నీటిలో పిహెచ్ విలువ 7గా ఉంటుంది. వివిధ దేశాల్లో వినియోగించే స్వచ్ఛజలం పిహెచ్ విలువల్లో స్వల్ప మార్పులుంటున్నాయి.మన దేశం లో ప్రస్తుతం ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న ఆర్వోప్లాంట్లను తరచూ తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలను కాపాడాలి. నీటిని పరీక్షించే కిట్లను ప్రజలకు అందుబాటులోకి తేవాలి. భారతదేశం లాంటి ఎన్నోదేశాల్లో కల్తీ నియంత్రణ చట్టాలున్నాయి. వీటికితోడు వినియోగదారులు చట్టబద్ధమైన హక్కులపైన పోరాడితే ఒరిగేదేమీఉండదు. ప్రజల భాగస్వామ్యం, సమిష్టి బాధ్యత లేని ఏ ఉద్యమమైనా విఫలంగాకతప్పదు. ఆహార పదార్థాల కల్తీవిషయంలో కూడా ప్రజాస్పందన అవసరం. ప్రాణాలకు పెను ముప్పుగా ఏర్పడిన కల్తీ మాఫియాను కూకటివేళ్లతో పెకిలించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అన్నిదేశాల ప్రభుత్వ యంత్రంగాలు కల్తీ వలన ఏర్పడుతున్న ప్రాణహానిని నివారించడానికి పటిష్టమైన చర్యలుతీసుకోవాలి.కాలుష్యం కంటే అతి భయంకరంగా తయారైన ఆహార పదార్థాల కల్తీని అరికట్టకపోతే ముమ్ముందు ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదముంది. ప్రజా చైతన్యం వెల్లివిరియాలి. కల్తీభూతం కోరలు పెకిలించాలి.కల్తీతో కాసులు సంపాదించడంఅత్యంత దారుణం,అమానుషం.కల్తీవ్యాపారంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడడం వికృతమైనచర్య.ఇలాంటి చర్యలను ఉపేక్షించడం తగదు. కల్తీ కారకులపై ఉక్కుపాదం మోపాలి.

# గృహ కార్మికుల వ్యథలు తీరేదెన్నడు?

ఐ.ప్రసాదరావు

జమన కంటికి కనిపించే అనేక అసంఘటిత రంగంలో పనిచేసేవారిలో గృహ కార్మికులు ఒకరు. ప్రపంచ వ్యాప్తంగా 76 మిలియన్ల మంది గృహ కార్మికులుగా పనిచేస్తున్నట్లు ప్రపంచ కార్మిక సంఘం (ఐ.ఎల్.ఓ) గణాంకాలు చెబుతున్నాయి. మనదేశంలో సుమారు 40లక్షల మంది గృహ కార్మికులుగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.ఉన్నత, మధ్య తరగతి కుటుంబాల్లో చంటి పిల్లల సంరక్షణకు, ఇల్లు శుభ్రం చేయడానికి, పాత్రలు కడగడానికి, బట్టలు ఉతకడానికి, ఇస్త్రీ చేయడానికి, ఇంటికి కాపలా కాయడానికి, పెంపుడు జంతువుల సంరక్షణ నిమిత్తం, గార్డెనింగ్ చేయడానికి వృద్ధులను, అనారోగ్యవంతులకు సేవలు అందించడానికి, కారు డ్రైవర్లుగా, బయట నుంచి వస్తువులు తేవడానికి, కిరాణా, కూరగాయలు తేవడానికి ఇలా పలు పనులు చేయడానికి కొన్ని లక్షల మంది వివిధ కుటుంబాల్లో గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరు ఈ ఉపాధిని వ్యక్తిగతంగా ఏదైనా సర్వీస్ ప్రొవైడర్ ద్వారా పొందుతున్నారు. ముఖ్యంగా 24.7 సెలవులు, హక్కులు, సరైన వేతనాలు, సౌకర్యాలు లేకుండా పనిచేస్తూ తమ దైనందిన జీవితాన్ని దీనంగా గడుపుతున్నారు. కనీస వేతన చట్టం, పనిగంటలు కూడా వీరికి తెలియవు అంటే అతిశయోక్తికాదు. ముఖ్యంగా సమాజంలో అట్టడుగు, బడుగు బలహీన వర్గాల నుంచి అందునా బాలికలు మహిళలు ఈ వృత్తిచేపడుతూ తమ జీవిత అవసరాలు తీర్చుకోవడానికి గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. 10 సంవత్సరాల వయస్సు నుంచి వృద్ధాప్యం ఉన్నవారు వరకు ఈ వృత్తిలో ఉండుట గమనార్హం. పగలు రాత్రి తేడా లేకుండా, పనిగంటలు లేకుండా నెలకు ఇరవై వేల నుంచి నలభైవేల వేతనాల మధ్య పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కనీస వేతన చట్టం, మెటర్నిటీ చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం అమలు చేయాలి. ముఖ్యంగా అవగాహన కల్పించాలి. కేర్ సర్వీస్‌లో సేవలు అందిస్తున్న ఈ గృహ కార్మికుల పట్ల పలువురు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వీరికి సరైన వేతనాలు, పనిగంటలు, సక్రమంగా పనిచేయడానికి సరైన వసతులు ఏర్పాటు చేయాలి. గృహ కార్మికుల్లో మూడోవంతు అనగా 76.2 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారు. కేవలం ఒక వంతు మాత్రమే మగవారు గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరిలో అధికశాతం అనగా 81 శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. గృహకార్మికుల సంరక్షణకు సరైన చట్టాలు చేయాలి. అమలు చేయాలి. పోలీసులు, న్యాయవ్యవస్థ వీరి రక్షణకు కావలసిన చర్యలు చేపట్టాలి. సామాజిక మాధ్యమాల ద్వారా వీరికి అవగాహన కల్పించాలి. పనిచేయించుకునే యజమానులు, సంస్థలు కూడా గృహ కార్మికుల సంరక్షణకు సరైన చర్యలు చేపట్టాలి. గృహకార్మికులు బానిసలు కారు అనే భావన మరువరాదు.అలాగే వివిధ రాష్ట్రాలకు, దేశాలకు వెళ్లిన గృహకార్మికుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా గృహ కార్మికులుగా మన దేశ ప్రజలు కూడా మారకూడదు అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్య అందరికి అందుబాటులోకి తేవాలి. నైపుణ్యాలు అభివృద్ధిపరచాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అవసరమైన మేరకు సంక్షేమ పథకాలు అందించాలి. పరిశ్రమలు స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే కాకుండా ఈ గృహకార్మిక వ్యవస్థను సాధ్యమైనంత వరకూ తగ్గించవచ్చు. బడ్జెట్లో ఎక్కువ నిధులు మంజూరు చేయడమే చాలా సమస్యలకు పరిష్కారం. ఆత్మనిర్భర్ భారత్‌గా భవిష్యత్తులో భారత్ వెలుగొందుతుంది.

# కాంగ్రెస్ నెత్తిన పాలుపోసిన బిజెపి



డాక్టర్ సంగని మల్లేశ్వర్

బిజెపి హిందుత్వ అజెండాను అమలు చేయడంలో, నాటి టిఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కోవడంలో సరైన వ్యక్తిగా బిజెపి జాతీయ నాయకత్వం సంజయ్‌వైపు మొగ్గుచూపింది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షపదవి కోసం లక్ష్మణ్,డికె అరుణ, జితేందర్ రెడ్డి తీవ్రంగాపోటీ పడ్డారు. 2023లో రాష్ట్రంలో అధికారంలోకి తేవాలన్న లక్ష్యంతో ఆర్ఎస్ఎస్‌తో ఉన్న అనుబంధం, పార్టీ ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించే నేతగా కరుడుగట్టిన హిందుత్వవాదిగా, దూకుడు స్వభావం గల ఓబిసి నాయకుడిగా బండి సంజయ్‌ను రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా నియమించారు. బాధ్యతలు తీసుకున్న తర్వాత జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తనదైన శైలిలో, భాగ్యలక్ష్మి టెంపుల్ వేదికగా బిఆర్ఎస్‌తో నువ్వా,నేనా అన్నరీతిలో పోటీపడి నాలుగు సీట్లను 48కి తెచ్చిన ఘనత బండి సంజయ్‌దే అన్న పేరుంది.ఆయన అధ్యక్షుడుగా దుబ్బాక, హుజురాబాద్ గెలుపు బిజెపిలో బండి గ్రాఫ్ అమాంతం పెరిగింది. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో జాతీయ నేతలు అందులో మోడీ, అమిత్‌షా సైతం అభినందించే స్థాయికి ఎదిగారు. 2014లో కేవలం 4.2 శాతం ఉన్న పొత్తులో భాగంగా ఐదు సీట్లు సంపాదించింది.అదే 2018లో కాంగ్రెస్ ఓట్ షేర్ 28.4శాతం మాత్రమే. బిజెపి ఓట్‌షేర్ ఏడు శాతానికి పెరిగిన ఒకే ఒక సీటుకు పరిమితం అయింది.2019 పార్లమెంట్ ఎన్నికల్లో 19.4శాతానికి పెరగడంతో బిజెపిజాతీయ నాయకత్వానికి ఆశలు చిగురించాయి.బండి సంజయ్ అధ్యక్షుడు అయిన తర్వాత కెసిఆర్‌కు ధీటైన వ్యక్తిగా ప్రజలు విశ్వసించడం మూలాన ఓట్‌షేర్ గ్రేటర్ ఎన్నికల నాటికి 35.5 శాతం పెరిగింది. 2023 ఎన్నికల్లో అధికారం తమదే అన్న ధీమాతో ముందుకు సాగింది. పెరుగుడు విరుగుడు కొరకే అన్నట్లుగా తెలంగాణబిజెపిలో అంతర్గతకుమ్ములాటలు పెరిగినాయి. అమృతమహోత్సవ కాలంలో ఎన్నడూలేని విధంగా ఎదుగుతున్న దశలో పార్టీ అధ్యక్షుడుబండి సంజయ్ వ్యవహారశైలిపై అప్పటికే సీనియర్ నాయకులు అధిష్టానానికి ఫిర్యాదులు కోకొల్లలు.ఇంకా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సొంత పార్టీలో అధ్యక్షుడే టార్గెట్‌గా అసమ్మతి గొంతెత్తారు. ట్విట్టర్ వేదికగా రఘునందన్ రావుకు జితేందర్ రెడ్డి మద్దతు ప్రకటిస్తున్నట్టుగా తెలిపారు. కట్ చేస్తే ఎన్నికల్లో పుస్తెల తాడు అమ్మి గెలిచిన అని చెప్పే ఎంపి బండి సంజయ్‌కు ఓ పేపర్‌యాడ్ ఇచ్చేందుకు వంద కోట్ల రూపాయలు ఎక్కడినుండి వచ్చాయంటూ ప్రశ్న లేవనెత్తారు. అధ్యక్షుడంటే పవర్ సెంటర్ కాదని కేవలం సమన్వయకర్త అని ధర్మపురి అరవింద్ బండిమీద నిప్పులు చెరిగారు. ఆధిపత్యపోరు బిజెపి బలహీనం కావడానికి కారణం అయింది.దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునందన్ గెలుపు తర్వాత నిజంగానే బిజెపివైపు గాలి వీస్తోందని భావించి ఈటెల రాజేందర్ పార్టీలోకి వచ్చారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో యుద్ధ వాతావరణం మరిపించే విధంగా హోరాహోరి జరిగిన పోటీలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపొందే సరికి,ఇక కెసిఆర్‌ను ఢీకొట్టే బండి సంజయ్ అంటే జనాలు నమ్మారు. ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఖాళీ చేసి బిజెపి పక్కన చేరినారు.దక్షిణాదిన బిజెపిని ఎలాగైనా అధికారంలోకి తేవాలని అధిష్టానం అనేక ప్రయత్నాలు చేస్తుంటే, తెలంగాణ బిజెపిలో నాయకుల మధ్య ముసలం పుట్టింది. ఓబిసిలుగా చెప్పుకునే ఈటెల ఒకవైపు, అరవింద్ ఒకవైపు బండి సంజయ్ పక్కలో బల్లెంలా మారడం,బండి సంజయ్ మూలంగా గెలుపు పక్కన పెడితే అసలు ఎన్ని నియోజకవర్గాల్లో డిపాజిట్లు దక్కవనే ఉచిత ప్రచారం అధిష్టానం నమ్మింది. ఓబిసి బిడ్డ బండికి ఉద్వాసన పలికింది. బండి సంజయ్ అధ్యక్ష పదవిపోవడం జీర్ణించుకోలేదు.దానితో లుకలుకలు మొదలైనాయనే విమర్శ ఉంది.బండి సంజయ్ మార్పుతో కాంగ్రెస్ నుంచి వచ్చిన వలస నేతలు సొంత గూటికి ఒక్కొక్కరు ఎలక్షన్ల సమయానికి చేరుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో గోషామహల్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యే ప్రవక్తపై ఉద్దేశించిన వ్యాఖ్యలకుగాను గత యేడాది ఆగస్టులో రాజాసింగ్‌పై ఆపార్టీ నాయకత్వం సస్పెన్షన్ వేటేసింది. ముస్లిం ఓటుబ్యాంక్ కోసం హిందూత్వ పార్టీగా చెప్పుకునే బిజెపి సైతం రాజాసింగ్ సస్పెన్షన్ ప్రజలు జీర్ణించుకోలేదు. తెలంగాణ బిజెపిలో అగ్నిపర్వతం బద్ధలైనట్లుగా ఒక్కసారిగాఅంతర్గత కుమ్ములాటలను తెరపైకి తెచ్చాయి.త్వరలో బిజెపిఅధ్యక్షుడు మారిపోతున్నాడంటూ మీడియాలో వార్తల్లు. ఆరోపణలకు ఆజ్యంపోసినట్టుగా కిషన్ రెడ్డికి పట్టంకట్టారు. ఓబిసి అయినందునే ఆరుగాలం కష్టపడి పార్టీగ్రాఫ్ పెంచిన సంజయ్‌ను తొలగించి సూర్యాపేట సభలో అమిత్‌షా గెలిపిస్తే బిసిలను సిఎంగా చేస్తామని చెప్పిన మాటలను విశ్వసించలేదు.తులసివనం లాంటి బిజెపితో గంజాయి మొక్కలాంటి వ్యక్తులుచొరబడ్డారని అందుకే కెసిఆర్ ఉన్నంతకాలం తెలంగాణలో బిజెపి గెలవడం కష్టమని బిజెపి నాయకురాలు వ్యాఖ్యానించారు. బిజెపికి ఓబిసిలంటే గిట్టదనే ప్రచారం ఉంది. బండి రెడ్డి, వెలమ కులం అయితే ఇవి ఏమి అడ్డొచ్చేవి కాకపోయేవని బిసి సమాజం తప్పుపట్టింది. అందుకే ఎన్నికల్లో ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయేనని నమ్మి పట్టం కట్టింది. ఈ రోజు బిఆర్ఎస్ ఓటమికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేలవమైన నాయకత్వం కారణమనే భావన అందరిలో నెలకొంది.బండి సంజయ్ అధ్యక్షుడుగా ఉంటే కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగేది కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.బిజెపి జాతీయనాయకత్వం తీసుకున్న నిర్ణయంతో పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. విచిత్రమేమిటంటే నలుగురు ఎంపిలు ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తే ఏఒక్కరిని అసెంబ్లీ గేట్ తాకనీయలేదు.దీనికికారణం రాష్ట్రనాయకత్వం స్వయంకృతా పరాధాలే. ఏడు దశాబ్దాల తర్వాత బిజెపికి జవసత్వాలు నింపిన బండి సంజయ్ మారడానికి బిఆర్ఎస్ పార్టీయే కారణమని బిజెపి నాయకులు సైతం చెవులు కొరకడం కన్పించింది. కేవలం రెండుశాతం లోపే ఓట్ షేరింగ్ తేడా ఉన్నందున బండి సంజయ్ అధ్యక్షులుగా ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదు.

# 28 మందితో మధ్యప్రదేశ్ కేబినెట్

## 11 మంది ఒబిసి మంత్రులే..18 మందికి కేబినెట్ బెర్త్‌లు



**భోపాల్, డిసెంబరు 25:** మధ్యప్రదేశ్ కొత్తకేబినెట్ కొలువుదీరింది. మొత్తం 28 మంత్రులు సోమ వారం ప్రమాణ స్వీకారంచేసారు. వీరిలో 11 మంది ఒబిసి కేటగిరికి చెందినవారే కావడం గమనార్హం. గవర్నర్ మంగుభాయ్ పటేల్ వీరందరిచేత రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌తో పాటు ఇద్దరు డిప్యూటి సిఎంలు జగదీష్ దేవ్‌డా, రాజేంద్ర శుక్లాలు కూడాప్రమాణం చేసారు. అలాగే కేంద్ర మాజీ మంత్రులు ప్రహ్లాద్ పటేల్; బిజెపి జాతీయ కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గియాలుకూడా మంత్రులుగా ప్రమాణంచేసినవారిలో ఉన్నారు. వీరిలో 18 మంది కేబినెట్ బెర్త్‌ల్లోకి రాగా మిగిలిన 10 మంది జూనియర్ మంత్రులు లేదా సహాయ మంత్రులుగా ప్రమాణంచేసారు. కొత్తకేబినెట్‌లో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు.

మాజీ సిఎం ప్రతిష్టాత్మకంగాప్రారంభించిన లాడ్లీ బెహనా యోజనా పథకంతోనే ఓటుబ్యాంకు భారీ ఎత్తున పెరిగిందని భావిస్తున్న బిజెపి కేవలం ఐదుగురికి మాత్రమే మహిళలకు అవకాశాలిచ్చింది. కొత్తకేబినెట్‌లో 12 మంది ఒబిసికి చెందినవారు. ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌కూడా ఒబిసి కేటగిరీకి చెందినవారే కావడం గమనార్హం. సామాజిక సమీకరణాలను సమతుల్యం చేసుకోవాలని భావిస్తున్న బిజెపి వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని అందరికీ సమాన అవకాశాలిచినచంది. ప్రమాణ స్వీకారంచేసిన వారిలో నిర్మలా భూరియా, నారాయణ్ కుష్వాహా, నాగర్‌సింగ్ చౌహాన్‌లు కూడా ఉన్నారు. భూరియా గతంలో జూనియర్ ఆరోగ్యమంత్రిగా పనిచేస్తే కుష్వాహా జూనియర్ హోంమ ంత్రిగాపనిచేసారు. గిరిజన నాయులు సంపతీయ ఉయ్‌కే, విజయ్‌షా, కరణ్‌సింగ్ వర్మ, రాకేష్‌సింగ్; విశ్వాస్ సారంగ్, రాకేష్ శుక్లా,చైతన్య కశ్యప్, ఇందర్‌సింగ్ పర్మార్, ఉదయ్ ప్రతాప్‌సింగ్‌లు కూడా ఉన్నారు. వీరితో పాటుగానే ప్రధుమన్‌సింగ్ తోమర్ గత కేబినెట్‌లో ఇంధన మంత్రిగాపనిచేసారు. జలనవరులశాఖలో పనిచేసిన తులిసీ రామ్ సిలావత్, రెవెన్యూ, రవాణా మంత్రిగాపనిచేసిన గోవింద్‌సింగ్ రాజ్‌పుత్, ఐదల్‌సింగ్ కన్సా నాలు ఉన్నారు. వీరు నలుగురు కూడా కేంద్ర మంత్రి, మాజీ కాంగ్రెస్ నేత జ్యోతిరాదిత్య సింధియాకు మద్దతుగా నిలిచి పార్టీని వీడి బిజెపిలోకి వచ్చిన సంగతి తెలిసిందే. వీరివల్లనే కమల్‌నాథ్‌ప్రభుత్వం మధ్యప్రదేశ్‌లో కుప్పకూలింది.

ఇక జూనియర్ మంత్రులు స్వతంత్ర వ్యవహారాల కేటగిరీలో కృష్ణగౌర్, ధర్మేంద్ర భావ్ లోధి, దిలిప్ జైస్వాల్, గైతమ్ తేత్వాల్, లఖన్‌పటేల్; నారాయణ్ సింగ్ పవార్‌లు ప్రమాణంచేసారు. సహాయ మంత్రులుగా నరేంద్ర శివాజీ పటేల్, ప్రతిమా బాగ్రి, దిలీప్ అహిర్‌వార్, రాధాసింగ్‌లు కూడా ప్రమాణంచేసినవారిలో ఉన్నారు. కొత్తపాత ముఖాలతోనే కొత్తకేబినెట్‌ను ఏర్పాటుచేసారు. మూడేళ్ల క్రితం కాంగ్రెస్‌నుంచి బిజెపిలోకి దూకినవారికి కూడా బిజెపి ఈసారి ప్రాధాన్యతనిచ్చింది. అలాగే చౌహాన్‌ప్రభుత్వంలో పనిచేసిన సీనియర్లకు కూడా పెద్దపీటవేసింది.

గత కేబినెట్‌లో పనిచేసి ఎన్నికల్లో ఓటమి పాలయినవారు 12 మందివరకూ ఉన్నారు. ఇతరత్రా పోటీచేసి గెలిచినవారిలో ఆరుగురికి మంత్రిపదవులు దక్కాయి. వీరిలో భూపేంద్రసింగ్, గోపాల్ భార్గవలున్నారు. వీరిలో భార్గవ తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. భోపాల్‌లో మంత్రివర్గం మొత్తం 35 మందికి మించకుండా ఉండాలి.

కొత్తగా ఉఎన్నికైన వారికి మంత్రిపదవులు ఇవ్వడంలో హైకమాండ్‌తోను, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డాతోను విస్తృత స్థాయి చర్చలుజరిపిన తార్వతనే వారికి ఛాన్స్ ఇచ్చారు. మొత్తం 230 స్థానాల్లో బిజెపి 163 స్థానాలను గెలచుకుంది. కాంగ్రెస్ పార్టీ 66 స్థానాలకే పరిమితం అయిన సంగతి తెలిసిందే. కేవలం ఎంపిలోనే కాకుండా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కూడా కాంగ్రెస్‌ను గద్దెదించి బిజెపి మళ్లీ పగ్గాలుచేపట్టింది.



## బీజింగ్‌లో రికార్డుస్థాయిలో హిమపాతం!

**బీజింగ్, డిసెంబరు 25:** ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత స్థాయిలో సుదీర్ఘంగా హిమపాతం, చలిని బీజింగ్ చవిచూసింది. డిసెంబరు 11వ తేదీ నుంచి ఇక్కడ 0 డిగ్రీ సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రత నమోదవడం మొదలైంది. దాదాపు 300 గంటలు నిరంతరంగా మైనస్ డిగ్రీల్లోనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దాదాపు రెండు వారాల తర్వాత ఆదివారం బీజింగ్‌లోని నాంజియావ్‌లో ఉష్ణోగ్రత 0 డిగ్రీల సెల్సియస్ దాటింది. 1951 తర్వాత ఇంత సుదీర్ఘకాలం డిసెంబర్‌లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇదే తొలిసారి. ఈ సారి చాలా చోట్ల ఉష్ణోగ్రతలు పడిపోయి -40డిగ్రీలకు కూడా చేరుకొన్నాయి. ఈ నెలలో చైనాలో చలి తీవ్రత దారుణంగా పెరిగింది. ఉత్తర చైనాలోని పలు నగరాల్లో గృహాలకు వెచ్చదనాన్ని ఇచ్చే సౌకర్యాలను పూర్తి సామర్థ్యం మేరకు వాడుకున్నారు.

హెనాన్ ప్రావిన్స్‌లో మంచు కారణంగా హీటింగ్ వ్యవస్థలు మొరాయించాయి. ముఖ్యంగా వాంగ్ ఫెంగ్ పవర్ ప్లాంట్‌లో సమస్య కారణంగా జియావ్‌ఝూ నగరంలోని హీటింగ్ వ్యవస్థలో సమస్యలు ఎదురయ్యాయి. పుయాంగ్, పింగ్‌డింగ్ షాన్ నగరాల్లోని ప్రభుత్వ భవనాల్లో హీటింగ్ వ్యవస్థలు నిలిచిపోయాయి. ఈ ప్రావిన్స్‌లో చాలా చోట్ల ఉష్ణోగ్రతలు ఈ వారం -15 డిగ్రీలుగా ఉన్నాయి.

ఇక బీజింగ్ మెట్రో వ్యవస్థ కూడా చలికి తీవ్రంగా ప్రభావితమైంది. మంచు పరిస్థితుల కారణంగా ఇటీవల రెండు మెట్రో రైళ్ల ఢీకొనడంతో వందల మంది గాయపడ్డారు. గన్సు ప్రావిన్స్‌లో భూకంప ప్రభావిత ప్రాంతాల్లో కూడా మంచు కారణంగా సహాయక చర్యలు మందకొడిగా సాగుతు న్నాయి. ఇప్పటి వరకు ఈ భూకంపంలో మరణించిన వారి సంఖ్య 149కి పెరిగింది. గత వారం ఇక్కడ 6.2 తీవ్రతతో భూకంపం వచ్చిన విషయం విదితమే. భూకంపం కారణంగా 2లక్షల ఇళ్లు దెబ్బతినగా, 15వేల గృహాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దాదాపు 1,45,000 మంది నిర్వాసితులయ్యారు. తాజాగా దేశంలో హిమపాతం వీరి సమస్యలను మరింత పెంచింది.

## దయ, సేవాభావం ప్రస్తుత సమాజానికి అవసరం

### క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ఏసుక్రీస్తు జీవిత సందేశాన్ని ప్రధాని నరేంద్రమోడీ కొనియాడారు. దయ, సేవాభావం ప్రస్తుత సమాజానికి అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందడానికి యేసుక్రీస్తు పనిచేశారని చెప్పారు. సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి ఆయన పనిచేశారని కొనియాడారు. ఈఆలోచనలు దేశ అభివృద్ధికి మార్గ నిర్దేశం చేస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. తన నివాసంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోడీ మాట్లాడారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని మనం క్రిస్మస్‌గా జరుపుకుంటాం. ఆయన అందించిన జీవిత సందేశం, విలువలను గుర్తుంచుకోవడానికి ఇది ఒక సందర్భం. దయ, సేవ ఆదర్శాలతో ఆయన జీవించారు. ప్రతి ఒక్కరికి న్యాయం అందే సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి ఆయన కృషి చేశారు. ఈ ఆదర్శాలు మనదేశ అభివృద్ధికి మార్గదర్శకంగా పనిచేస్తాయి అని ప్రధాని మోడీ అన్నారు. ప్రసంగంలో భాగంగా పోప్‌ను కలిసిన సమయాన్ని ప్రధాని మోడీ గుర్తు చేసుకున్నారు. చిరస్మరణీయ క్షణంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడానికి సామాజిక సామరస్యం, సోదరభావం, వాతావరణ మార్పు, సమ్మిళిత అభివృద్ధి వంటి అంశాలపై చర్చించామని ఆయన చెప్పారు.

## మహారాష్ట్ర మంత్రికి కొవిడ్ పాజిటివ్

**ముంబై, డిసెంబరు 25:** మహారాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ధనుంజయ్ ముండేకు కొవిడ్ సోకినట్లు ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ తెలిపారు. అయితే వైరస్ ఇన్‌ఫెక్షన్ గురించి ఎవరూ భయపడనవసరం లేదని పవార్ అన్నారు. 'నా కేబినెట్ సహచరుడు ధనుంజయ్ ముండేకు కొవిడ్ పాజిటివ్ వచ్చింది. నాగ్‌పూర్‌లో జరిగిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల చివరి రోజు ముండేకు కొవిడ్ నిర్ధారణ అయింది. రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని పవార్ తెలిపారు. 'కొవిడ్ నిర్ధారణ అయితే వెంటనే మంత్రి హోం ఐసోలేషన్‌కు వెళ్లి చికిత్స తీసుకున్నారు.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు సైన్యం వేట

### రంగంలోకి ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే



**జమ్ముూకాశ్మీర్, డిసెంబర్ 25:** భారత భూభాగంలో భారత సైనికులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఏరివేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఇటీవల నలుగురు జవాన్లు అమరులైన ఘటనతో మరింత అప్రమత్తమైన ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తోంది. డిసెంబర్ 21వ తేదీన రాజౌరీలో జరిగిన ఉగ్రదాడికి కారణమైన వారిని పట్టుకునేందుకు చేపట్టిన గాలింపు ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. ఈ క్రమంలోనే రాజౌరీ, పూంఛ్ సెక్టార్‌లలో కొనసాగుతున్న ఉగ్రకార్యకలాపాలపై భారత సైన్యం దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే స్వయంగా కాశ్మీర్ చేరుకుని సమీక్ష నిర్వహించనున్నారు. జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా ఇండియన్ ఆర్మీ గాలింపు చేపట్టింది. దీనికోసం ఉగ్రవాదుల మధ్య కనెక్షన్లు ఉండకూడదని ఇవాళ మూడోరోజు కూడా ఇంటర్నెట్ సేవలను బంద్ చేశారు.

మరోవైపు ఇక్కడ కూంబింగ్ ఆపరేషన్లను కూడా సైన్యం ముమ్మరం చేసింది. ముఖ్యంగా ఇటీవల సైనిక వాహనాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దేరాకి గలీ, బాఫియాజ్ ప్రాంతాలపై భద్రతా దళాలు కీలకంగా దృష్టి సారించాయి. ఇటీవల పూంఛ్ జిల్లాలోని దేరాకి గలీ, బాఫియాజ్ ప్రాంతంలో సైనికులను తరలిస్తున్న రెండు వాహనాలపై నలుగురైదుగురు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు భారత జవాన్లు అమరులయ్యారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే ఆ ప్రాంతంలో ముగ్గురు పౌరులు సైనిక కస్టడీలో అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడం సంచలనంగా మారింది. ఈ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించిన ఇండియన్ ఆర్మీ, అంతర్గత దర్యాప్తు చేపట్టింది. దీనికి బాధ్యతగా కొందరు అధికారులపై చర్యలు తీసుకునేందుకు కూడా సిద్ధమైంది. సైన్యం చేపట్టిన దర్యాప్తు 72 గంటల్లో పూర్తి కావాల్సి ఉంది. ఇక ఉగ్రదాడిలో మరణించిన సైనికులు వీరేంద్రసింగ్, గౌతమ్‌కుమార్ భౌతిక కాయాలకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి నివాళులు అర్పించారు.

ఇటీవల రెండు సైనిక వాహనాలపై ఉగ్రదాడి జరిగి నలుగురు జవాన్లు అమరులైన రాజౌరీ సెక్టార్‌లో సోమవారం ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే పర్యటించనున్నారు. ఈ ప్రాంతంలో సైన్యం చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల తీరును ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించనున్నారు. ఈ క్రమంలోనే ఉగ్రదాడిలో మృతి చెందిన సైనికులకు ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే నివాళి అర్పించనున్నారు. ఇక జమ్మూలోని నగ్రోటలో ఆర్మీ వైట్‌నైట్ కోర్ ప్రధాన కార్యాలయంలో ఆర్మీ చీఫ్ సమీక్ష జరపనున్నారు. ఏడాది వ్యవధిలోనే ఇక్కడ జరిగిన దాడుల్లో దాదాపు డజను మందికిపైగా సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీరిలో కెప్టెన్, మేజర్‌స్థాయి ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

## ఇజ్రాయెల్, గాజా యుద్ధంతో బెత్లెహాంలో క్రిస్మస్ వేడుకలు రద్దు




**బెత్లెహాం, డిసెంబరు 25:** ఇజ్రాయిల్ గాజాలమధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న యుద్ధం కారణంగా గాజాపట్ల సానుభూతి తెలుపుతూ క్రీస్తు జన్మస్థలం బెత్లెహాంలో ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు రద్దయ్యాయి. గాజాలో పెరుగుతున్న మరణాలు, విధ్వంసం ప్రపంచదేశాలను కలవరపరుస్తున్న తరుణంలో ఇజ్రాయిల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ నగరంలోనూ క్రిస్మస్ వేడుకలు నిలిపివేసారు. అయితే అక్కడకు చేరుకున్న లాటిన్ మతపెద్దమాత్రం గాజాలోని పాలస్తీనియన్లపట్ల సానుభూతి పలుకుతూ శాంతి సందేశం ఇచ్చారు. ఓపక్క భీకరయుద్ధం జరుగుతున్న తరుణంలోక్రిస్మస్ వేడుకలకు ప్రజలే దూరంగా ఉంటున్నారు. క్రీస్తు జన్మస్థలం అయిన బెత్లెహాం నగరం పూర్తిగా ఎడారిగా మారిపోయింది.

క్రిస్మస్ ట్రీలు ఏర్పాటుకాలేదు. చర్చి పెద్దలు కూడా ఎలాంటి అనవసర వేడుకలు నిర్వహించవద్దని, గాజా ప్రజలకు సానుభూతిగా కొనసాగాలని సందేశం ఇచ్చారు. జెరూసలమ్ చర్చి పెద్ద పీయర్‌బాటిస్టా పిజ్జాబాల్లా బెత్లెహాంకు వచ్చారు. సాంప్రదాయంగా ధరించే నలుపు, తెలుపు దుస్తులు ధరించి ఆయన శాంతి సందేశం ఇచ్చారు. మా హృదయాలన్నీ గాజాచుట్టూనే ఉన్నాయని, గాజాలోని క్రైస్తవ ప్రజానీకానికి ఎలాంటి హాని కలుగకూడదన్నదే తమ అభిమతమని అన్నారు.

సిస్టర్ నబిల్లా సలాహ్ గాజాలోని కేథలిక్ హోలీచర్చినుంచి వచ్చిన ఆమె మాట్లాడుతూ అన్ని క్రైస్తవ వేడుకలను రద్దుచేసినట్లు తెలిపారు. ట్యాంకులు, బాంబులు, తుపాకులమోతమధ్య మా చర్చిగంటలను ఎలా మోగించగలమని, ఎలా వేడుకలు నిర్వహించుకోగలమని ఆమె ప్రశ్నించారు. ఎవరికీ సంతోషం లేదని, క్రిస్మస్ ట్రీలు లేవని, ఎలాంటి అలంకరణలు లేవని, ఫ్యామిలీ డిన్నర్‌లు ఎకనకడా లేవని ఆమె వాపోయింది.

## హమాస్ సొరంగంలో బందీల మృతదేహాలు

**జెరూసలెం, డిసెంబరు 25:** హమాస్ చెరలో ఉన్న మరో ఐదుగురు బందీలు ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలను హమాస్‌కు చెందిన సొరంగంలో గుర్తించినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. హమాస్ చెరలో ఉన్న బందీలను విడిపించేందుకు ఇజ్రయెల్ తీవ్రంగా యత్నిస్తోంది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఐడిఎఫ్ దళాలు దాడులను తీవ్రతరం చేశాయి. ఈ క్రమంలోనే హమాస్‌కు చెందిన ఒక సొరంగంలో ఐదుగురు బందీల మృతదేహాలను ఇజ్రాయెల్ రక్షణ దళాలు గుర్తించాయి. వీరికి ఇజ్రాయెల్ సైన్యం నివాళులర్పించింది. మృతదేహాలను ఇజ్రాయెల్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

కాగా ఈ సొరంగానికి సంబంధించిన విడియోను కూడా సైన్యం ఎక్స్‌లోపోస్టుచేసింది. ఇటీవల గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో శత్రువులుగా పొరబడి ఇజ్రాయెల్ సైన్యం ముగ్గురు బందీలనుకాల్చేసిన విషయంవిదితమే. ఇది తమకు అంతులేని విషాదమంటూ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## షాపులన్నీ కన్నడ భాషలో బోర్డులు పెట్టాల్సిందే

### బెంగళూరు చీఫ్ కమిషనర్ ఉత్తర్వులు

**బెంగళూరు, డిసెంబరు 25:** బెంగళూరు మహానగరంలోని అన్ని షాపులు కూడా వారి బోర్డుల్లో కనీసం 60శాతం కన్నడభాషలో ఉండాలని మున్సిపల్ కార్పొరేషన్ ఆదేశాలు జారీచేసింది. హిందీ వర్సస్ కన్నడ వివాదం చెలరేగుతున్న నేపథ్యంలో బెంగళూరు కార్పొరేషన్ షాపర్లకు ఈ ఆదేశాలు జారీచేసింది. బృహత్ బెంగళూరు మహానగర పాలికే కమిషనర్ తుషార్ గిరినాథ్ ఈమేరకు సోమవారం అందరికీ ఉతనతర్వులు జారీచేస్తూ ఆదేశాలు పాటించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కన్నడ రక్షా వేదికసంస్థ కార్యక్రమంలోప్రసంగిస్తూ కన్నడ భాషపైఎంతో ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. నగరంలో 1400 కిలోమీటర్లమేర ప్రధాన రోడ్లు, ఉప మార్గాలు ఉన్నాయని, అన్నింటిలోను వాణిజ్య కార్యకలాపాల షాపులు ఉన్నాయని, వీటిని జోన్ల వారీగా సర్వేచేసామని తెలిపారు. సర్వే తర్వాత వారికి నోటీసులు జారీచేసామని, 60 శాతం కన్నడభాషలో బోర్డులుండాలని చెప్పామన్నారు. వారికి వచ్చేఏడాది ఫిబ్రవరి 28వరకూ గడువు ఇచ్చామని, కన్నడ భాషలోనే నేమ్‌ప్లేట్‌లు ఉండాలని, అలా చేసిన తర్వాత వాటిఫోటోలతో నివేదికలను సంబంధిత జోనల్ కమిషనర్లకు పంపించాలనిసూచించారు. గడువు తేదీ తర్వాత వాటి లైసెన్సులు సస్పెండ్‌చేయడం జరుగుతుందని లేదా పూర్తిగా రద్దు అయినా చేస్తామనిచీఫ్ కమిషనర్ చెప్పారు. కర్ణాటకలో కొన్ని షాప్‌ల సైన్‌బోర్డులు కొన్ని కన్నడ భాషలోను మరికొన్ని హిందీ, ఇంగ్లీషు భాషల్లో ఉన్నాయి. షాప్‌కీపర్లు ప్రస్తుత ఉత్తర్వులను పెద్దగా పట్టించుకోవడంలేదు ఎందుకంటే అందరూ మూడుభాషల్లో నేమ్‌ప్లేట్లు పెడుతున్నందున ఇబ్బంది ఏముంటుందని ఎదురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య పగ్గాలుచేపట్టినప్పటినుంచి కూడా రాష్ట్రంలో ఎవ్వరైనా సరే కన్నడ భాషను నేర్చుకోవాలని, మనందరం కన్నడిగులమని, ఈప్రాంతంలో విభిన్న భాషలు మాట్లాడేవారంతా కూడా ఉన్నారని, వారంతాకూడా కన్నడ భాషను నేర్చుకోవాల్సిందేనని అన్నారు. తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్‌లలో స్థానిక భాషను నేర్చుకోకుండా అక్కడ మనుగడ కష్టంగా మారుతోంది. అయితే కన్నడ నాడులో మాత్రం కన్నడ మాట్లాడలేక పోయినా మనగలుగుతున్నారని అన్నారు. మన భాషను ఇతరులకు నేర్పడం కంటే వారిభాషలను ముందు మనం నేర్చుకుంటున్నామన్నారు. అంతకు ముందు కూడా సిద్ధరామయ్య తన హయాంలో కన్నడాభాషను విరివిగా ఉపయోగించాలనికోరారు. అంతేకాకఉండా బెంగళూరులోని మెట్రో స్టేషన్లలో హిందీపేర్లను టేపులు వేసి కప్పిన ఆందోళన కూడా తెలిసిందే.

## పట్టాలు తప్పిన అజ్మీర్ సీల్దా ఎక్స్‌ప్రెస్

**అజ్మీర్(రాజస్థాన్), డిసెంబరు 25:** రాష్ట్రంలోని అజ్మీర్‌జంక్షన్‌లో అజ్మీర్ సీల్దా ఎక్స్‌ప్రెస్‌లోని నాలుగు కోచ్‌లు ఈ ఉదయం 7.50 గంటలకు మదార్ రైల్వే యార్డ్ వద్దసేఫ్టీబ్రేక్‌లను వదులుతున్నపుడు బోల్ ఓవర్ కారణంగా పట్టాలు తప్పింది. రైల్వే అధికారులు, డిఆర్ఎం స్పాట్‌కు చేరుకుని నాలుగు కోచ్‌లను మళ్లీ పట్టాలపైకి తెచ్చే ఏర్పాట్లు ముమ్మరంచేసారు. ఎలాంటిప్రాణనష్టం జరగలేదని సిపిఆర్ఒ కెప్టెన్ శశికిరణ్‌చెప్పారు. రైళ్ల రాకపోకలకు కూడా అంతరాయం కలగలేదన్నారు. రెండోలైను గుండా రైళ్లు వెళుతున్నాయని చెప్పారు. నిర్వహణ నిమిత్తం రైలు మదార్‌యార్‌నడకు వెళుతుండగా 12988 అనే నెంబరుగల రైలు పట్టాలు తప్పిందని సమాచారం వచ్చిందన్నారు. కాగా ఇదేనెలలో ముంబయికి 100 కిలోమీటర్ల దూరంలో ఉనన కసారా సెంట్రల్‌రైల్వే నెట్‌వర్క్‌లోని టిజిఆర్-3 స్టేషన్‌మధ్య 24వ తేదీన గూడ్స్‌రైలులోని ఏడు లోడ్ అయిన వ్యాగన్లు పట్టాలు తప్పాయి.

అంతకుముందు కూడా బాంద్రా టెర్మినస్ జోధ్‌పూర్ సూర్యనగరిఎక్స్‌ప్రెస్‌పట్టాలు తప్పింది. జోధ్‌పూర్ డివిజన్‌లోని రాజ్‌కియావాస్ బొమద్రా సెక్షన్‌మధ్య పట్టాలు తప్పింది.ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో 11 కోచ్‌లు దెబ్బతి న్నాయి. జోధ్‌పూర్ డిజవిన్‌లోని రాజ్‌కియావాస్ బొమద్ర సెక్షన్‌మధ్య ఈ ఘటన జరిగింది.

## దేశంలో కరోనా తాజాకేసులు - 628

### మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 628 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,09,248కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,71,860మంది కోలుకోగా 4054మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,334కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి (రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,72,135కి చేరగా,80,23,418మంది వరకు కోలుకున్నారు.1,48,564 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,13,721కి చేరింది.అందులో 68,38,529 మంది కోలుకున్నారు. 72,064 మంది మరణించారు.

## క్రిస్మస్ రోజు బ్రిటన్ రాజ కుటుంబీకుల భోజనం ఇదే!



**శాండ్రింగ్‌హామ్, డిసెంబరు 25:** క్రిస్మస్ రోజు బ్రిటన్ రాజకుటుంబం విందు వినోదాలతో చాలా ఖరీదైన వంటకాలను ఆరగిస్తారని చాలా మంది అనుకుంటుంటారు. కానీ అది నిజం కాదని మాజీ చెఫ్ డారెన్ మెక్‌గ్రాడీ తెలిపారు. బ్రిటన్‌లోని సామాన్యుల ఇళ్లలో పండుగ రోజు ఏ వంటలైతే ఉంటాయో అవే రాజకుటుంబీకులూ స్వీకరిస్తారని తెలిపారు. ఈ విషయంలో వాళ్లు చాలా సంప్రదాయంగా వ్యవహరిస్తారని వివరించారు. 1980, 1990లలో శాండ్రింగ్‌హామ్‌లో క్రిస్మస్ వేడుకల్లో రాజకుటుంబీకులకు డారెన్ మెక్‌గ్రాడీ స్వయంగా వంట చేసి వడ్డించేవారు. ఇటీవల ఆయన 'ఓకే' అనే మ్యాగజైన్‌తో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అవి ఆయన మాటల్లోనే..

క్రిస్మస్ ముందురోజు రాజకుటుంబీకులంతా శాండ్రింగ్‌హామ్‌కు చేరుకోవడంతో వేడుకలు ప్రారంభమవుతాయి. ఆ రోజు మధ్యాహ్నం తేనీరు, రుచికరమైన శాండివిచ్‌లు, కేక్‌లతో విందు భోజనాలు ప్రారంభమవుతాయి. తర్వాత కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయ పలకరింపులుంటాయి. రాత్రి భోజనంలో చేపల వంటకాలు, సలాడ్, శాండ్రింగ్‌హామ్ ఎస్టేట్‌లో పెంచిన లేడి మాంసం వంటివి వడించేవాళ్లం. డెజర్ట్ కింద 'టార్టే టాటిన్' లేదా రాణి ఎలిజబెత్-11కు అత్యంత ఇష్టమైన 'చాకొలెట్ పర్ఫెక్షన్ పై' ఉండేవి. డ్రింక్స్ విషయంలోనూ రాయల్ ఫ్యామిలీ చాలా సంప్రదాయంగా ఉండేది. సాయంత్రం 'జిన్', 'దుబోనెట్'తో డ్రింక్స్ ప్రారంభిస్తారు. రాయల్ సెల్లార్‌లోని సైనికుడొకరు రాత్రి భోజన సమయంలో షాంపైన్, ఫైన్ వైన్స్ సర్వ్ చేసే వారు. భోజన సమయంలో కుటుంబీకులంతా కొన్ని నియమాలను కచ్చితంగా ఆచరించేవారు. రాణి వచ్చే వరకు ఎవరూ కూర్చునేవారు కాదు. అలాగే ఆమె తినడం ప్రారంభించేవరకు మిగతా ఎవరూ భోజనాన్ని స్వీకరించేవారు కాదు. వీటిలో చాలా నియమాలు ప్రస్తుత రాజు ఛార్లెస్-111 హయాంలోనూ కొనసాగుతాయని అనుకుంటున్నా. తర్వాత అదే రోజు రాత్రి నేను సాఫ్ట్ డిస్కోకు డిజెగానూ వ్యవహరించేవాణ్ని. రాత్రి ఒంటిగంట వరకు అది కొనసాగేది. ఒకసారి ఈ డిస్కో వేడుకకు ప్రిన్సెస్ డయానా కూడా వచ్చారు. క్రిస్మస్ రోజు ఉదయం అల్పాహారంతో భోజనాలు ప్రారంభమయ్యేవి. రాజకుటుంబంలోని మహిళలంతా వాళ్ల పడక గదుల్లోనే తర్వాతి కార్యక్రమాలకు సిద్ధమవుతూ అల్పాహారాన్ని స్వీకరించేందరు. మధ్యాహ్నం సరిగ్గా 1:15 గంటలకు భోజనానికి కూర్చునేవారు. స్థానికంగా నోర్ఫోక్ ప్రాంతంలో పెంచిన టర్కీ కోళ్లతో చేసిన వంటకం ఇందులో ప్రధాన ఆకర్షణ.

రాణి ఎలిజబెత్-11కు వడ్డించే వంటకాల్లో అల్లం ఉపయోగించేవాళ్లం కాదు. అలాగే ఘాటుగా ఉండే ఉల్లిని కూడా వాడేవాళ్లం కాదు. ప్రజలతో మాట్లాడేటప్పుడు ఎలాంటి వాసన రావొద్దని ఆమె ఉల్లికి దూరంగా ఉండేవారు. ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 2:30 వరకు వంట చేసేవాళ్లం. తర్వాత రాణి ప్రసంగానికి హాజరయ్యేవాళ్లం. ప్రస్తుత రాజు ఛార్లెస్-111 కూడా ఈ సంప్రదాయాలన్నింటినీ కొనసాగిస్తారని అనుకుంటున్నా. ముఖ్యంగా సేంద్రియ ఆహారాన్ని ఆయనెక్కువగా ఇష్టపడతారు. పైగా దిగుమతి చేసుకున్న వాటి కంటే స్థానిక వస్తువులు, సరుకులు, కూరగాయలనే ఉపయోగించాలని ఆయన చెబుతుంటారు.

అయితే రాయల్ కుటుంబంలో ఇప్పుడు కొంతమంది తమ వ్యక్తిగత ఆహార అలవాట్లకు అనుగుణంగా వంటి చేయించుకుంటున్నారు. కానీ నేను పనిచేసిన సమయంలో అలా ప్రత్యేకమైన నియమాలేమీ ఉండేవి కాదు. క్రిస్మస్ రోజు రాణి సమక్షంలో ఏది వడ్డిస్తే అందరూ అది తినాల్సిందే. ఒకవేళ నచ్చకపోతే మానేయడం తప్ప నచ్చిన వంటకం వడ్డించడం అనే సంప్రదాయం ఉండేది కాదు. క్రిస్మస్ రోజు రాత్రి ఏదైనా స్వీట్‌తో విందు భోజనాలు ముగిసేవి.



# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

26 మంగళవారం, డిసెంబర్ 2023




## 108 లో ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం.

**మామిడికుదురు.డిసెంబరు25 ప్రభాతవార్త.**



మామిడికుదరు మండలం పెదపట్నం గ్రామానికి చెందిన హైమవతి అనే గర్భిణీకి నొప్పులు రావడంతో 108 కి సమాచారం ఇచ్చారు.విషయం తెలుసుకున్న 108 సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు, నొప్పులు అధికం అవ్వడంతో 108 లోనే డెలివరీ చేసారు. తల్లి, బిడ్డ క్షేమంగానే ఉన్నారని మెరుగైన వైద్యం కోసం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించామని ఎమర్జెన్సీ టెక్నీషియన్ సత్తింశెట్టి రాము తెలిపారు.స్థానికులు 108 సిబ్బంది రాము, పైలట్ నాగరాజు ను అభినందించారు.

## గుమ్మరేగులలో అక్రమ ఇసుక వ్యాపారాలు

### అడుగడుగునా నిల్వలు

### పట్టించుకోని అధికారులు

**రౌతులపూడి, డిసెంబర్ 25 ( ప్రభాతవార్త ):**

మండలంలోని గుమ్మరేగుల అక్రమ ఇసుక వ్యాపారానికి అడ్డగా మారింది. గోదావరి ఇసుకను దారి మళ్లించి ఈ ప్రాంతంలో అడుగడుగునా నిల్వలు వేసి భవన నిర్మాణదారులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో వారి జేబులకు చిల్లు పడుతుంది. విచ్చలవిడిగా అక్రమ ఇసుక వ్యాపారం జరుగుతున్నా ఏ స్థాయి అధికారి కన్నెత్తి చూడకపోవటం విశేషం. పైగా మా జోలికి ఎవరు వస్తారంటూ మూడు పువ్వులు ఆరు కాయలు వలె వ్యాపారాలు సాగిస్తున్నారు. అసలు భవన నిర్మాణదారుడు ఆన్లైన్లో బుక్ చేసుకుంటే రోజులు తరబడినా రవాణా ఆలస్యమవుతుంది. అక్రమ వ్యాపారానికి, నిల్వలు వేసుకోవడానికి మాత్రం ఎటువంటి ఆలస్యం అవ్వటం లేదని పలువురు బహిరంగంగా వెల్లడిస్తున్నారు. రాజమండ్రి గోదావరి నుండి ఈ ప్రాంతానికి వస్తున్న ఇసుక లారీలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారిస్తే అక్రమ ఇసుక వ్యాపారానికి చెక్ పడుతుందని పలువురు పేర్కొంటున్నారు. లేనిపక్షంలో అక్రమ ఇసుక వ్యాపారుల బారిన పడాల్సిన పరిస్థితి తప్పదంటున్నారు.



## ర్యాంపు పెట్టు – లక్షలు పట్టు





### యదేచ్ఛగా బొండు ఇసుక అక్రమ రవాణా
### ప్రభుత్వ రాబడికి రూ.కోట్లలో గండి
### చోద్యం చూస్తున్న అధికారులు

**యు.కొత్తపల్లి, డిసెంబర్ 25ప్రభాతవార్త :**

కొత్తపల్లి మండలం తీర ప్రాంత గ్రామాలైన మూలపేట, పొన్నాడ - శివారు గ్రామాలైన రావివారి పోడు, కోన పాప పేట, శీలం వారి పాలెం, శ్రీరాంపురం - శివారు గ్రామాలైన మల్లిబోయినవారి తోట, పాటి వారి పాలెం, ముమ్మిడి వారి పోడు తదితర గ్రామాలు పచ్చ ఇసుక తో నిండిన భూములు. ప్రకృతి పరంగా ఈ బొండు ఇసుక కలిగి ఉండడమే ఈ గ్రామాలు చేసిన పాపం, శాపం లా కనిపిస్తోంది. అక్రమ బొండు ఇసుక వ్యాపారులకు నిత్యం రూ. లక్షలలో కాసుల వర్షం కురిపిస్తోంది. రైతులకు కాసులను ఎరగా వేసి అక్రమ వ్యాపారులు రూ. కోట్లలో సంపాదించుకుంటున్నారు. దీనితో అక్రమ ఇసుక వ్యాపారులు నాలుగైదు చోట్ల భారీ యంత్రాలతో ఏర్పాటుచేసి అడ్డు అదుపు లేకుండా ఏదేచ్ఛగా సాగిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా బొండు ఇసుకను తరలించేస్తున్నారు.

**లారీల రూపంలో తరలిపోతుంది**

రోజురోజుకు నిరంతరం లారీల రూపంలో కళ్లెదుటే బొండు ఇసుక తరలిపోతోంది. రోజు వంద లారీలకు పైగా ఇసుక తరలిపోతుందంటే అతిశయోక్తి కాదు. ప్రయాణికుల కళ్ళల్లో ఇసుక ఎగిరి పడుతున్న పట్టించుకునే నాధుడే లేడు. అనుమతులు లేకుండారైతులు తమ పొలాలలోని ట్రాక్టర్ మట్టిని తరలించాలంటే అడ్డుకునే స్థానిక అధికారులు భారీ స్థాయిలో అక్రమ బొండు ఇసుక తవ్వకాలు జరుగుతున్న సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లే వ్యవహరిస్తున్నారనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అయినా అధికారులు ఇవేమీ సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే భారీ స్థాయిలో సొమ్ములు చేతులు మారుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అధికారులకు కనిపించని అక్రమ రవాణా ఇసుక**

నిత్యం వందల లారీలలో అక్రమంగా బొండు ఇసుక తరలిపోతుంటే అధికారులు ఏం చేస్తున్నట్టని ప్రజల ప్రశ్నిస్తున్నారు. అక్రమ బొండు ఇసుక వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణల సైతం వినిపిస్తున్నాయి.నాయకుల కనుసన్ననలోనేజరుగుతున్న అక్రమ బొండు ఇసుక వ్యాపారమంతా నాయకుల కనుసన్ననలోనే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాయకులే వ్యాపారులుగా మారడంతో అధికారులు అటువైపు వెళ్లాలంటేనే భయపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**సెలవు రోజులలో మరింత తరలింపు**

సెలవు రోజులు వచ్చాయి అంటే బొండు ఇసుక తరలింపు రెట్టింపు అవుతుంది. ముఖ్యంగా ఆదివారం పండుగ, పర్వదినాలలో బొడు ఇసుకను సుదూర ప్రాంతాలకు తరలించేస్తున్నారు. పట్టించుకోని అధికారుల తీరుతో మూడు పువ్వులు - ఆరు కాయలు అన్న చందాన మూడు క్రేన్లు - వందల లారీలు గా బొండు ఇసుక వ్యాపారం సాగుతోంది.

**నిబంధనలకు తూట్లు..**

వాస్తవానికి ఎటువంటి మట్టి, ఇసుకనైనా తరలించాలంటే ప్రభుత్వ, అధికార నిబంధనలు తప్పనిసరి. అటువంటి నిబంధనలకు అక్రమ బొండు ఇసుక వ్యాపారులు తూట్లు పొడుస్తున్నారు. ముఖ్యంగా మైనింగ్ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. దీనివలన సమీప పొలాలకు, ప్రజా జీవితానికి ఎటువంటి ఇబ్బంది ఉండదని రెవెన్యూ శాఖ అధికారులు అనుమతిని ఇవ్వాలి. ఇసుక తరలింపుతో ప్రకృతికి ఎటువంటి విపత్తు సంభవించదని అధికారులు నిర్ధారించాలి. కానీ కొత్తపల్లి మండలంలో అక్రమ ఇసుక వ్యాపారులకు ఇవేమీ పొంద కుండానే ఇసుకను తరలించేస్తున్నారు.

**ప్రకృతి విపత్తులు**

ప్రభుత్వ అనుమతులు, నియమ నిబంధనలు పట్టించుకోకుండా ఇస్తారాజ్యంగా సాగుతున్న అక్రమ బొండు ఇసుక తరలింపుతో తీర ప్రాంతంలో సంభవించే ప్రకృతి విపత్తుల కారణంగా భారీ మూల్యమే చెల్లించుకోవలసి వస్తుందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ఇప్పటికైనా ఇసుక తరలింపు నిలిపి వేయకపోతే భవిష్యత్తులో పెను విపత్తులు సంభవించే అవకాశం లేకపోలేదు.

**తహశీల్దార్ వివరణ**

అక్రమ బొండు ఇసుక తవ్వకాలపై తాహశీల్దార్ జి. వి. ఎస్. ప్రసాదు ను వివరణ కోరగా బొండు ఇసుక అక్రమ తవ్వకాలపై తమ దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటున్నాం. సంబంధిత వ్యక్తుల వివరాలను మైనింగ్ శాఖకు అందజేస్తున్నాం. ఆ అధికారులు కూడా ఇప్పటికే నాలుగైదు సార్లు దాడులు నిర్వహించి అక్రమ బొండు ఇసుక వ్యాపారులకు జరిమానాలు విధించినట్టు తెలిపారు.

## బెరాకా బ్లెసింగ్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

### : సర్వ మానవాళికి క్రీస్తు బోధనలు ఆదర్శం, జోసఫ్ బెన్నీ

**కాకినాడ రూరల్,డిసెంబర్25(ప్రభాతవార్త):**

రమణయ్యపేట గ్రామం బేరాక బ్లెసింగ్ చర్చి లో ఏసుక్రీస్తు జన్మదిన పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫాదర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు జోసఫ్ బెన్ని ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ సభ్యులు అందరూ క్రిస్మస్ ఆరాధన గీతాలు ఆలపించారు. ఫాదర్ బెన్నీ దేవుడి యొక్క మహిమ ,గొప్పతనాన్ని సంఘ సభ్యులకు వివరించారు. బేన్ని మీడియాతో మాట్లాడుతూ సర్వ మానవాళి క్రీస్తు బోధనలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా సమస్త జనులకు శాంతి కలగాలని, కోరారు. ప్రేమ, కరుణ త్యాగాలతో యేసు క్రీస్తు ప్రార్ధనలతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ, కాకినాడ జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.





## తంటికొండ లూథరన్ చర్చ్ లో అంబరాన్ని అంటిన క్రిస్మస్ సంబరాలు

**గోకవరం డిసెంబర్ 25 ప్రభాత వార్త**


గోకవరం మండలం తంటికొండ గ్రామం సెయింట్ జాన్ లూథరన్ దేవాలయంలో ఆదివారం రాత్రి పాస్టర్ రెవ.యస్.సూర్యారావు ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి.సంఘ సండే స్కూల్ పిల్లలచే కంఠస్థ వాక్యాలు,యవనస్తులు ప్రత్యేక పాటలు ఆలపించారు.వీరికి దైవ సేవకులు,సంఘ పెద్దలు చేతులు మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దైవజనులు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడమని, ఆయనను ఆరాధించువారు ఆత్మతోను,సత్యముతోను ఆరాధించ వలెనని, ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి కరెంట్ ఆఫీసులో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న గోగుల సూర్యచంద్ర,వైస్ ఎం.పి.పి.మడికి మైనర్ బాబు క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్. వనుము డేవిడ్ రాజు, డెలిగేట్ కె.నాగభూషణం,పి.సి.సి.మెంబర్స్ పల్లా బాబ్జి,గుల్లా రమేష్ బాబు,కె.జయబాబు, ట్రెజరర్ కె.డానీ,ఆల్టర్నేట్ డెలిగేట్ బి.నరసింహ,కప్పల షెడ్రక్,గుల్లా నాగరాజు,సండే స్కూల్ ఆర్గనైజర్ యం.స్టీఫెన్ కుమార్,సండే స్కూల్ టీచర్స్, పెద్దలు,యూత్,స్త్రీల సమాజం,యావత్ సంఘం పాల్గొన్నారు.



## ఘనంగా దత్తజయంతి మహోత్సవాలు

### ఆలయంలో అన్నదానం

**అన్నవరం (శంఖవరం) డిసెంబర్ 25 ప్రభాత వార్త**



అన్నవరం గ్రామంలో, సుబ్బరాయపురం,గోడే వారితోటలో వేంచేసియున్న శ్రీ గురు దత్తాత్రేయ స్వామివారి దేవాలయంలో బ్రహ్మశ్రీ వారణాసి సత్యనారాయణ మూర్తి ఆశీస్సులతో శ్రీ సత్యసాయి వైదిక సమాఖ్య తరపున మహేంద్రవాడ జగదీష్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మ విష్ణు మహేశ్వర త్రిమూర్త్యాత్మక స్వరూపుడు , భక్త వత్సలుడు , ఆది గురువు శ్రీ గురు దత్తాత్రేయ స్వామివారికి సోమవారం దత్త జయంతి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 7.00 గంటలకు విఘ్నేశ్వర పూజ , పుణ్యాహవాచనం , పురుషసూక్త విధానంగా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజ ,దత్తాత్రేయ స్వామివారి మూల మూర్తులకు పంచామృతాభిషేకం , బిల్వార్చన , పుష్పార్చన , నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, మధ్యాహ్నం దేవాలయం వద్ద నూతనంగా నిర్మించిన " అన్న ప్రసాద భవనం " వద్ద సుమారు 400 మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ప్రదోషకాలంలో సాయంత్రం 7 గంటలకు దత్తాత్రేయ స్వామివారికి ప్రదోషకాలార్చన , పుష్పార్చన, పంచహారతులు,నీరాజన మంత్ర పుష్పములు,పల్లకీ సేవ , పవళింపు సేవ మొదలగు పూజా కార్యక్రమములు భక్తులు గోత్రనామములతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దత్తుని ప్రసాదం స్వీకరించారు.

## విశ్వ మానవాళికి చూపిన దారి చూపిన కరుణామయుడు 'జీసస్'..

### వాడ వాడలా ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**అంబాజీపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త..**

శాంతి,కరుణ, ప్రేమ సందేశాలతో విశ్వమానవాళికి దారి చూపిన కరుణామయుడు జీసస్ అని పలువురు చర్చి పాస్టర్లు అన్నారు. క్రిస్మస్ వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట హడ్కోకాలనీలో ఉన్న కల్వరి క్రిస్టియన్ ప్రేయర్ హౌస్, చిల్డ్రన్ హెూమ్ లో ఏఐసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిషప్ జల్లి జార్జిపాపఫ్, జల్లి విక్టర్ కుమార్ ల ఆధ్వర్యంలో ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు వెలుగుకు గుర్తుగా కొవ్వొత్తులువెలిగించారు. చిన్నారులు ఆలపించిన క్రిస్మస్ గీతాలను పలువుర్ని ఆకట్టుకున్నాయి.ఇరుసుమండ సెయింట్ జోషఫ్,అంబాజీపేట శివారు పోతాయిలంకలో త్రియేకదేవుని మందిరం, నందంపూడి సీయోనో ప్రార్ధన మందిరం వద్ద, అంబాజీపేటక్రిస్టియన్ ప్రేయర్ హౌస్, చిల్డ్రన్ హెూమ్, సెయింట్ మేరీ పాఠశాల ఆవరణలో ఉన్నఆర్సీఎం చర్చి, మెస్సీయా వర్షిప్ సెంటర్, కముజువారిపేటలో ఉన్న పార్ధనా మందిరం,తదితర చర్చిలలో క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కార్యదర్శి చికిలే ధనరాజ్, మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ లాజర్, కార్యదర్శి బి.ఆర్. విలియమ్స్, మండల క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కుసుమరత్నం, కరుణాకర్, కె. విజయ్ కుమార్, యు.ప్రశాంత్ కుమార్,యేషయా,వై.విజయ్,ఎల్. షియోను రాజు, విశ్వాసకులు పాల్గొన్నారు.



# మందేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా రెవెన్యూ అధికారి సత్తిరాజు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 25 (ప్రభాతవార్త):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానంను జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిరాజు కుటుంబ సమేతంగా శ్రీ స్వామి వారిని దర్శించి అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి పూజలు స్వామి వారి దర్శనం అనంతరం ఆయనను సత్కరించి స్వామివారి చిత్రపటం శేష వస్త్రం, స్థల పురాణం, కుంకుమ ప్రసాదాన్ని అందజేసామని ఆలయ సహాయకమిషనర్,కార్యనిర్వహణాధికారి కె. విజయలక్ష్మి తెలిపారు.





# ఏకాదశరుద్రుల ప్రభల మహోత్సవానికి ప్రభుత్వం సహకారమందించాలి..

## మొసలపల్లిలో ఉత్సవ నిర్వాహక కమిటీ సమావేశం..

**అంబాజీపేట, డిసెంబర్ 25,ప్రభాతవార్త..**

ఏకాదశ రుద్రుల ప్రభల ఉత్సవంనకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఏర్పాట్లు చేసే విధంగా డాక్టర్బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేద్దామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు. మండలంలోని మొసలపల్లిలోవేంచేసియున్న భోగేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో 11 గ్రామాలకు చెందినప్రభల ఉత్సవ నిర్వహాకులు, గ్రామ పెద్దలు సోమవారం సమావేశమయ్యారు.ప్రతీ ఏటా కనుమ రోజున మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో నిర్వహించే ప్రభలఉత్సవాన్ని ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అందరంకలిసికట్టుగా విజయవంతం చేద్దామని గంగలకురు అగ్రహారం సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు,ఏఓబి.వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభల తీర్థానికి సంబంధించి 11గ్రామాలకు చెందిన నిర్వాహకులతో కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. తీర్థంలోఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ప్రభల కమిటీ నిర్వాహకులు చర్యలుతీసుకుని భక్తులకు సహకరించాలన్నారు. తీర్థంలో ఎటువంటి అల్లర్లు జరకుండాముందస్తు చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. తీర్థంలోసినీ,రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు,



పోస్టర్లు ఏర్పాటు చేయకూడదని తీర్మాణించారు.ఈ సమావేశంలో దంతులూరి శ్రీనివాసరాజు, చిలావర్జుల సూర్యారావు,సతీష్ రాజు, మోహనరాజు, కృష్ణంరాజు, శ్రీపాద వెంకటరమణ, అర్చకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

**మామిడికుదురు.డిసెంబరు25 ప్రభాతవార్త.**

ఏసుక్రీస్తు పుట్టినరోజు క్రిస్మస్ వేడుకలను మామిడికుదురు మండలం లోని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు.క్రీస్తు రాజు ఆలయాల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరుపుకున్నారు.మగటపల్లి లోని సియోను ప్రార్ధనా మందిరంలో క్రాస్ మిషన్ ఆధ్వర్యంలో పేదలు,వితంతువులు 100 మందికి ఫాదర్ ఉండ్రు మోహనరావు,ఉండ్రు మోజెస్ జేసుదాస్ లు వస్త్రాలను పంపిణీ చేశారు.మండల పరిధిలో తమ సంస్థ ద్వారా నడుపుతున్న ఐదు చర్చిల్లో మొత్తం 300 చీరలు పంచామని మోహనరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆట,పాట,ప్రసంగాలతో అలరించిన 150 మంది విద్యార్థులు, చిన్నారులకు బహుమతులు అందజేశారు.నగరం, మామిడికుదురు, మొగలికుదురు, పాశర్లపూడి,అప్పనపల్లి,పెదపట్నం లంక,బి.దొడ్డవరం,ఆదుర్రు చర్చిలు క్రిస్మస్ సందర్భంగా కోలాహలంగా మారాయి.వందలాది మంది క్రైస్తవ సోదరులు ప్రార్ధనలలో పాల్గొన్నారు.



# నేటి నుండి ఆడుదాం ఆంధ్ర ప్రారంభం..

## ఎంపిడిఓ ఎల్ యాదగిరేశ్వరరావు

**రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో 26 తేదీన రాజవొమ్మంగి మండల కేంద్రంతో బాటు అన్ని పంచాయితీ కేంద్రాల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా ప్రారంబోత్సవం జరుగుతుందని యం. పి. డి ఓ ఎల్ యాదగిరేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలో జరిగే పోటీల్లో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి తోబాటు మండల స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. పంచాయితీ స్థాయిలో సర్పంచులు, ఎంపీటీ సి, వార్డ్ మెంబర్లు పాల్గొంటారని ఎంపీడి ఓ వెల్లడించారు.



# దళితులపట్ల వైసీపీ కి చిన్నచూపు

**అమలాపురం,డిసెంబర్25,ప్రభాతవార్త**

బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజి వేమా,జిల్లా అధ్యక్షులు యాళ్ళ వెంకట రామ్ మోహన్ రావు (దొరబాబు),ఎస్సీ మొర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేట్రగడ్డ రాజశేఖర్ విచ్చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షుడు గుడిసె దేవానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీలపై దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని దళితులను ఈ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆరోపించారు.ఎస్సీ లకు సంబంధించి 29 పథకాలను ఈ వైసిపి ప్రభుత్వం ఎస్సీ కమిషన్లను విడగొట్టి వాటి చైర్మన్ లను నియమించి వారికి ఏ విధమైనటువంటి స్వయం ప్రతిపత్తి లేకుండాచేశారన్నారు.ఆ కమిషన్ లకు నిధులు మంజూరు చేయకుండా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను అమ్మ ఒడి తదితర నవరత్నాలకు మరలించి ఈ ముఖ్యమంత్రి రాష్ట్రంలో దళితులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొల్లమందల నిరంజన్,ఎస్సీ మోర్చా ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ కే సూర్యరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి పాము పురుషోత్తం, అసెంబ్లీ కన్వీనర్ బి ఎస్ మూర్తి, యువ మోర్చా ఆర్టిఐ సెల్ జిల్లా కన్వీనర్ అరిగెల తేజ వెంకటేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపరాల భాస్కర శాస్త్రి పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయి జన్మదిన వేడుకలు

**గోకవరం డిసెంబర్ 25 ప్రభాత వార్త**

గోకవరం, సోమవారం వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో బిజెపి మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి పుట్టినరోజు వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు దుస్తులను పంచిపెట్టి స్వీట్లు పంపిణీ చేశారు. మట్ట మంగరాజు మాట్లాడుతూ దేశ శ్రేయస్సు కోసం బ్రహ్మచారిగా ఉంటూ నీతి నిజాయితీలతో రాష్ట్ర ప్రధానమంత్రిగా ఎన్నో సేవలు అందించారని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, కాకినాడజిల్లా ఉపాధ్యక్షులు కామినేని జయశ్రీ, జగ్గంపేట అసెంబ్లీ కోకన్వీనర్ కోన వెంకట సురేష్, గోకవరం మండల అధ్యక్షులు సత్తి వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బత్తుల వెంకన్న బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఇనకోటి దొర, మండిగవెంకన్న దొర, పిల్ల సత్యనారాయణ, వీ సందీప్, రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు,



# నిర్మాణంలో ఉన్న ఆయుష్ హాస్పిటల్ ని ఓపి సేవలు అందిస్తున్న జిప్మెర్ ని పరిశీలించిన కేంద్ర మంత్రి మురుగన్

**యానం డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం విచ్చేసిన కేంద్ర సమాచార, ప్రసార, మత్స్య, పశుసంవర్ధక మంత్రి ఎల్ మురుగన్ సోమవారం మధ్యాహ్నం నుంచి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ నిధులు ద్వారా జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఉమ్మడిగా గోపాల్నగర్ లో రూ.12కోట్ల 82లక్షలతో చేపట్టిన ఆయుష్ ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భవనం పూర్తయినప్పటికీ ఆవరణలో పూర్తిస్థాయిలో పనులకు ఇంకా నిధులు కావాల్సివుందని మంజూరుచేయాల్సివుందని అధికారులు తెలిపారు. అనంతరం రూ.53కోట్లతో నిర్మాణం చేసిన జిప్మెర్ ఆసుపత్రిని ఆయన పరిశీలించి వైద్యులతో రోగులకు అందుతున్న సేవలు గూర్చి సమీక్షించారు. అంతకుముందు స్థానిక గోపాల్నగర్ నియోజకవర్గానికి సంబంధించి వివిధ అభివృద్ధి, సంక్షేమ అంశాలపై ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మాట్లాడారు. మెట్టకూరు హైస్కూల్లో సైతం ఉచితగ్యాస్ పంపిణీ, రమాభాయినగర్ లో బిజెపి కార్యకర్తలతో మాట్లాడారు. వాజ్పేయి రాజకీయదృఢసంకల్పం గలవారు... ప్రజల్లోంచి వచ్చిన మనిషిగా రాజకీయ దృడసంకల్పం కలిగిన మాజీ ప్రధాని అటల్బిహారీ వాజ్పేయి అని కేంద్రమంత్రి ఎల్ మురుగన్ పేర్కొన్నారు. వాజ్పేయి జన్మదినంను పురస్కరించుకుని స్థానిక చిన్నా సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మహిళాసాధికారిత,సమానత్వందృఢసంకల్పం కలిగిన మాజీ ప్రధాని అటల్బీహారీ వాజ్ పేయి అని కేంద్రమంత్రి ఎల్ మురుగన్ పేర్కొన్నారు. వాజ్పేయి జన్మదినంను పురస్కరించుకుని స్థానిక చిన్నా సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మహిళాసాధికారిత, సమానత్వం కోసం పాటుపడిన వాజ్ పేయి ముందుచూపునే విశ్వసించారన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ సెల్వం, రాజ్యసభ సభ్యుడు సెల్వగణపతి, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్, బిజెపి అధ్యక్షుడు కనకాల రాజు, సబ్బతి లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మాజీమంత్రి మెట్లకు ఘన నివాళులు.

**అమలాపురం,డిసెంబర్25,ప్రభాతవార్త**

మాజీ మంత్రి ,దివంగత మెట్ల సత్యనారాయణరావుకి పలువురు ఘనంగా నివాళు లర్పించారు.మెట్ల 8వ వర్ధంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆధ్వర్యంలో సోమవారం టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా నల్లవంతెన వద్దగల ఎన్టీఆర్, మెట్ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం మెట్ల స్మృతి వనం (ఘాట్) వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే తామర చెరువు, టాక్సీ స్టాండ్ వద్దగల విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దివంగత మెట్ల సత్యనారాయణ రావు మంత్రిగా విశేష సేవలు అందించి, కోనసీమ అభివృద్ధిలో చెరగని ముద్ర వేసారన్నారు.కోనసీమ జిల్లా ఏర్పాటుతో ఆయన కల సాకారమయిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం,మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు,అయితాబత్తుల ఆనందరావు,చిల్లా జగదీశ్వరి, జనసేన నాయకులు డిఎమ్మార్ శేఖర్,శెట్టిబత్తుల రాజబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ లుపెచ్చెట్టి విజయలక్ష్మి,చిక్కాల గణేష్, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను,అల్లాడి సోంబాబు, బొర్రా వెంకటేశ్వరరావు,దున్నాల దుర్గ,జంగా అబ్బాయి వెంకన్న, ఆశెట్టి ఆదిబాబు,నల్లా స్వామి, మాకిరెడ్డి పూర్ణిమ, నల్లా శ్రీధర్, నల్లా చిట్టిబాబు,వలవల శివరావు, కర్రి దత్తుడు,దెంతుకూరి సత్తిబాబు రాజు, టిడిపి కమిటీ ల అధ్యక్షులు మల్లుల పోలయ్య, అరిగెల నానాజీ, తిక్కిరెడ్డి నేతాజీ పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ పుట్టినరోజు వేడుకలు...

**కాకినాడ రూరల్,డిసెంబర్25,((ప్రభాతవార్త):**

రాజకీయ దురంధరుడు ,అజాతశత్రువు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ 99వ జన్మదిన వేడుకలు నార్త్ మండల అధ్యక్షుడు గౌతు చిన్న నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేటుకూరి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఆయన పరిపాలన సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ మహోన్నత వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పేయ్ అని, ఆయన ప్రధానిగా ఉండంగా ఎన్నో ఉన్నత సంస్కరణలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాలు ఉలిక్కిపడే విధంగా అను పరీక్షలు జరిపి భారతదేశానికి అనుబాంబు నందించిన మహోన్నత వ్యక్తి అటల్ జి అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో అటాక్ నుంచి కటక్ వరకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నాలుగు లైన్ల రోడ్లను వేసి అలాగే గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా గతుకుల పుంత రోడ్లను తారు రోడ్ల గా వేసి, రైతాంగానికి ప్రజలకు ఎన్నో గ్రామాలను అనుసంధానం చేసి అంత్యోదయ పేరుతో 35 కేజీల బియ్యం పేదలకు అందించిన అన్నపూర్ణ పథకం ద్వారా 10 కేజీలు బియ్యాన్ని వృద్ధులకు ఉచితంగా అందించిన ఘనత వాజ్పేయి కి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేధావి విభాగం కన్వీనర్ ముత్త నవీన్ కృష్ణ పార్లమెంటు కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కవి కొండల భీమ శేఖర్ జోనల్ ఇంచార్జ్ అనపర్తి వెంకటేష్ జిల్లా మీడియా ప్రతినిధి తుమ్మలపల్లి నాని, మండల ఉపాధ్యక్షులు మండల ఉపాధ్యక్షులు జగన్నాథం 117 బూత్ అధ్యక్షులు ఎం త్రినాథ్ కుమార్, డి వీరభద్రరాజు,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీడాస్ఫూర్తిని చాటేలా -ఆడుదాం ఆంధ్ర-కమీషనర్ నాగ నరసింహారావు ఏర్పాట్ల పరిశీలన

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**డిసెంబర్ 25 (ప్రభాతవార్త)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని క్రీడా స్ఫూర్తిని చాటేలా పటిష్టవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు చెప్పారు. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పండుగ ఏర్పాట్లను కమిషనర్ నాగ నరసింహారావు ఆయా అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం పరిశీలించారు.స్థానిక ఆనందభారతి గ్రౌండ్స్ ఈ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్,కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ కృతికా శుక్లా, కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి ప్రారంభిస్తారని కమిషనర్ చెప్పారు. ఐదు క్రీడాంశాలలో జరిగే ఈ ఆడుదాం ఆంధ్ర పోటీలకు కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో సుమారు 23 వేల మంది క్రీడాకారులు



రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారన్నారు. సచివాలయాల పరిధిలో జరిగే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని నియోజకవర్గ స్థాయికి ఆ తరువాత జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా పరికరాలతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా అందిస్తామన్నారు. రిజిస్ట్రేషన్లు చేయించుకున్న క్రీడాకారులు ఉత్సాహంగా పోటీలకు హాజరుకావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్య కుమారి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, ఏసిపి నాగశాస్త్రులు,మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉన్నారు.

# ప్రధాని మోడీతో శరవేగంగా దేశాభివృద్ధి కేంద్రమంత్రి మురుగన్

**యానాం డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం దేశాభివద్ధికి ప్రధాని నరేంద్రమోడీ గ్యారంటీగా ఉన్నారని ఆయన నేతృత్వంలో దేశాభివృద్ధి శరవేగంగా సాగుతుందని ఆవిధంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ అభివృద్ధిఫలాలు అందాన్నదే కేంద్రప్రభుత్వ లక్ష్యమని ఆవిధంగా చేసే కృషిలో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను చేపట్టినట్లు కేంద్ర సమాచార, ప్రసార, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్ టి పిపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అధ్యక్షతన నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయరంగాభివృద్ధిలో భాగంగా కిషాన్సమ్మాన్ యోజన ద్వారా రైతులకు ఆర్థికసహాయాన్ని అందిస్తుందని, ఉచితగ్యాస్పంపిణీ, ఆయుష్మాన్భారత్, జలజీవన్మిషన్, లబ్దిదారులకు సరాసరి నగదుబదిలీ. మత్స్యకారులకు సంబంధించిన పథకాలు తదితరమైనవి అట్టడుగున ఉన్న ప్రతి ఒక్కరికి చేరాలన్నదే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా వందేభారత్, విమానాశ్రయాల అభివృద్ధి. స్టార్టప్ కంపెనీల ఏర్పాటు, 2041 కల్లా పేదలు లేని దేశంగా సుంపన్నమైనదిగా మారాలనే మోడీ సంకల్పం తదితరమైనవి ప్రస్తావించారు. పుదుచ్చేరి శాసనసభ స్పీకర్ ఆర్ సెల్వం మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలు యానాం నియోజకవర్గంలో అమలుకు ఈ ప్రాంత అభివృద్ధికి పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. రాజ్యసభ సభ్యుడు సెల్వగణపతి మాట్లాడుతూ ప్రాంత అభివృద్ధికి పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. రాజ్యసభ సభ్యుడు సెల్వగణపతి మాట్లాడుతూ యానాం ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి




శ్రీనివాస్ అశోక్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అమలు చేయడానికి సహకరించాలని మంత్రి మురుగన్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ ,టీబి రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ,ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద వ్యాను, ద్విచక్ర వాహనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యానాం బిజెపి అధ్యక్షుడు కనకాల రాజు, పుదుచ్చేరి కలెక్టర్ వల్లవన్, పరిపాలనాధికారి మునిస్వామి, పుదుచ్చేరి పశుసంవర్ధశాఖ జెడి అన్బుకరసు, డిడి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం.

**సీతానగరం డిసెంబర్ 25 ప్రభాతవార్త.**

మండలంలో సింగవరం నాగరత్నం కాలనీలో అగ్నిప్రమాదం సంభవించింది. వంట గ్యాస్ నుంచీ మంటలు వ్యాపించడంతో దాసరి సత్యనారాయణ ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో వస్తువులు డబ్బు మంటల్లో పూర్తిగా కాలిపోయాయి. రెండు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. ఆస్తినష్టం సుమారుగా పదిలక్షలు ఉంటుందని అంచనావేయగా అగ్నిమాపక సిబ్బంది ఏ డి ఎఫ్ ఓ పి శ్రీనివాసరావు, గనేశ్వర్రావు, ఇబ్రహీం, రమేష్ లు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని జనసేన నాయకులు తోట పవన్ కుమార్, వైసీపీ నాయకులు పరామర్శించారు.



# సమాజానికి మార్గదర్శకులు కావాలి

## బ్రాహ్మణ సంక్షేమ వేదిక

**అమలాపురం,డిసెంబర్25,ప్రభాతవార్త**

బ్రాహ్మణులు చైతన్యవంతులై, సంఘటితంగా కృషిచేస్తూ రాజకీయం గా బలపడి సమాజ ప్రగతికి తోడ్పడాలని,సనాతన ధర్మం బోధించిన విలువలను పాటిస్తూ సమాజానికి మార్గదర్శకులు కావాలని బ్రాహ్మణ సంక్షేమ వేదిక పిలుపు నిచ్చింది. స్థానిక ఏ.యస్.ఎన్ కాలేజ్ ఆడిటోరియం లోజరిగిన సంక్షేమ వేదిక సమావేశంలో ఎస్.కే.బి.ఆర్ పి.జి కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ.అర్.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.ఇందులో

ముఖ్య అతిథులుగా బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం, ప్రముఖ న్యాయవాది కూచిమంచి మల్లపరాజు పాల్గొన్నారు. బ్రాహ్మణ యువత విద్యావంతులు గా అన్నిరంగాల్లో రాణించాలని, సమాజంలో అందరితో కలిసికట్టు గా మెలగాలని కోరారు.బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమ సంస్థ బ్రాహ్మణుల సంక్షేమానికి గత మూడేళ్లుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో చేస్తున్న కృషిని వివరించారు.దేశం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అప్పటి ప్రధానమంత్రిగా ఉన్న పి.వి.నర సింహా రావు నూతన ఆర్థిక విధానాలద్వారా దేశాన్ని గట్టెక్కించారని, ఆయన సేవలకు గుర్తింపుగా ఆయనకు ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



జి.యు.యస్.యస్.శాస్త్రి, ముఖ్య అతిధులను,సభాధ్యక్షులు ఇ.ఆర్.సుబ్రహ్మణ్యం,ఎ.యస్.ఎన్ కళాశాల ట్రెజరర్ ఏడిద కామేశ్వర నళిని కుమార్,ఏడిద సుబ్రహ్మణ్య శర్మ లను దుశ్శాలువాలతో సన్మానించారు.నళిని కుమార్, ఎం.వెంకట్రామయ్య తదితరులు ప్రసంగించారు.కూచిమంచి మల్లపరాజు బ్రాహ్మణ సంక్షేమ వేదిక కృషిని ప్రశంసించి 5 వేల రూపాయల విరాళం అంద జేసారు.

# యేసుక్రీస్తు చూపిన కరుణ శాంతి ప్రేమ మార్గాలలో నడుచుకోవాలి

### -క్రైస్తవ సోదరులందరకూ క్రిస్మస్ శుభాకాంక్షలు

### మాజీ మంత్రి తోట నరసింహం

**గండేపల్లి డిసెంబర్ 25 (ప్రభాతవార్త):**

ఇది సకల జనుల పండుగ అని యేసు ప్రభువు ఆశీస్సులు అందరి పై ఉండాలని మాజీ మంత్రి, మాజీ ఎంపీ తోట నరసింహం పేర్కొన్నారు.ఏసుక్రీస్తు మానవునిగా జన్మించి ప్రపంచ మానవాళి శాంతి సంతోషాల కోసం కరుణ, ప్రేమను అందరికి పంచారన్నారు.యేసుక్రీస్తు చూపిన సత్యమార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని అన్నారు.యేసుక్రీస్తు మానవాళికి చూపిన కరుణ, ప్రేమ, శాంతి మార్గాలు ప్రతి వ్యక్తికి నడుచుకోవాలని తెలిపారు.క్రీస్తు ప్రవచించిన విధంగా తోటివారికి సహాయ పడడంలోనే దైవత్వం ఉందని తెలిపారు. సమాజంలో ఆయన చూపిన కరుణ, జాలి, ప్రేమ మార్గాన్ని అందరు అనుసరించాలన్నారు. తోటి వారి పై గౌరవం దయ కల్గి ఉండాలని, ప్రతి క్రైస్తవుడు ఏసు చూపిన మార్గంలో పయనించి సమాజంలో మంచి వ్యక్తులుగా రాణించడమే కాకుండా తోటి మానవులను ప్రేమించాలని నరసింహం అన్నారు.గండేపల్లి మండలం యల్లమిల్లి,జెడ్.రాగంపేటలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు నరసింహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కేక్ కట్ చేసి, క్యాండిల్స్ వెలిగించి ప్రతీ ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఫాస్టర్స్ ఎమ్.చినరావులుప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నరసింహం ఆరోగ్యం మరింత కుదటపడి మరలా నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా, మంత్రి గా ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని ఏసుక్రీస్తు ను వేడుకుంటూ ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో తోట శ్రీ రాంజీ, అత్తులూరి సాయిబాబు,రామకుర్తి మూర్తి, పరిమి వెంకటేశ్వర రావు, సానిపిని తారకం, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో అండగా నిలిచిన బత్తుల





**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 25 (ప్రభాతవార్త):**

సీతానగరం మండలం సింగవరం గ్రామం దుర్గమ్మ కాలనీ లో నివాసముంటున్న దాసరి సత్యనారాయణ ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా అగ్నికి ఆహుతయింది.ఈ అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి రాజానగరం నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణకు అగ్ని ప్రమాద విషయం తెలిసిన వెంటనే ప్రమాద బాధితులను ఆదుకోవాలని, అండగా నిలవాలని వెనువెంటనే ఆయన అల్లుడు తోట పవన్ కుమార్ స్థానిక నాయకులతో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టు బట్టలు మాత్రమే మిగిలాయని బాధిత కుటుంబం వారి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారికి తక్షణ సహాయం క్రింద ఆర్థిక సహాయం నిత్యావసర సరుకులు, అందజేశారు.ఈ కార్యక్రమంలో సీతానగరం మండల జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం

### -పోతుల మోహనరావు

**జగ్గంపేట/గండేపల్లి డిసెంబర్ 25 (ప్రభాతవార్త):**

స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద అన్నా క్యాంటీన్ గండేపల్లి, జగ్గంపేట మండలాల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు,మారిశెట్టి భద్రం ప్రారంభించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నారు.ఈ సోమవారం గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామానికి చెందిన గండేపల్లి మండల తెలుగు రైతు ఉపాధ్యక్షులు అక్కిన సుదర్శన్ రావు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన భోజనాలను మోహనరావు, భద్రం పేదలకు వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాబోయే టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదల ఆకలి తీరుస్తామని పేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లు రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వానికి రేపు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మోహనరావు అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, చెవ్వూరి సుబ్బారావు,అక్కిన నాగేశ్వరరావు, అక్కిన ధర్మరాజు, అక్కిన శ్రీనివాసరావు, బోళ్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# శబరిమలై తరలివెళ్లిన ఎమ్మెల్సీ తోట....

### తిరిగి 29 న మండపేట రాక...

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

మండపేట నియోజకవర్గ వైసీపీ ఇన్ ఛార్జ్ ,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సోమవారం రాత్రి శబరిమలై తరలివెళ్లారు. ఆయన అయ్యప్పస్వామి మలధారణ చేసి 40 రోజులు పూర్తి అయింది.ఈ నేపథ్యంలో సోమవారం మండపేట అయ్యప్పస్వామి ఆలయం లో ఇరుముడులు కట్టించుకున్నారు. ఇక్కడ నుండి మధురపుడి విమానాశ్రయం వెళ్లారు.అక్కడి నుండి విమాన మార్గం లో శబరిమలై వెళ్లనున్నారు. అక్కడ స్వామి దర్శనం అనంతరం ఇరుముడులు సమర్పించి మండపేట ఈ నెల 29 ఉదయం చేరుకుంటారు. తోట త్రిమూర్తులు 15 వ పర్యాయం అయ్యప్పమాల ధరించారు. ఆలయ ప్రధాన తాంత్రీకులు సుబ్రహ్మణ్యం నంబూద్రి ఆలయ మండపంలో అయ్యప్ప స్వామికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నూతన వస్త్రంలో ఇరుముడులో కట్టవలసిన అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన పూజా సామాగ్రిని వేసి ఇరుముడిని కట్టి శిరస్సుపై ఉంచారు. అనంతరం ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకుని ఎమ్మెల్సీ త్రిమూర్తులు, మాజీ కౌన్సిలర్ సూరంపూడి సత్యప్రసాద్, సహచర స్వాములు శబరిమలై వెళ్లడానికి రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు. తమ పార్టీ నాయకుడు ఎమ్మెల్సీ త్రిమూర్తులు ఇరుముడులు కట్టించుకునే కార్యక్రమానికి మండపేట నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ అభిమాన నాయకుడిని సందర్శించి శబరిమల యాత్రకు సాగనంపారు. ఇరుముడుల సందర్భంగా జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ మీగడ శ్రీనివాసరావు పంచామృతాలను, కౌన్సిలర్ పోతంశెట్టి వరప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు మక్కా సుబ్రహ్మణ్యం స్వాములకు పార్టీ నాయకులు కార్యకర్తలకు(వడి) అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, జడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి భవాని రాంబాబు, కపిలేశ్వరపురం జడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, తోట పృధ్వీరాజ్, ఎమ్మెల్సీ త్రిమూర్తుల సతీమణి సూర్య కుమారి, కౌన్సిలర్ మెండు బాపిరాజు, గ్రంధి శ్రీనివాస్, నాయకులు మేకా శ్రీనివాస్, పలివెల సుధాకర్, ముక్కా సుబ్రహ్మణ్యం, ముక్కా దాలయ్య, యరమాటి వెంకన్నబాబు, సలాది వీరబాబు, వంగా శ్రీనివాస్,శాఖా సత్యనారాయణ, సాధనాల శివ, టేకిముడి శ్రీనివాస్, శీలమంతుల సత్యనారాయణ, టపా పుల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కోటి మట్టి శివలింగాల తయారీలో అస్సాం గౌహతి కామాక్యా దేవి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సూర్యప్రకాశానంద మహారాజ్ స్వామీజీ

**జగ్గంపేట/గండేపల్లి డిసెంబర్ 25 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవాలయాల వద్ద జ్యోతుల నెహ్రూ తలపెట్టిన కోటి మట్టి శివలింగాలతో మహాకుంభాభిషేకం కార్యక్రమంలో అస్సాం గౌహతి కామాక్యా దేవి అమ్మవారి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సూర్య ప్రకాశానంద మహారాజ్ స్వామీజీ ఆయన శిష్యుడు సాయి శర్మ మట్టి శివలింగాల తయారీలో పాల్గొని తన స్వహస్తాలతో మట్టి శివలింగాలు తయారు చేశారు. అనంతరం ఈ మహాత్ కార్యక్రమాన్ని తలపెట్టిన జ్యోతుల నెహ్రూ,మణి దంపతులను నెహ్రూ కోడలు లక్ష్మీదేవిని, మనవడు అనీష్ నెహ్రూకి ఆశీస్సులు అందించి ఈ మహాత్ కార్యం జ్యోతిర్లింగాలు అభిషేకంతో ఈ ప్రాంతం అంతా పునీతమవుతుందన్నారు.మట్టి శివలింగాల తయారీకి వేలమంది భక్తులు వచ్చి మట్టి శివలింగాల తయారీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, కుంచే తాతాజీ, రేఖ బుల్లి రాజు, గుండా శివప్రసాద్, మండపాక అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు.





Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



శ్రీకాళహస్తీశ్వరాలయంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు

# భక్తులతో కిటకిటలాడి శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది.దీంతో భక్తులు దర్శనానికి తిప్పలు పడ్డారు. పార్కింగ్‌కు వాహనదారులు పడిగాపులు పడ్డారు.క్యూలైన్లలో పర్యవేక్షణ లేక తోపులాట తొక్కిసలాట చోటు చేసుకుంది.క్యూలైన్లలో చంటి బిడ్డలు, వృద్దులు గంటల తరబడి నిరీక్షించటంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జనసముద్రంగా ఉందని తెలిసినా ఆలయ ఇఓ అందుబాటులో లేకపోవటంతో అందుబాటులో ఉన్న సిబ్బంది విఐపిల సేవలకే సరిపోయారు. ఉదయం నుంచి ఆలయ కంచుగడప వద్ద చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షిస్తూ కాపలాకాసారు.కానీ ప్రయోజనం లేదు. ఎందుకు ఇలా జరుగుతుందో పాలకులు పర్యవేక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఆలయానికి రెగ్యూలర్ ఇఓ లేకపోతే రద్దీ రోజుల్లో ఏదైనా జరిగితే పరిస్థితి ఏమిటన్నది సమీక్షించుకోవాలి. మూడు రోజుల వరుస సెలవులతో తండోపతండాలుగా భక్తులు కదలి వచ్చారు. ఉదయం అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.సోమవారం ఓ వైపు మృత్యుంజయునికి అభిషేకాలు,మరో వైపు స్వామి అమ్మవార్ల కళ్యాణం కార్యక్రమాలతో ఆలయంలో సందడి చోటు చేసుకుంది.రోజురోజుకు స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణానికి ప్రాధాన్యతపెరుగుతుంది .గతంలో ఆలయమే నిత్యకళ్యాణం నిర్వహించేది. కానీ నేడుదానిని కూడా ఆర్జితసేవగా మార్చారు. దాంతో వచ్చిన భక్తులు అభిషేకాలకు అవకాశం లేకుంటే కళ్యాణోత్సవానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

# అద్భుతం శ్రీవిద్య శ్రీపతి భరత నాట్యం

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతం,అనితర సాధ్యం,అద్భుతం అన్న రీతిలో శ్రీవిద్య శ్రీపతి భారత నాట్య ప్రదర్శన జరిగింది. విజయవాడ సమీప ఎన్టీఆర్ జిల్లా నందిగామలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో స్దానం సాధించిన ముక్కోటి మహామండపంలో ఈ ప్రదర్శన జరిగింది.ఆదిభట్ల నారాయణదాస్ వేదికు(కొరాయిపందిరి) ఉత్సవాల్లో పాల్గొన్నారు. 130ఏళ్ళకుపైగా ఇక్కడ శ్రీచెన్నకేశవస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ముక్కోటి ఉత్సవాలకు ఏర్పాటు చేసిన వేదికపై శ్రీవిద్యశ్రీపతి ప్రదర్శన జరిగింది,అత్యంత అపూర్వమైన రీతిలో శంభో శివ శంబో నృత్యంతో సహా లబ్ధిప్రతిష్టులు చేసిన అనేక నాట్య అంశాలను ఆమె ప్రదర్శించి రసజ్ఞుల హృదయాలని ఆకట్టుకుంది, అరితేరిన నటిమణులు మాదిరిగా ఆమె నాట్య విన్యాసాలు సాగాయి.పద్మశ్రీ శోభానాయుడు, సరళ వంటి నాట్య మయూరిలు ప్రదర్శించిన ఈ వేదికపై శ్రీ విద్య నాట్య మయూరంగా అందించిన ప్రదర్శనలు మరువలేనివి.విద్యా శ్రీపతి దూరదర్శన్‌లో బి' గ్రేడ్ నాట్యకారిణి,పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ శిష్యురాలు.అద్భుత ప్రదర్శన చేసిన నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.ఈ వేదికపై నేటి నుంచి దుర్భాకుల రఘునాధశర్మ అవధాని,వసుమర్తి సాయిచరణ్, శుక్ల యజుర్వేదం,దర్భాకుల కుమార శర్మ అవధానిచే కృష్ణ యజుర్వేద పారాయణం, అసుతోష్ శర్మ సామవేద పారాయణం, మాదిరాజు శ్రీనివాస రాజేష్‌కుమార్ ఆధ్వరణ వేదపారాయణం కార్యక్రమాలు జరుగుతాయి.



# నేడు కలశజ్యోతి ఉత్సవం

## తరలి రానున్న అశేషభక్తజనం, ఏర్పాట్లు పూర్తి



విరాళమందిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** దుర్గమ్మను భక్తులు కలశజ్యోతులతో నేడు ఆరాధిస్తారు. సోమవారం మార్గశిర పున్నమి సందర్భంగా సత్యనారాయణపురం జగద్గురు శ్రీ శృంగేరి పీఠ పరిపాలిత శివరామకృష్ణక్షేత్రం (రామకోటి) నుండి సాయంత్రం 6 గంటలకు ఊరేగింపుగా బయలుదేరి భక్తులు జ్యోతులతో దుర్గమ్మ ఆలయానికి చేరుకుంటారు. ముందుగా శివరామకృష్ణ క్షేత్రంలో శ్రీ గంగాభవానీ సమేత దుర్గామల్లేశ్వరు లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడినుండి ఊరేగింపు బయల్దేరి నగరవీధులగుండా శ్రీ స్వామి అమ్మవార్లను దుర్గమ్మఆలయానికి పల్లకీలో భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకొస్తారు. శ్రీ స్వామి అమ్మవార్ల వెంట తరలివచ్చే భక్తజనంతో పాటు గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, భూత, ప్రేత, పిశాచ వేషధారణలతో పాటు కోలాహలంగా నగరవీధులు అపరకైలాసంలా పరిఢవిల్లుతాయి. ఈ సందర్భంగా కలశజ్యోతుల ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష విరాళంగా డి నాగమణి, ర్యాన్ లు సోమవారం అధికారులకు అందజేశారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన వేమిరెడ్డి తిరుమల్‌రెడ్డితో పాటు వారి కుటుంబసభ్యులు రు.1,01,116లను విరాళంగా అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటుచేసిన అధికారులుఅనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం,మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మ ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. నిత్యపూజలైన ఖడ్గమాలార్చన,లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీ హోమం,శాంతికళ్యాణం, ఇతరసేవలు అన్ని యాధావిధిగా అర్చకస్వాములు నిర్వహించారు. ఇఓ భక్తులకు ఇబ్బందులుకలుగకుండాచర్యలు తీసుకున్నారు.



దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చిన అశేష భక్తజనం

# కాకాని వెంకటరత్నంకు ఎపిసిసి నివాళి

**విజయవాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** కాకాని వెంకటరత్నంకు ఏపిసిసి ఘన నివాళులర్పించింది. విజయవాడ ఆంధ్రరత్న భవనంలో సోమవారం కాకాని వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకాని వెంకటరత్నం కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నేత అని ఏపిసిసి చీఫ్ రుద్రరాజు అన్నారు. అనంతరం క్రిస్‌మస్ సందర్భంగా కేకును కట్‌చేశారు. సోనియాగాంధి తరపున ఏపి కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, ఉపాధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, సిటి అధ్యక్షుడు గుర్నాథం, లీగల్‌సెల్ అధ్యక్షుడు కుషిదా, పఠాన్‌ఖాజా, సంజీవరెడ్డి, ధనేకుల మురళి, తదితర నేతలు పాల్గొన్నారు.



# నేను వైఎస్సార్సీ నుంచి గెలవకపోవటమే మంచిదైంది..

## సీనియర్ నేత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు

**అమరావతి, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ రాజకీయ నేత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు వ్యాఖ్యలు సోమవారం ఎపి రాజ కీయాల్లో సంచలనం రేపాయి. వివరాలిలా ఉన్నాయి. పర్చూరులో వైకాపా నుంచి తాను పోటీ చేసి గెలవకపోవటమే మంచి జరిగిందని సీనియర్ నేత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. తాను గెలిచిఉంటే,, రోడ్ల



నిర్మాణం చేపట్టలేదని, తనను ప్రజలు నిలదీశేవారని అన్నారు. తాజాగా ఆయన కారంచేడులో స్థానిక ప్రజలతో మాట్లాడారు. రాష్ట్రంలో వైకాపా పాలనలో కారంచేడులో ఏ రోడ్డుకూడా మరమ్మతులకు నోచుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే కనుక ఈ రహదారులపై ఇంత స్వేచ్ఛగా తిరిగేవాడిని కాదన్నారు.. దేవుడి దయతో పర్చూరులో తాను ఓటమి పాలవటం మంచిదైందన్నారు. నా కుమారుడిని ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తామని చెప్పారని అన్నారు. జగన్ పెట్టిన నిబంధనలకు తలొగ్గలేక తాను తిరస్కరించానని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే రాజకీయాలంటే పరస్పర విమర్శలు, ఒకరికొకరు తిట్టుకోవటం జరుగుతోందని వ్యాఖ్యానించారు. అంతేకానీ ప్రజలకు ఒరిగింది ఏమీలేదని డాక్టర్ దగ్గుబాటి చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి.

# మడకశిర తహాశీల్దార్ సస్పెన్షన్‌పై సిఎస్‌కు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** మడకశిర తహాశీల్దార్ ముర్షావలి సస్పెషన్‌పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం మడకశిర తహాశీల్దార్ ముర్షావలి, అవినీతి అంశంపై మాట్లాడినందుకు సస్పెండ్ చేశారన్నారు. ఏ కారణంతో అయినా లంచం తీసుకోవటం సమర్ధనీయం కాదని, అయితే ముర్షావలి లేవనెత్తిన సమస్యపైన ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో ముర్షావలి వివరించారని తెలిపారు. వ్యవస్థలు ఎంత నిర్వీర్యం అయ్యాయో తద్వారా తెలుస్తోందన్నారు. వీడియో ద్వారా ముర్షావలి వెల్లడించిన సమస్య పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెట్టకుండా సస్పెండ్ చేయటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ చర్యల చూస్తుంటే వ్యాధికి కాకుండా వ్యాధి లక్షణాలకు చికిత్స చేస్తున్నట్టు ఉందని పేర్కొన్నారు. ముర్షావలి సస్పెషన్ ఆర్డర్‌ను ఉపసంహారించుకుని సమస్యకు మూలంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలన్నారు. ముర్షావలి ప్రకటన ద్వారా పరిస్థితుల గురించి తెలుసుకుని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగుచర్యలు చేపట్టాలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# రాజనీతి, దేశం పట్ల ప్రేమలో వాజ్‌పేయిది ఉన్నతమైన స్థానం: చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు.వాజ్‌పేయి తో తనఅనుబంధాన్ని ఆయన జయంతి సందర్భంగా గుర్తుచేసుకుంటూ ట్వీట్ చేశారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కీర్తించే వ్యక్తిత్వం ఉన్న నేత వాజ్‌పేయి అనిపేర్కొన్నారు. వాజ్‌పేయితో గడిపిన ప్రతి క్షణం నేను నేర్చుకోవటానికి లభించిన గొప్ప అవకాశం అన్నారు.రాజనీతి, దేశం పట్ల ప్రేమలో వాజ్‌పేయి ఉన్నతమైన స్థానం పొందారని చంద్రబాబు పేర్కొన్నారు.

# దేశంలో 63 కొవిడ్ జెఎన్-1 కేసులు

## గోవాలో అత్యధికంగా 34 కేసులు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 25:** దేశంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకు 628 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య 4,054కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆదివారం కేరళకు చెందిన ఓ వ్యక్తి మరణించగా, మొత్తం మరణాల సంఖ్య 5,33,334కు చేరింది. ఇప్పటి వరకు కరోనా బారిన పడిన వారి సంఖ్య 4,50,09,248కు పెరిగిందని తెలిపింది. కేరళలో ఒక్క రోజులో 128 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో యాక్టీవ్ కేసుల సంఖ్య 3,128కు చేరింది. తాజా మరణంతో కలిపి ఇప్పటి వరకు రాష్ట్రంలో 72,064 మంది చనిపోయినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది.

మరోవైపు కోవిడ్ సబ్‌వేరియంట్ జెఎన్1 కేసులు ఆదివారం నాటికి 63కు చేరుకున్నాయి. ఇందులో గోవాలో అత్యధికంగా 34 కేసులు,మహారాష్ట్రలో 9,కర్ణాటకలో 8, కేరళలో 6,తమిళనాడులో రెండు, తెలంగాణలో రెండు చొప్పున నమోదయ్యాయి. మహారాష్ట్రలో కొత్తగా 50 కోవిడ్ కేసులు రాగా, అందులో కోవిడ్ సబ్‌వేరియంట్ జెఎన్.1 కేసులు 9 వెలుగు చూసినట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది. తాజాగా నమోదైన 9 జెఎన్.1 రకం కేసులతో కలుపుకుంటే కొత్త ఉపరకం కేసుల సంఖ్య 10కి చేరినట్లు వివరించింది. కొత్త వేరియంట్‌లో సోకిన వారిలో ఠాణేలో ఐదుగురు,పుణె నగరంలో ఇద్దరు కాగా, పుణె జిల్లాలో ఒకరు, అకోలా సిటీలో ఒకరిలో జెన్.1 వేరియంట్ గుర్తించినట్లు తెలిపింది. అయితే, జెఎన్.1 వేరియంట్ సోకిన అందరూ కోలుకుంటున్నట్లు చెప్పింది. తాజా కేసులతో కలిపి రాష్ట్రంలో మూడేళ్ల క్రితం నుంచి ఇప్పటి వరకు నమోదైన కోవిడ్ కేసుల సంఖ్య 81,72,135కు చేరింది. జెఎన్.1కేసులపెరుగుదలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు నీతి అయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ చెప్పారు. ఇప్పటికే రాష్ట్రాలను అప్రమత్తం చేశామని, పరీక్షలను పెంచామని తెలిపారు. దేశంలోమ కేసులుమ పెరిగినప్పటికీమ,అందులో 92శాతం మంది రోగులు ఇంట్లోనే చికిత్స పొందుతున్నట్లు వివరించారు. ఆసుపత్రిలో చేరేవారి సంఖ్యలోమ పెరుగుదల లేదని, చేరిన వారంతా ఇతర ఆరోగ్యమ సమస్యలతో వచ్చిన వారేనని చెప్పారు.

# తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలు వాయిదా?

## ఇంకా ఎలాంటి ఏర్పాట్లు చేయని టిఎస్‌పిఎస్‌సి

## గందరగోళంలో అభ్యర్థులు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణలో ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 6, 7 తేదీల్లో జరగాల్సిన గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడినట్లు సమాచారం. ఇప్పటికే రెండుసార్లు ఈ పరీక్ష వాయిదా పడింది. ఇప్పటి వరకు గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. దీనికి తోడు తెలంగాణ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసే దిశగా పలు చర్యలు చేపట్టిన నేపథ్యంలో...చైర్మన్ సహా పలువురు సభ్యులు రాజీనామా చేశారు.

రాజీనామా చేసిన సభ్యుల స్థానంలో ఇంకా ఎవరినీ నియ మించలేదు. కాగా, తెలంగాణలో గ్రూప్ 2 కేటగిరీలోని 783 పోస్టులకు 5 లక్షల 50 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అయితే, గ్రూప్ 2 పరీక్ష నిర్వహించే తేదీని రీ షెడ్యూల్ చేస్తారా లేక కొత్త పోస్టులను కూడా చేర్చి రీవైజ్డ్ నోటిఫికేషన్ ఇస్తారా అనే అంశంపై తెలంగాణ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. మరోవైపు, గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు సంబంధించి ముందుగా ప్రకటించిన తేదీకి కేవలం 10 రోజులు మాత్రమే సమయం ఉండటంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. గతంలోనూ ఈ పరీక్ష రెండుసార్లు వాయిదా పడింది. దీంతో ఇంకా ఎన్నిసార్లు ఈ పరీక్షను వాయిదా వేస్తారంటూ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పరీక్ష తేదీ దగ్గర పడుతుండటంతో ఎంతో కష్టపడి ప్రిపేర్ అయిందంతా వృధానేనా అని ప్రశ్నిస్తున్నారు.

# తెలంగాణలో మరింత పెరిగిన చలి తీవ్రత

## పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో చలి తీవ్రత మరింత పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. మూడు రోజుల పాటు వాతావరణ కేంద్రం రాష్ట్రంలోని 28 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈశాన్యం, ఉత్తర దిశల నుండి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉంటోంది. దీనికి తోడు భారీగా మంచు కురుస్తుండటంతో చలి తీవ్రంగా ఉంటోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలోన ఉదయం 11 అయితేనే కాని బయటకు రాలేని పరిస్థితి ఉత్పన్నమైంది. రాష్ట్రంలోని కోహిర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోవడం పట్ల ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. జంట నగరాల్లో అత్యల్పంగా 15 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రెండు మూడు రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 11 డిగ్రీలకు తగ్గే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# ప్రపంచ శాంతి సదస్సుకు రావాలని ఆహ్వానం

## సిఎం రేవంత్‌తో కెఎ పాల్ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ శాంతి సదస్సుకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ కోరారు. సోమవారం సిఎం రేవంత్‌రెడ్డి నివాసరంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి సదస్సు నిర్వహనకు కావాల్సిన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని కేఏపాల్ తెలిపారు. సదస్సుకు కేంద్ర హోమంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులను సైతం ఆహ్వానించినట్లు వివరించారు. పలు దేశాల నుంచి వేల మంది ప్రతినిధులు ఈ సందస్సుకు హాజరు కానున్నట్లు కేఏ పాల్ వెల్లడించారు.

# టిఎస్ ఆర్టీసి బస్సుల్లో పురుషులకు రిజర్వ్‌డ్ సీట్లు?

## కర్ణాటక తరహాలో అమలుకు యోచన

## ప్రతి 55 సీట్లలో 20 సీట్లు రిజర్వ్‌పై కసరత్తు

## డిపో మేనేజర్ల అభిప్రాయాలు సేకరిస్తున్న ఉన్నతాధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ప్రయాణం పథకం టీఎస్‌ఆర్టీసీకి చుక్కలు చూపిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. దీంతో ఈ పథకం ప్రారంభం నుంచే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో భారీ సంఖ్యలో ప్రయాణించడం ప్రారంభించారు. నానాటికీ పెరుగుతున్న మహిళల ఉచిత ప్రయాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతున్నప్పటికీ ఆ మేరకు టీఎస్‌ఆర్టీసీపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో ఒకప్పుడు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రిజర్వ్ చేసిన మాదిరిగానే కొన్ని సీట్లను పురుషులకు కేటాయించే ఆలోచనలో ఆర్టీసీ యాజమాన్యం ఉన్నట్లు సమాచారం. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాలతో పెరుగుతున్న రద్దీతో పురుషులు బస్సెక్కే పరిస్థితి ఉండటం లేదు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ రోజూ ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం కార్లు, జీపులు, ఆటోలు వంటి ప్రైవేటు రవాణా వ్యవస్థపై ఆధారపడే మహిళలు ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. దీంతో పురుషులకు సీట్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. కొన్ని చోట్ల టిక్కెట్ తీసుకుని ప్రయాణిస్తున్నప్పటికీ తమ సీట్లను సైతం మహిళలే ఆక్రమిస్తుండటంపై పురుషులు కండక్టర్లతో వాగ్వాదానికి దిగుతున్నారు. మరికొన్ని చోట్ల పురుష, మహిళా ప్రయాణికుల మధ్య వాగ్యుద్ధాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. దీంతో మహిళల తరహాలోనే పురుషులకు సీట్లు రిజర్వ్ చేస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని ఆర్టీసీ అధికారులు పరిశీలిస్తు న్నారు. ఇందుకోసం ప్రతీ బస్సులో మొత్తం 55 సీట్లలో కనీసం 20 సీట్లు రిజర్వ్ చేసే సాధ్యాసాధ్యాలపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని డిపోల నుంచి అధికారులు సమాచారం కోరారు. ముఖ్యంగా డిపో మేనేజర్ల అభిప్రాయాలను సంస్థ ఉన్నతాధికారులు సేకరిస్తున్నారు. ఈ సమాచారం అంతా వచ్చాక పురుషులకు సీట్లు రిజర్వ్ చేసే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. మరోవైపు, ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు ప్రత్యేకంగా సీట్లు కేటాయిస్తే వ్యతిరేకత వస్తుందా అనే అంశంపై సైతం ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా, తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలుకు ముందు టీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇదే తరహా పథకం అమలులో ఉన్న కర్నాటకలోనూ అధ్యయనం చేసి వచ్చారు. కర్నాటక రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్టీసీని నాలుగు విభాగాలుగా విభజించారు. అక్కడ కొన్ని చోట్ల ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు ప్రత్యేకంగా సీట్లు రిజర్వ్ చేయడంతో పాటు మరికొన్ని చోట్ల పురుషుల కోసం ప్రత్యేక బస్సులను నడుపుతున్న అంశాలనూ పరిశీలించారు. దీంతో సమస్య మరింత తీవ్రతరం కాకముందే ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో టీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులు ఉన్నట్లు సమాచారం.

# రాష్ట్రస్థాయి 6వ మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీల్లో

# విజయఢంకా మోగించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు

## 93 పతకాలు కొల్లగొట్టిన క్రీడాకారులు

## 64 స్వర్ణపతకాలు, 21 రజిత పతకాలు, 8 కాంశ్య పతకాలు

## ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్ కైవశం



కర్నూల్‌లో జరిగిన 6వ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో విజయదుంధుభి మొగించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్ల జట్టు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** కర్నూల్‌లో జరిగిన ఏపి స్టేట్ 6వ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట క్రీడాకారులు నాలుగు కేటగిరుల్లో 93 పతకాలు కొల్లగొట్టి విజయ దుందుభి మ్రోగించారు. కర్నూల్ నగరంలోని డిఎస్‌ఏ స్విమ్మింగ్‌పూల్‌లో ఆదివారం రాష్ట్రస్థాయి ఈతల పోటీల్లో మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన ఈటోర్నమెంట్స్‌ను కర్నూల్ నగర మేయర్ బివై రామయ్య, రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ ప్రారంభించారు. ఈపోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్, కృష్ణాస్విమ్మర్స్ అసోసియేషన్స్ స్విమ్మర్లు 14 మంది మహిళలు, 18 మంది పురుషులు మొత్తం 31 మంది పాల్గొన్నారు. పోటీలు, ఫలితాల వివరాలను సోమవారం స్విమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్‌ఏ) వ్యవస్థాపకులు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, కార్యదర్శి కలాలి రమేష్, టీమ్ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ విలేకరులకు వివరించారు. మొత్తం 93 పతకాలు కొల్లగొట్టి క్రీడాకారులు విజయదుందుభి మ్రోగించారు. వీటిలో 64 స్వర్ణపతకాలు, 21 రజిత పతకాలు, 8 కాంశ్య పతకాలు సాధించారు. ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్‌ను సైతం కైవశం చేసుకున్నారు.

**విజేతలు వీరే:** ఫ్రీ స్టైల్, బ్యాక్‌స్ట్రోక్, బటర్ ఫ్లై, బ్రెస్ట్‌స్ట్రోక్ విభాగాల్లో 400, 200, 100, 50 మీటర్లు, ఐఎమ్ వయసుల వారీ కేటిగిరుల్లో వీరు తలబడ్డారు. గంజి మోహన్‌బాబు (75+) 3 బంగారు పతకాలు, 1 రజితం పతకం, దిడ్డి పాండురంగారావు (65+) 4 బంగారు, కస్తాల ఏసుమణి (60+) 4బంగారు,భోగిరెడ్డి వనగాగ లక్ష్మి (55+) 4 బంగారు, యన్నాకుల రాంబాబు (55+) 1 బంగారు, 1 రజితం, 1 కాంశ్యం, యన్నాకుల ఉషారాణి (50+) 1 బంగారం, 1 రజితం, 1 కాంశ్యం, ఏనుగుల సీతారావమ్మ (50+) 3 బంగారం, 1 రజితం, యలగందుల భవానీ (50+) 1 రజితం, 1 కాంశ్యం, పరిణం రమాదేవి (45+) 3 బంగారం, 1 రజితం, కలాలి నరేష్ (35+) 1 బంగారం, 2 రజితాలు, కలాలి అరుణకుమారి (35+) 3బంగారం, 1 రజితం, కూరపాటి సరితాదేవి (40+) 2 బంగారం, 2 రజితం, రాయూడి నీహారిక (25+) 4 బంగారం, దాసరి లక్ష్మిదుర్గ (30+) 4 బంగారం, కాలూరి వెంకటనారాయణరెడ్డి (25+) 3 బంగారం, 1రజితం, దగ్గుపాటి అశోక్ (30+)3 బంగారం, 1రజితం, యంద్రాతి రామారావు (35+) 2 బంగారం, 1 రజితం, 1 కాంశ్యం, సురేంద్రనాథ్ (20+) 1 కాంశ్యం, చింతపల్లి వీరయ్య, ఇసాక్ (35+) 2 రజితం, 2 కాంశ్యం, పర్చా లక్ష్మణరావు (55+) 1 పసిడి, 1 రజితం, తుమ్మడపు తిరుపతిరావు (20+) 2 బంగారం, 2 రజితం, తుమ్మడపు నాగమణి (40+) 3 బంగారం, 1 రజితం, పర్చా అనంతలక్ష్మి (50+) 1 బంగారం, 1 రజితం, గోపనబోయిన శ్రీనివాసరావు (35+) 4 బంగారం, ముచ్చు నాగేశ్వరరావు (35+)2 బంగారం, ఎం వెంకటేశ్వరరావు (20+) 4 బంగారం పతకాలు సాధించారు. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, టీమ్ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ ఆధ్వర్యంలో స్విమ్మర్లు ఈపతకాల పంట పండించారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను సహకారంతో రాంకో సిమెంట్స్ యాజమాన్య ఆర్థిక వితరణతో పోటీలకు వెళ్ళినట్లు వారు తెలిపారు. కాగా విజేతలైన స్విమ్మర్లను ప్రభుత్వవిప్ ఉదయభాను, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీ కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కృష్ణాస్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, విజిలెన్స్ డిఎస్‌పి మోటపోతుల కిషోర్‌బాబు, కర్నూల్ టోర్నమెంట్స్ నిర్వాహక ప్రతినిధి జె లక్ష్మీనారాయణరెడ్డి, డ్రీమర్స్ స్విమ్మర్స్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, కృష్ణా స్విమ్మర్స్ అధ్యక్షులు పి పాండురంగారావు, స్విమ్మర్లు డాక్టర్ సామినేని దీపక్‌కుమార్, కుర్ర శ్రీనివాసరావు, చిట్యాల మోహన్‌రావు, అప్పన అయ్యప్ప, కృష్ణా స్విమ్మర్స్ పూర్వ అధ్యక్షులు జూటూరి అప్పారావు, రాటకొండ శ్రీనివాసరావు, గోగిశెట్టి మహేష్, చెరుకూరి రమేష్, సీనియర్ స్విమ్మర్ కొల్లి మార్షల్ స్టాలిన్, యలదండి శ్రీనివాసరావు, అల్లి శ్రీనివాసరావు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మధిర, వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, ఆయా సంఘాల ప్రతినిధులు తమ అభినందనలు తెలియజేశారు.

# దేశంలో సుపరిపాలనకు ఆద్యుడు వాజ్‌పేయి

## ● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** దేశంలో సుపరిపాలనకు ఆధ్యుడు భారతరత్న అటల్ బిహారి వాజపేయి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, సరికొత్త నిర్వచనాన్ని చెప్పారన్నారు. ప్రధానిమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం కూడా అటల్ బిహారి వాజ్‌పేయి చూపిన మార్గంలో, సేవ, సుపరి పాలన, పేదల సంక్షేమ బాటలో నడుస్తుందన్నారు. 1999లో వాజపేయి



సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ తదితరులు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఒకన ప్రకటన విడుదల చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి జయంతిని సందర్భంగా డిసెంబరు 25న దేశవ్యాప్తంగా సుపరిపాలన దినోత్సవాన్ని జరుపుకుం టున్నామన్నారు. అంతోద్య నినాదంతో భారతదేశంలో సుపరిపాలనకు నేతృత్వంలోనప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత టెలికాం రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చిందన్నారు. మోడి ప్రభుత్వం ప్రతి గ్రామానికి అప్టికల్ ఫైబర్ సేవలను అందించే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. రెండు లక్షలకుపైగా గ్రామపంచాయతీలను బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్‌తో అనుసంధానం చేసిందన్నారు. వాజపేయి టెలికమ్యునికేషన్ విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రధాని మోడి ఆర్థిక వ్యవస్థలో సాంకేతికతను తీసుకుని వచ్చి జన్‌ధన్ ఆధార్ మొబైల్(జెఎఎం)ని అమలు చేశారని, ఈ జామ్ ద్వారా దేశ ఆర్థిక సేవల రంగంలో చారిత్రాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు.

వాజపేయి సర్వశిక్ష అభియాన్ స్ఫూర్తితో మోడి ప్రభుత్వం కనీసం పది లక్షల మంది విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సాహిస్తూ సైంటిస్టులుగా తీర్చిదిద్దేందుకు 10వేల అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను దేశ వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేశారన్నారు. డిసెంబరు 2000లో వాజపేయి ప్రభుత్వం పేద కుటుంబాల కోసం అంత్యోదయ అన్నయోజనను ప్రవేశపెట్టిందన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ మోడి ప్రభుత్వం వన్ నేషన్ వన్ రేషన్ కార్డును తీసుకుని వచ్చిందన్నారు. వాజపేయి భారతీయ భాషలను ప్రోత్సాహించేవారు, నరేంద్రమోడి కూడా నూతన జాతీయ విద్యావిధానం ద్వారా ప్రాంతీయ భాషల్లో విద్యాబోధనను ప్రోత్సహించాలని నిర్ణయించారన్నారు.

### బిజెపి కార్యాలయంలో వాజపేయి జయంతి వేడుకలు

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి జయంతి వేడుకలను నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వాజపేయి జయంతితో పాటు సుపరిపాలన దినోత్సవం కూడా దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. తన జీవితంతలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా, ఉన్నత విలువలు కలిగినటువంటి వ్యక్తిగా, నిజాయితీతో పాలన అందించిన గొప్ప నాయకుడు అన్నారు. 1977లో భారత రాజకీయాల్లో గొప్ప నాయకుడిగా సేవలు అందించి చరిత్రలో నిలిచారన్నారు.

ఒక్క సీటు తేడాతో ప్రభుత్వాన్ని కోల్పోవాల్సి వచ్చినా నిజాయతీగా వ్యవహరించిన గొప్ప నాయకుడు వాజపేయి అన్నారు. తోకజాడించిన పాకిస్తాన్‌పై కార్గిల్ విజయం సాధించడంతో పాటు రాజస్థాన్‌లో పోఖ్రాన్ అణుపరీక్షలతో ప్రపంచానికి భారత శక్తి సామర్థాలు దాటారన్నారు. పేద ప్రజల హౌజింగ్ స్కీం అయిన వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజనతో పేద ప్రజలకు కోట్లాది ఇండ్లు కట్టించిన మహానుభావుడు, ఇప్పటికీ ఆ ఇండ్లే కనబడుతున్నాయన్నారు. కుగ్రామాలకు ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా రోడ్లు నిర్మించారన్నారు.

రామజన్మభూమి మందిర ఉద్యమానికి గళాన్ని అందించి, అయోధ్య రామమందిర నిర్మాణమే లక్ష్యంగా పనిచేసిన వాజపేయి కలలను నేడు నరేంద్రమోడి ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. ఆయన అడుగుజాడల్లో ముందుకెళ్లాలన్నారు.

# వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తితో స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం

## స్వదేశీ జాగరణ మంచ్ అఖిల భారత సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** స్వదేశీ జాగరణ మంచ్ అఃల భారతీయ సమావేశాలు సోమవారంతో ముగిసినట్లు తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్ కేశవ్ సోని తెలిపారు. ఈనెల 23న ఈ సమావేశాలు ప్రారంభం అయ్యాయని, ఈ సమావేశాల్లో తెలంగాణాకు చెందిన ప్రతినిధులతో పాటు దేశ వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారన్నారు.

ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న స్థితి గతులతో పాటు స్వావలంబి భారత అభియాన్, వికసిత భారత్ సంకల్పయాత్ర, దేశ ఆర్థిక, పురోగతి, నూతన వ్యాపారవేత్తలకు ప్రోత్సాహం లాంటి అంశాలపై కులంకశంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పట్ల స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నారు.

వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన ప్రతినిధుల వారి రాష్ట్రాలలో ఉన్న ఆర్థిక, సామాజిక, రాజకీయ అంవాల గురించి తర ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలిపారు. వోకల్ ఫర్ లోకల్ నినాద స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాలలో స్థానిక ఉత్పత్తుల కొనుగోలు, స్వదేశీ వ్యాపారుల ప్రోత్సాహం లాంటి అంశాలు ప్రాధాన్యంగా కార్యాచరణను వేగవంతం చేయడానికి ఈ సమావేశాలు ప్రతినిధులు అందరికి స్పష్టమైన దిశానిర్ధేశం చేశాయన్నారు.

# వీధికుక్కల దాడిలో చిన్నారి మృతి



శరత్ (ఫైల్)

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** వీధికుక్కలు మరోచిన్నారి ప్రాణాలను బలి తీసుకున్నాయి. అంబర్‌పేటలో నాలుగేళ్ల బాలుడు కుక్కల దాడిలో మృతి చెందిన ఘటనలు ఇంకా మన కళ్లముందు మెదలాడుతుండగానే..నగరంలో మరోదారుణం చోటుచేసుకుంది. షేక్‌పేటలో వీధికుక్కల దాడిలో 5నెలల చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి 17 రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆ చిన్నారి ప్రాణాలు విడిచాడు. స్థానికుల వివరాలు ప్రకారం..అంజి, అనూష దంపతులు షేక్‌పేట వినోబానగరంలో నివాసం ఉంటున్నారు. ఇద్దరూ కూలి పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నారు. ఈనెల 8వ తేదీన తమ 5 నెలల కుమారుడు శరత్‌ను గుడిసెలో పడుకోబెట్టి..అంజి, అనూషలు పనుల కోసం బయటికి వెళ్లారు. కాసేపటికి వచ్చి చూసేసరికి చిన్నారికి తీవ్రంగా గాయపడి..ఏడుస్తూ కనిపించారు. వెంటనే ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా..అక్కడి వైద్యులు నిలోఫర్‌కు పంపారు. నిలోఫర్ సిబ్బంది సూచనలతో చిన్నారిని మెరుగైన చికిత్స కోసం ఉస్మానియాకు తరలించారు. ఉస్మానియా వైద్యులు చిన్నారి శరత్‌కు శస్త్రచికిత్స చేసి..ఎన్ఎస్ ఐసియూలో ఉంచారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి 17రోజులపాటు మృత్యువుతో పోరాడి..చివరకు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. కుమారుడి మరణంతో అంజి, అనూష దంపతులు కన్నీరు మున్నీరు అయ్యారు. మూడు వీధికుక్కలు గుడిసెలోకి చొరబడి చిన్నారిపై దాడి చేసినట్లు సీసీ కెమెరాల్లో గుర్తించారు. ఈ ఘటనపై స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు. వీధి కుక్కలు చిన్నారులపై దాడిచేస్తున్నా..ఏ మాత్రం పట్టనట్లే ఉన్నారని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ‘ప్రజాపాలన’ను విజయవంతం చేయాలి

## దాన్ని ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లాల్సింది అధికారులే

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లను ప్రజాక్షేత్ర పరిధిలోని తీసుకుపోవాల్సిన బాధ్యత అధికారులపై ఉం టుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. సోమవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి సమ న్వయ సమావేశం మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రభుత్వం తలపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయ డంలో అధికారులదే కీలకపాత్ర ఉంటుందన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ఆయా గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన గ్రామసభల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామ సభల్లో దివ్యాంగులకు, మహిళలకు ప్రత్యేక దరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేయా లన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు 100 రోజుల్లో వంద శాతం అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణ విజయ వంతానికై తీసుకుంటున్న చర్యలు, ఏర్పాట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహకు వివరించారు. కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార అధికారులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్ అధకారుల, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




అధికారులకు సూచనలు చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

# లోకసభ ఎన్నికల్లో 14 స్థానాలు కాంగ్రెస్ చేజిక్కుతాయి

## పార్టీ నాయకురాలు విజయశాంతి ధీమా

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** రానున్న లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు గెలుస్తుందని ఆ పార్టీ నాయకురాలు విజయశాంతి పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌వేదిక పలు అంశాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పోలుస్తూ విజయశాంతి చురకలు అంటించారు. రేవంత్‌రెడ్డి సెలవు రోజున కూడా పనిచేస్తున్నారని, కానీ కెసిఆర్ పనిదినాన రోజున కూడా సెలవు తీసుకున్నారంటూ విమర్శించారు. పనిదినాలు సెలవు దినాలుగా, సెలవు దినాలు ఎట్లానూ సెలవు దినాలుగా నడిచిన గత సిఎం కెసిఆర్ ప్రభుత్వం, పని దినాలు పని చేసే దినాలుగా, సెలవు దినాలు కూడా ప్రజల కోసం అవసరమైనప్పుడు పనిచేయాల్సిన దినాలుగా నడుస్తున్న ఇప్పటి సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ ప్రభావం లోకసభ ఎన్నికల్లో కనిపిస్తుందని, 14 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు.

# భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్ టిక్కెట్ల పేరిట టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు



సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఇటీవల ముగిసిన వరల్డ్ కప్‌లో భాగంగా వైజాగ్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను చూసేందుకు టికెట్లు ఇప్పిస్తానని హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిని మోసం చేసి ఐదు లక్షల రూపాయలకు పైగా నగదును కాజేసిన నేరగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భం గా ఒక సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. హరియాణాలోని గురుగాంకు చెందిన మహమ్మద్ రియాజ్ (34) ఓ చీటర్. గతంలో కొన్ని కార్పొరేట్ కంపెనీలలో పనిచేసిన ఇతను ఈ సందర్భంగా క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్లను కొనేవాడు. దీంతో తానే ఓ గోల్‌మాల్ కంపెనిని ఏర్పాటు చేసి వెబ్‌సైట్ ద్వారా అమాయకులను మోసం చే యసాగాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడిని ఇతను ఇలాగే ఐదు లక్షల 26 వేల 360 రూపాయల ను కాజేశాడు. టికెట్లు ఇప్పిస్తానని నమ్మించిన రియాజ్ ఆ తరువాత పత్తా లేకుండా పోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారం గా సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చే బట్టి రియాజ్‌ను హరియాణాలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు.

# ఇచ్చే హామీలన్నీ నెరవేరుస్తాం

## ఆ రెండు యూనియన్లకు ఓటువేస్తే బూడిదలో వేసినట్టే

## గడియారం గుర్తుకే ఓటేయండి

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబరు 25:** మీ అమూల్యమైన ఓటు గడియారం గుర్తుకు వేసి గెలిపించాలని ఇచ్చిన మాటప్రకారం తప్పకుండా హామీలు నెరవేర్చుతానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గనిలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు, కార్మికుల శ్రేయస్సు కోసం ఐఎన్‌టీయూసీ యూనియన్ గెలిపించాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చింది అన్ని రకాలుగా కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. మీ డిమాండ్లను ఖచ్చితంగా తీర్చుతానని క్యాబినెట్‌లో నేను ఉన్న ఏ సమస్యనైనా పరిష్కరిస్తామని అన్నారు. ఆ రెండు యూనియన్ల టీబీజీకేఎస్, ఏఐటీయూసీలకు ఓట్లు వేయవద్దన్నారు. మాజీ ముఖ్య మంత్రి, గత ప్రభుత్వం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని అన్నారు. హైకోర్టు ఎన్నికలు నిర్వహించాలని చెప్పినప్పటికి నిర్వహించలేదని అన్నారు. కమ్యూనిస్టులు కలిసి పోటీ చేసేందుకు ఇష్టపడలేదన్నారు. కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చేది లేదు సమస్యలు పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. డబ్బులు ఇస్తేనే కారుణ్య నియామకాలు జరిగాయని ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క రూపాయి ఖర్చులేకుండా కారుణ్య నియామకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితిలో సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేయనివ్వం అన్నారు. కొత్త మైన్స్ ప్రారంభించి మొదటి సంవత్సరంలోనే ఖాళీ ఉన్న ఉద్యోగాలు పూర్తిచేస్తామని అన్నారు. ఐఎన్‌టీ యూసీ 6 గ్యారంటీలను తుచా తప్పకుండా నెరవేర్చుతామని అన్నారు. అనంతరం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బాగుండాలని, సింగరేణి కార్మికులకు మంచి జరగాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్‌టీయూసీని గెలిపించాలన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని 24 గంటలు అందుబాటులో ఉంటా అన్నారు. ఎప్పుడైనా తలుపు తట్టవచ్చునని కార్మికులను కట్టికిరెప్పలా కాపాడుకుంటా అని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంకు ముందు ఉంటానని సంస్థ అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఐఎన్‌టీయూసీ కార్యదర్శి సి.త్యాగరాజన్, ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ శంకర్‌నాయక్, వెలగపల్లి జాన్, సామా శ్రీనివాసరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నామా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### బొగ్గుగనులపై మంత్రి పొంగులేటి ప్రచారం

**కొత్తగూడెం:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో బుధవారం జరగబోయే యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని పీవీకే5 షాఫ్ట్, జీఎం ఆఫీస్, ఏరియా వర్క్‌షాప్, ఆర్సీహెచ్‌పీలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రచారం చేశారు. ఐఎన్‌టీయూసీ యూనియన్ ద్వారా ఆరు గ్యారెంటీలు ప్రకటించారు. నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు ప్రారంభించి నిరుద్యోగ ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం, సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణను అడ్డుకోవడం, సింగరేణి ఉద్యోగులందరికీ సొంతింటి కల 250 గజాలు ఇంటి స్థలం, రూ.20 లక్షలు వడ్డీలేని రుణం ఇప్పిస్తామన్నారు. ఈ ప్రచారంలో త్యాగరాజన్, కనకరాజు, డాక్టర్ శంకర్ నాయక్, ఆల్బర్ట్, ఎండీ రజాక్‌లు పాల్గొన్నారు.

# అత్యుత్సాహం ప్రదర్శించిన డిఎస్పీ

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి ఘోర అవమానం!



తనను అడ్డుకోవడంతో పోలీసులు, ఎస్‌అండ్‌పిసి సిబ్బందిని నిలదీస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో ఈ నెల 27వ తేదీ బుధవారం జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచార కార్యక్రమాలు సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగియనుండటంతో చివరిరోజు కావడంతో అన్ని కార్మిక సంఘాలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ తరపున ప్రచారం చేసేందుకు హెడ్డాఫీస్‌కు వచ్చారు. అయితే ఆయన పర్యటనను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన కొత్తగూడెం డీఎస్పీ, సింగరేణి ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎన్నికల ప్రచారం చేసేందుకు హెడ్డాఫీస్‌కు వచ్చిన టీబీజీకేఎస్, సీఐటీయూ నాయకులను పోలీసులు, ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది గేటు వద్ద ఆపివేసి మంత్రి పొంగులేటి పర్యటన, ప్రచారం జరుగుతోందని, ఎవరూ లోనికి వెళ్లవద్దని, కావాలంటే ఆయన పర్యటన ముగిసిన తర్వాత మీరు ప్రచారం చేసుకోండని వారిని అక్కడే ఆపివేశారు. ఆ తర్వాత ఏఐటీయూసీ నాయకులు హెడానడఫీస్‌కు రాగా ఈ సమయంలో ప్రచారం చేయకూడదని, మంత్రి ప్రచారం ఉందని, బందోబస్తులో భాగంగా మీరంతా వెనక్కి వెళ్లిపోవాలని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెడ్డాఫీస్‌కు చేరుకోవడంతో ఆయనను చూసిన ఎస్అండ్‌పీసీ సిబ్బంది హెడ్డాఫీస్ గేట్లు మూసివేశారు. ఇది చూసిన ఎమ్మెల్యే ఆగ్రహానికి లోనయ్యారు. ఎందుకు ప్రచారం చేసుకోనివ్వడం లేదని, ఎందుకు అడ్డుకుంటున్నారని చెప్పినా కానీ డీఎస్పీతో పాటు ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది అడ్డుకోవడం సరికాదని, వారికో న్యాయం, మాకో న్యాయమా అని నిలదీశారు. ఎంత చెప్పినా కానీ ఎమ్మెల్యేను సైతం లోనికి వెళ్లనీయకుండా అడ్డుకున్న విషయం తెలుసుకున్న డైరెక్టర్ (పా) బలరాం వెంటనే హెడ్డాఫీస్ ప్రధాన గేటు వద్దకు వచ్చి సెక్యూరిటీ సిబ్బందిని నిలదీశారు. ఎలాంటి గొడవలు జరగకుండా ఆయన నచ్చజెప్పారు. అందరి ముందు ఎస్ఎస్‌వోను మందలించారు. ఎమ్మెల్యే కూనంనేనిని హెడ్డాఫీస్‌లోకి తీసుకెళ్లారు. నియోజకవర్గ ఎమ్మెల్యేను అవమానించడం సరైంది కాదని నియోజకవర్గ ప్రజలు, సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పర్యటన ఉంటే ఎమ్మెల్యేను అవమానించడం సరికాదని చెప్తున్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతి ప్రతులు దగ్ధం

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 25, ప్రభాతవార్త:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 1927 డిసెంబరు 25న మనుస్మృతిని దగ్ధం చేసిన రోజును పురస్కరించుకుని సోమవారం ఆనేక మంది ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతి పత్రులను దహనం చేశారు. ఈ సందర్భంగా పివొడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, బి.ఎన్.రత్న, పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ సి.హెచ్.బాలకృష్ణ, దళిత నేతలు జి. శంకర్, ఎం.నర్సింగ్‌రావు తదితరులు మాట్లాడుతూ మానవజాతికి అత్యంత ప్రమాదకరమైన మనుస్మృతిని ప్రతి ఒక్కరూ దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. మను అనే వ్యక్తి మనుషుల మధ్య చిచ్చు పెట్టడానికి భారత సమాజాన్ని వర్ణాలుగా, కులాలుగా విభజించి, కొన్నికులాలను మాత్రమే పాలకులుగా ఉండటానికి వీలుగా మనుస్మృతిని రచించడం జరిగిందని ఆరోపించారు. సమాజంలో సమానత్వం రావాలంటే మను భావజాలాన్ని పూర్తిగా నిర్మూలించాలని, అప్పుడే సమ సమాజ నిర్మాణం జరుగుతుందని, దీని కోసం దేశభక్తి కలిగిన ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులి కల్పన, డా.నిమ్మ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



లోక్‌సత్తా ఇష్టాగోష్టిలో మాట్లాడుతున్న లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ

# యువతతోనే మార్పు సాధ్యం

## లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ

**హుస్నాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** యువత ఆలోచనా విధానంతోనే పరిపాలనలో మార్పులే తేగలుగుతారని వారితోనే మార్పు సాధ్యమని ఈ నేపథ్యంలో దేశం గురించి కానీ రాష్ట్రం గురించి కానీ పాలకుల్లో మార్పులు తెచ్చేలా లోక్‌సత్తా పని చేయాలని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాశ్ నారాయణ వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా సోమవారం ఆయన హుస్నాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా హుస్నాబాద్ ప్రాంత లోక్‌సత్తా కార్యాలయంలో సమావేశమై ప్రసంగించారు.పలు రాజకీయ పార్టీలు తమ విజయం కోసం ప్రజల అవసరాలను తాకట్టు పెట్టేలా ఎన్నో లెక్కకు మించిన వాగ్దానాలు చేస్తూ ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తూ దిగజార్చే విధంగా ఉంటున్నాయని విద్యవైద్యం లాంటి రంగాలు అన్ని వర్గాలకు లాభించే విధంగా ఉండాలని ఆయన సూచించారు. వ్యక్తిప్రయో జనాల కోసం కాకుండా సామాజికంగా సామూహికంగా లాభం ఒనగూర్చే విధంగా ఉండేలా అపుడే అభివృద్ధి దిషలో పయనిస్తామని ఇందుకు గాను యువతలో చైతన్యం రగిలించేలా లోక్‌సత్తా కొత్తశక్తితో పని చేయాల్సిన అవసరం ఉందని జయప్రకాశ్ నారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు బండారు రామ్మోహన్‌రావు, పందిళ్ల శంకర్, తుమ్మనపల్లి శ్రీనివాస్, పార్థసారథి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తోటి మహిళలకు స్ఫూర్తి ..

2023 స్త్రీ శక్తి

చరిత్రలో మొదటి వ్యక్తిగా నిలిచిపోయే అవకాశం ఒక్కరికే వస్తుంది. వీళ్లంతా అటువంటి ప్రత్యేకమైన వ్యక్తులే! తమ శక్తి, సామర్థ్యాలతో తోటి మహిళల్లో స్ఫూర్తి నింపుతున్నారు.

**సైగలతో న్యాయం...** కేరళలోని


సారా

కొట్టాయంకు చెందిన సారా బధిరురాలు. తండ్రి చార్టర్డ్ అకౌంటెంట్. తల్లి గృహిణి. బెంగళూరు సెయింట్ జోసెఫ్ న్యాయ కళాశాలలో ఎల్ఎల్బి పూర్తి చేసింది. కర్ణాటక బార్ కౌన్సిల్‌లో సభ్యురాలు. సుప్రీంకోర్టులో జరిగిన ఓ కేసు విచారణలో సైగలభాషతో వాదించి అందరినీ ఆశ్చర్యపరిచింది. సైన్ లాంగ్వేజ్‌లో వాదనలు జరగటం దేశంలో ఇదే మొదటిసారి. ఈమె వాదనను ఇండియన్ సైన్ లాంగ్వేజ్ వ్యాఖ్యాత సౌరవ్‌రాయ్ చౌదరి అనువదించారు. 'ఈ విజయంతో నాలాంటి వారందరిలో స్ఫూర్తి నింపాలనే నా కల నెరవేరింది. ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింద'ని చెబుతోంది సారా.

**దుబాయ్ సిరిమంతురాలు...** చదువులో తమ తలరాతను మార్చుకున్న వాళ్లెందరో.. ఆ కోవకే చెందుతారు జులేకా హాస్పిటల్ గ్రూప్ ఛైర్మన్


జులేకా

జులేకా దౌడ్. ఈమెది నాగపుర్. పేద కుటుంబం. తండ్రి కూలీ. కుటుంబ పరిస్థితుల్ని అర్థం చేసుకున్న జులేకా కష్టపడి చదివారు. నాగ్‌పూర్‌లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో మెడిసిన్, గైనకాలజీలో స్పెషలైజేషన్ పూర్తి చేశారు. 1964లో ప్రాక్టీస్ కోసం యూఎస్ వెళ్లిన.. తొలి భారత మహిళా వైద్యురాలిగా రికార్డుకెకొక్కరు. 1992లో జులేకా హాస్పిటల్ గ్రూప్‌ను ప్రారంభించి, అడ్వాన్స్‌డ్ హెల్త్‌కేర్ సర్వీసులను అందిస్తున్నారు. 10వేలకు పైగా ప్రసవాలు చేశారు. ఈమె కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం 2019 'ప్రవాసి భారతీయ సమ్మాన్' అవార్డుతో సత్కరించింది. 'ఫోర్బ్స్ మిడిల్ ఈస్ట్ ఆఫ్ 100 ఇండియన్ లీడర్స్ ఇన్ యుఎఇలో చోటు దక్కించుకున్న 84 ఏళ్ల జులేకా ప్రస్తుతం రూ.3632 కోట్ల రెవెన్యూతో దుబాయ్‌లోనే అత్యంత సంపన్న భారతీయ మహిళగా రికార్డు సృష్టించారు.

**తండ్రి చూపిన బాటలో..** అమ్మాయిలు ఫలానా పనే చేయాలి. అనే మూస ధోరణికి స్వస్తి


సీమా

చెబుతూ మన దేశంలోనే మొదటి మహిళా వోల్వో పైలట్‌గా రికార్డు సృష్టించింది సీమా ఠాకూర్. సీమా తండ్రి హిమాచల్ రాష్ట్ర రవాణా విభాగంలో పనిచేసేవారు. చిన్నప్పుడు ఆగి ఉన్న బస్‌లో నాన్న ఒళ్లో కూర్చుని స్టీరింగ్‌ను అటూ ఇటూ కదుపుతూ అల్లరిచేసేది సీమీ. అలా డ్రైవింగ్‌పై ఆసక్తి పెంచుకున్న ఈమె.. నాన్న మరణాంతరం ఆయన స్థానంలోకి అడుగుపెట్టి.. హిమాచల్ రోడ్‌వేస్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో తొలి మహిళా బస్సు డ్రైవర్‌గా నియమితురాలైంది. హిమాచల్‌లోని క్లిష్టమైన రహదారుల్లో డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరుస్తోంది. రొహ్రూ నుంచి సిమ్లా మీదుగా ఢిల్లీకి 500 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 12 గంటల్లో చేరుకుంది. దృఢ సంకల్పంతో అడుగులు వేస్తే మహిళలు ఏ రంగంలో అయినా రాణించగలరని నిరూపిస్తోంది సీమ.

**ఎక్స్‌ప్రెస్ వేగంతో దూసుకొచ్చి...** మగవాళ్లకి


సురేఖా

మాత్రమే సాధ్యమనుకున్న రంగంలో మూడు దశాబ్దాల క్రితమే అడుగుపెట్టి ఆసియాలోనే మొదటి మహిళా రైలు డ్రైవర్‌గా గుర్తింపు పొందారు మహారాష్ట్రకు చెందిన సురేఖాయాదవ్. తల్లిసోనాబాయి. తండ్రి భోస్లే. కరాడ్‌లోని గవర్నమెంటు పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా చేసిన సురేఖ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కి మొట్ట మొదటి లోకో పైలట్‌గా ఎంపికై మరోసారి చరిత్ర సృష్టించారు.

**ఫైర్ ఫైటర్‌గా...** దిశది గోవాలోని పెర్నెం. చిన్నప్పటి నుంచి సాహసాలంటే ఇష్టం. ఆ మక్కువతోనే యూనిఫాం ధరించి, దేశ సేవకు అంకితమయ్యే ఉద్యోగమే చేయాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే విమానాశ్రయాల్లో అగ్నిమాపక సేవలందించే 'ఏరోడ్రోమ్ రెస్క్యూ ఫైర్ ఫైటింగ్ యూనిట్‌కు ఎంపికై గోవాలోనే తొలి మహిళా ఫైర్‌ఫైటర్‌గా ఘనత సాధించింది. ఇటీవలే మరో మెట్టెక్కి


దిశ.

'క్రాష్ ఫైర్ టెండర్ ఆపరేటర్‌గా సర్టిఫికేషన్ పొందిన దిశ.. ఈ ఘనత సాధించిన మహిళా ఫైర్‌ఫైటర్‌గా చరిత్రకెక్కింది.

**గోల్ కొట్టింది.....** ఈ ఏడాది జరిగిన ఆసియా క్రీడల్లో సిల్వర్ దక్కించుకుని, భారత మొట్టమొదటి మహిళా గోల్ఫర్‌గా చరిత్ర సృష్టించింది. అదితి అశోక్. నాన్న అశోక్ గోల్ఫ్ క్రీడాకారుడు. ఆయన స్ఫూర్తితో ఐదున్నరేళ్ల వయసులోనే క్రీడల్లోకి అడుగుపెట్టిన అధితి. కొన్నాళ్లకే బెంగళూరు గోల్ఫ్ క్లబ్, కర్ణాటక గోల్ఫ్ అసోసియేషన్ తరఫున ఎన్నో పోటీల్లో పాల్గొంది. 2015 వరకు అమెచ్యూర్ గోల్ఫర్‌గా రాణించిన ఈమె.. ఏషియన్ యూత్ గేమ్స్, యూత్ ఒలింపిక్స్, ఆసియా క్రీడలు.. ఈ మూడింటిలో పాల్గొన్న తొలి, ఏకైక భారత గోల్ఫ్ క్రీడాకారిణిగా నిలిచింది. 2016లో జరిగిన లేడీస్ యూరోపియన్ టూర్‌లో


అదితి

విజయం సాధించి.. ఈ ఘనత అందుకున్న తొలి గోల్ఫ్ క్రీడాకారిణిగా నిలిచింది. 2017లో మహిళల ప్రొఫెషనల్ గోల్ఫ్ అసోసియేషన్ (ఎల్‌పిజిఎ) ప్లేయర్‌గా అర్హత పొందిన మొదటి ఇండియన్‌గానూ రికార్డులకెక్కింది అదితి. ❑

# 10వ పాశురం

నోత్తుచ్చువర్క్కమ్ పుగుగిన్ఱ అమ్మనాయ్!
మాత్తముమ్ తారారో వాశల్ తిఱవాదార్
నాత్త త్తుళాయ్‌ముడి నారాయణన్, నమ్మాల్
పోత్తప్పఱై తరుమ్ పుణ్ణియనాల్, పణ్డొరునాళ్,
కూత్తత్తిన్ వాయ్‌వీళ్న్ద కుమ్భకరణనుమ్
తోత్తమునక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో
ఆత్త అనన్దలుడై యాయ్! అరుంగలమే!
తేత్తమాయ్ వన్దు తిఱవేలో రెమ్బావాయ్!



## తిరుప్పావై


**పదవ పాట**

మంచినోము నోచి, స్వర్గఫలముల దోచన
గొల్లభామలందు గొప్పదానవమ్మ
అతిశయమ్ము వీడి అరుదెంచవమ్మ
మనసార మా తోటి మాటలాడమ్మ
కుంభకర్ణుడు ఓడి నిదురనీకిచ్చెనా?
అతినిద్ర పోతగున అతనినే మించి
శ్రీకృష్ణుదాచిన ఓ చిన్నదానా
పట్టి ఇచ్చెను తులసి పరిమళాలు
మా గొప్ప గోష్ఠికి మణివినీవమ్మ
పరిశుభ్రముగ వచ్చి తలుపు తెరువమ్మా!

**భావం:** ఇంకొక గోపిక ముందుగానే నోమునోచినది. సుఖానుభవము పొందుచున్నది. తలుపులు తెరవకపోయినను మాతో మాట్లాడరాదా, నిదురలో నీచే ఓడిపోయినందుకు కుంభకర్ణుడు తన సొత్తు అయిన గాఢనిదురను నీకు కప్పంగా ఇచ్చాడా? అధికమైన నిదురమత్తును వదులు, మైకము వీడు అని గోపికను మందలిస్తున్నారు. తులసీమాలల అలంకరణతో, కిరీటముగల నారాయణుడు, పుణ్యస్వరూపుడు అయిన కృష్ణుణ్ణి మంగళాశాసనములు పాడిన 'పఱ'యను వాయిద్యమును మనకి చ్చును. మాకందరకు మణిరత్నం లాంటి దానివి అని పొగుడుతూ త్వరగా వచ్చి తలుపు తీయవమ్మా అని వెలుపలి గోపికలు లోపలి గోపికను కోరుతున్నారు.

**ఫలం:** అన్ని కష్టాలు తీరుట కొరకు. ❑


## ముత్యాల ముగ్గు



15చుక్కలు
3 వరుసలు
ఇటు అటు వదిలి
3 వరకు


-సాయి శరణ్య
కెఆర్ఆర్ హిల్స్


సి . రాజ్యలక్ష్మి
ఎస్ఆర్ నగర్



15 చుక్కలు
3 వరుసలు
3 వరకు
సరి చుక్కలు

# గుడ్డు పెంకులతో చర్మ సౌందర్యం ..



వ్యర్థాలు అంటూ వంటింట్లో చాలా పదార్థాల్ని పడేస్తుంటాం. కానీ వాటితోనూ బోలెడన్ని ఉపయోగాలున్నాయని తెలుసుకొని ఆశ్చర్యపోతుంటాం. గుడ్డు పెంకులు కూడా అలాంటివే! ఇంటి మొక్కలకు ఎరువుగా, చీడపీడల్ని నివారించ డానికి.. ఇలా పలు రకాలుగా ఉపయో గపడే ఇవి చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలోనూ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు అదెలాగో తెలుసుకుందాం..



**ముఖానికి మెరుపు ....** చర్మంపై ఏర్పడే మృతకణాల వల్ల ముఖం అంద విహీనంగా కనిపిస్తుంది. అయితే వాటిని తొలగించి.. వాటి స్థానంలో కొత్త కణాల్ని ఉత్పత్తి చేసే గుణాలు గుడ్డు పెంకుల్లో ఉన్నాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులోని క్యాల్షియం కొత్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందుకోసం మన చేయాల్సిందల్లా. కొన్ని గుడ్డు పెంకుల్ని తీసుకొని శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత వాటిని మెత్తటి పొడిలా చేసుకొని.. ఒక గుడ్డ తెల్లసొలో వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంటయ్యాక కడిగేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ వల్ల ముఖానికి తేమ అందుతుంది. ఇది చర్మానికి ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. తద్వారా మృతకణాలు తొలగిపోయి ముఖం మెరుపును సంతరించుకుంటుంది. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే సత్వర ఫలితం ఉంటుంది.

**సున్నితమైన చర్మమా? ...** సున్నితమైన చర్మం ఉన్న వారు ఏ వాతావరణాన్నీ తట్టుకోలేదు. ఎండ వేడికి త్వరగా కందిపోవడం, చల్లటి వాతావరణంలో చర్మం పొడిబారిపోవడం, ఎర్రటి దద్దుర్లు.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ఇలాంటి వారు గుడ్డు పెంకుల్ని ఉపయోగిస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు. ఇలాంటి వారు గుడ్డ, పెంకుల్ని ఉపయోఇస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం గుడ్డు పెంకుల్ని బాగా కడిగి పొడి చేసుకోవాలి. ఒక బౌల్ యాపిల్ సిడార్ వెనిగర్ తీసుకొని.. ఈ పొడిని అందులో వేసి బాగా కలుపుకొని ఐదు రోజుల పాటు నాననివ్వాలి.ఆ తర్వాత ఒక కాటన్‌ని ఈ మిశ్రమంలో ముంచి, పిండి ముఖానికి అప్లై చేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే ఆయా సమస్యలు తగ్గుముఖం పట్టడం గమనించచ్చు. మంచి ఫలితాన్నిస్తుంది కదా అని ఏదైనా అతిగా వాడితే అనర్థమే.. అలాగే గుడ్డు పెంకుల్లోని క్యాల్షియం కూడా మోతాదుకు మించితే మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ ప్యాక్‌లో ఎంత వాడాలన్న విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల్ని సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది. ❑

# చదివింది గుర్తుండాలంటే...



చదివింది గుర్తుండా లంటే పదే పదే చదవాలంటారు. కానీ అందరికీ నచ్చక పోవచ్చు. ఇలాంటప్పుడు ఏం చేయాలంటే ..

**చూడకుండా రాయాలి:** చదివింది మర్చి పోకుండా ఉండాలంటే, చూడకుండా రాయాలి. నేర్చుకున్న పాఠం వెల్లవేయడం కన్నా, చూడకుండా రాసే క్రమం లో మెదడు చదివింది గుర్తు చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఫలితంగా పాఠం ఎక్కువ కాలంపాటు గుర్తుండిపోతుంది.

**నేర్పాలి :** చదివింది ఎంత వరకూ ఒంటబట్టిందో తెలుసు కోవాలంటే నేర్చుకున్న పాఠాన్ని ఇంకొకరికి నేర్పాలి.

**బొమ్మలు, పేజీ నంబర్లు :** కొన్నిసార్లు పాఠం ఆ పాఠం ఉన్న పేజీ నంబరు లేదా ఆ పేజీలో ఉన్న బొమ్మతో సహా గుర్తుండిపోతుంది. ఇలాంటప్పుడు పాఠంలోని అంశం గుర్తురాకపోతే అక్కడ ఉన్న బొమ్మ లేదా పేజీ నంబరు స్ఫురణకు తెచ్చుకునే ప్రయత్నం చేయాలి.

**కోడ్:** ఒక దీర్ఘమైన సమాధానాన్ని గుర్తుపెట్టుకోవడం కష్టం అయితే అదే సమాధానం లోని సబ్ హెడ్డిం గుల మదటి అక్షరాలన్నీ తెలిపి ఓ కెడ్ వర్డ్‌గా గుర్తుపెట్టుకుంటే, పరీక్ష హాలులో పూర్తి సమాధా నం తొందరగా జ్ఞాపకం వచ్చే వీలుది. ❑

# ఎముకలు దృఢంగా ..



**ఎముకలు దృఢంగా** ఉండాలంటే పెరుగు, జున్ను లాంటి పాల ఉత్పత్తులు తినాలి. సీతాఫలం, సపోటా పండ్లల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వీటిని తరచూ తినాలి. బాదం, పిస్తా, నువ్వులు, పప్పుల్లో కూడా కాల్షియం బాగా ఉంటుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవాలి. చిరు ధాన్యాల్లో కూడా కాల్షియం బాగా ఉంది. వీటిని తింటే కూడా ఎముకలు గట్టిగా ఉంటాయి. ❑

# కరివేపాకు పచ్చడి..



**కావలసినవి :**

కరివేపనాకులు- రెండు కప్పులు, ఎండుమిర్చి-10, చింతపండు-పెద్ద ఉసిరికాయ అంత పరిమాణం, పొట్టు తీసిన మినపగుళ్లు - ఒకటిన్నర టేబుల స్పూను, నువ్వులు, టీ స్పూను, ఉప్పు రుచి సరిపడా, పచ్చికొబ్బరి తురుము-ముప్పావు కప్పు, బెల్లం-టేబుల్ స్పూను,

**తయారీ :**

- బాణలిలో నూనెవేసి కాగనివ్వాలి. కాగిన నూనెలో మినపగుళ్ళ, ఎండు మిర్చి వేయించి పక్కన పెట్టుకోవాలి.
- ఇదే బాణలిలో నువ్వులు వేసి దోరగా వేయించాలి. ఇవి వేగిన తరవుఆత కరివేపాకు ఆకులు, చింతపండు , రుచి సరిపడా ఉప్పువేసి వేయించాలి.
- కరివేపాకు వేగిన తరువాత దించేసి, కొబ్బరి తురుము వేసికలిపి పక్కన పెట్టుకోవాలి.
- కరివేపాకు మిశ్రమం వేడి తగ్గిన తరువాత బెల్లం వేసి మెత్తగా నూరుకుంటే కరి వేపాకు పచ్చడి రెడీ. అన్నం, చపాతీ, ఇడ్లీ, దోశవల్లోకి బావుంటుంది. ❑

# మీ మధ్య డబ్బు గొడవలా..



మధ్య డబ్బు గొడవలా.. వైవాహిక జీవితంలో చికాకులు తలెత్తడానికి కారణం.. డబ్బు సమస్యలు కూడా. ఆ కారణంగా మీ బంధం విఛ్చిన్నం కాకూడదంటే ఈ సూత్రాలను తప్పక పాటించాలంటారు నిపుణులు..

ఏ ఇంట్లో అయినా సరే. రాబడిని బట్టే ఖర్చులు ఉండాలి. లేదంటే ఆర్థిక క్రమశిక్షణ లోపించి ఒడుదొడుకులు తప్పకపోవచ్చు. ఇద్దరూ కలిసి కూర్చుని కుటుంబ అవసరాలను నిర్ణయించుకోండి. ఈ క్రమంలో ఇద్దరూ వేర్వేరు అభిప్రాయాలతో ఉండొచ్చు. కొన్ని సార్లు మీకు అవసరమనిపించింది మీ వారికి అనవసరంగా తోచొచ్చు. అలాగని వాదులాడుకోకండి. ఓపిగ్గా ఎదుటివారికి నచ్చచెప్పండి. అర్థం చేసుకుంటారు. దేనికైనా పట్టూ విడుపూ ఉండాలన్న విషయాన్ని మాత్రం మరిచిపోవద్దు.

**క్రమశిక్షణ కావాలి: ...** మంచి జీవితం గడపాలన్నా, సమాజంలో మనుగడ సాధించాలన్నా డబ్బు కావాలి. అలాగని విచ్చలవిడిగా ఖర్చు చేయడం లేదంటే ప్రతి చిన్న విషయంలోనూ పిసినారితనం చూపించడం వంటివి వద్దు. చాలా సందర్భాల్లో ఇవే వాదులాటకు కారణమవుతాయి. చిన్న మొత్తాలను పొదుపు చేయడం, అనవసర ఖర్చులను తగ్గించుకోవడం, ఉన్నదానిలో సంతోషంగా ఉండటానికిప్రయత్నించడం వంటివి మీ భవిష్యత్తునే కాదు, మీ బంధాన్నీ సంతోషంగా ఉంచుతాయి.

**నమోదు చేయాల్సిందే :** ఇద్దరూ ఉద్యోగులైతే.. ఖాతాలో నెల జీతం జమ అయిన రోజు నుంచి తీసిన ప్రతి రూపాయి లెక్క రాయండి. అదనపు ఖర్చుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయండి ఈ పద్ధతి వల్ల డబ్బు ఎక్కడ వృథాఅవుతోందో అర్థమవుతుంది. చెల్లింపులకు సంబంధించిన రసీదులు, ఈ ఎమ్ఐలూ, బీమా పాలీలు, క్రెడిట్ కార్డు బిల్లులు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు వంటివన్నీ దగ్గర ఉంచుకోండి. లేదంటే మీ ఖర్చుల్ని లెక్కేయడానికి, మీ పొదుపు వివరాలను పొందుపరచడానికీ ఇప్పుడు ఎన్నో స్మార్ట్ యాప్‌లూ ఉన్నాయి. వాటిల్లో లాగిన్ అయితే సరి సులువుగా మీ లావాదేవీలు పట్టు చిక్కుతాయి. భవిష్యత్తు మీద భయంతో గొడవలు పడే పరిస్థితీ ఎదురుకాదు.

**. సంతోషాలూ ఉండాలి. ...** అలాగని సరదాలు కోల్పోవాల్సిన అవసరం లేదు. దానికీ కొత్త బడ్జెట్ పెట్టుకోండి. అలాగే అనుకోని అపదలూ ముంచుకురావచ్చు. ఇలాంటి వాటి కోసం కొంత సొమ్ముని ప్రతి నెల పక్కన పెట్టండి. ❑

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com



## బౌలింగ్ అటాక్‌కోసమే పేసర్లపై ఆర్సీబీ ఫోకస్

**బెంగళూరు:** ఐపిఎల్ మినీ వేలంలో ఆర్సీబీ నిర్ణయాలపై మిశ్రమ స్పందన వస్తోంది. బౌలింగ్ అటాక్ బలోపేతంచేసుకునేందుకు వేలంలోకి వచ్చిన ఫ్రాంఛైజీ అంచనాలు లేని ప్లేయర్లపై భారీ ధర వెచ్చించింది. తమ నిర్ణయాలు సరైనవని ప్రణాళికప్రకారమే సొంతంచేసుకున్నామని ఆర్సీబీ కోచ్ ఆండీఫ్లవర్ అన్నాడు. వెస్టిండీస్ ప్లేయర్ అల్జారీ జోసెఫ్ కోసం ఆర్సీబీ రూ.11.50 కోట్లు ఖర్చుచేసింది. అన్‌క్యాప్డ్‌ప్లేయర్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌యశ్‌దయాల్‌కోసంరూ.5 కోట్లు పెట్టింది. అలాగే లాకీ ఫెర్గుసన్‌పై రెండుకోట్లు, టామ్ కరన్‌పై 1.50 కోట్లు, సౌరభ్ చౌహాన్‌పై 20 లక్షలు, స్వప్నిల్ సింగ్ 20 లక్షలు పెట్టి వేలంలో కొనుగోలుచేసింది వేలంకంటే ముందే ముంబయి జట్టునుంచి కామెరాన్‌గ్రీన్‌ను ట్రేడింగ్‌చేసింది. గ్రీన్‌రాకతో మిడిలార్డర్ బలంపెరిగిందని, నాలుగైదు స్థానాల్లో గ్లెన్ మాక్స్‌వెల్, కామరెనాన్‌లు బ్యాటింగ్‌కు వస్తారన్నాడు ఆరోస్లేస్‌లో దినేశ్‌కార్తీక్, టాప్ ఆర్డర్‌లో డుప్లెసిస్, విరాట్‌కోహ్లీ, రజత్‌పటీదార్‌లు ఉంటారని గొప్ప బ్యాటింగ్‌ఆర్డర్ అని చెప్పుకొచ్చాడు. వేలానికి ముందు ఆర్సీబీ వదనద ఉన్న వారు ఫాఫ్‌డుప్లెసిస్, గ్లెన్ మాక్స్‌వెల్, విరాట్‌కోహ్లీ, కామరాన్‌గ్రీన్, రజత్‌పటీదార్, అనుజ్‌రావత్, దినేశ్‌కార్తీక్, సుయాస్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్‌శర్మ, మనోజ్ భాండాగే, మయాంక్ దాగర్, ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ రీస్ టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్‌కుమార్, విజయ్‌కుమార్ వైషాక్‌లున్నారు. వదిలేసిన వారిలో హసరంగ, హర్షల్, హేజిల్‌వుడ్, పిన్ అలెన్, బ్రేస్‌వెల్, విల్లీ, పార్నెల్, సోనుయాదవ్, షాబాజ్ అహ్మద్, అవినాశ్‌సింగ్, సిద్ధార్థ్‌కౌల్, కేదార్‌జాదవ్‌లున్నారు.

## షమీ లేకున్నా భారత్‌తో పోటీ సవాలే!

### సఫారీ కెప్టెన్ టెంబా బవుమా



**సెంచూరియన్:** స్టార్‌పేసర్ మహ్మద్ షమీ జట్టులో లేకున్నా టీమిండియా బౌలింగ్ లైనప్ పటిష్టంగా ఉందని సౌతాఫ్రికా టీమ్ కెప్టెన్ టెంబా బవుమా అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్2023-25లో భాగంగా సొంతగడ్డపై జరిగేరెండు టెస్ట్‌ల సిరీస్‌లో పరానయటకభారత్‌తో సౌతాఫ్రికా రెడీ అవుతోంది. ఈ సిరీస్‌లోని తొలిమానయచ్ మంగళవారం సెంచూరియన్ వేదికగా జరు గుతోంది. ఈ మ్యాచ్‌నేపథ్యంలో మీడియా తో మాట్లాడిన టెంబా బవుమా మహ్మద్‌ష మీ లేకున్నా భారత బౌలింగ్ దళం పటిష్టంగానే ఉందన్నాడు. గడచిన ఐదు పదేళ్లలో టెస్ట్‌ల్లో భారత్ అద్భుత విజయాలు సాధించిందన్నాడు. వారి బౌలింగ్ అటాక్‌పటిష్టంగా మారడం వల్లే ఇది సాధ్యమైందని బవుమాచెప్పాడు. భారత్‌ను ఓడించాలంటే తీవ్రంగా కృషిచేయాలని, క్రికెటర్లుగా మంచి ప్రత్యర్థితో ఆడాలనే కోరుతామని, షమీ బౌలింగ్‌లో మాజట్టులో చాలా మంది బ్యాటర్లు ఆడాలనే కోరతారని అయితే గాయం కారణంగా రానప్పటికీ టీమిండియా బలంగానే ఉందని అన్నాడు. బౌలింగ్ ఎవరుచేసినా మమ్మల్ని ఒత్తిడికి గురిచేస్తారని, సొంతగడ్డపై ఆడటం సానుకూల అంశమే అయినా బలమైన బౌలింగ్ లైనప్ ఉన్న భారత్‌తో పోటీ సవాల్‌లాంటిదేనన్నాడు. ఇరుజట్లమధ్య జరిగే తొలి టెస్ట్‌కు భారీ అడ్డంకి వస్తోంది. ఈ మ్యాచ్ ఝరిగే సెంచూరియన్‌లో భారీ వర్షం కురుస్తోంది. మంగళవారం కూడా వర్షంపడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇప్పటికే సెంచూరియన్ మైదానాన్ని పూర్తిగా కవర్లతోకప్పి ఉంచారు.

## ఆసీస్‌తో వన్డేసిరీస్‌కు ఉమన్ ఇండియా రెడీ

**న్యూఢిల్లీ:** వుమన్ ఇండియా మరో సిరీస్‌కు సిద్ధం అయింది ఇంగ్లండ్, ఆసీస్ టెస్టుల్లో ఆ జట్లను చిత్తుగా ఓడించి రికార్డుసృష్టించింది. స్వదేశంలో ఆసీస్‌తోజరిగే టి20 వన్డే సిరీస్‌లకు భారతమ హిళాజట్టును బిసిసిఐప్రకటించింద.ఇ నలుగురు అన్‌క్యాప్‌నడ ప్లేయర్లకు వన్డే జట్టులో చోటు దక్కింది. టి20ల్లో అరంగేట్రంచేసిన శ్రేయాంక పాటిల్, టిటాస్‌సాధు, సైకా ఇషాక్ వన్డేజట్టులోకి వచ్చారు. మరోవైపు 20 ఏళ్ల మన్నత్‌కశ్యకు వన్డే, టి20 జట్లలో ఛాన్స్ దక్కింది. స్వదేశంలో టీమిండియా ఆసీస్ జట్టుతోమూడు వన్డేలు, మూడు టి20లు ఆడుతుంది. ఈనెల 28 నుంచి వన్డే సిరీస్‌ప్రారంభం అవుతుంది. అన్ని వన్డేలు ముంబయిలోని వాంఖడే స్టేడియంలోనే జరుగుతాయి. టి20 సిరీస్ జనవరి ఐదవ తేదీనుంచి ప్రారంభం కానుంది. అన్ని టి20 మ్యాచ్‌లు ముంబయిలోని డివై పటేల్‌స్టేడియంలో జరుగుతాయి. వన్డే జట్టులో హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలో స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, దీప్తశర్మ, యస్తికాభాటియా, రిచాఘోష్, అమంజోత్‌కౌర్, శ్రేయాంక పాటిల్, మన్నత్ కశ్యప్, సైకా ఇషాక్, రేణుకాసింగ్ ఠాకూర్, టిటాస్ సాధు, పూజావస్త్రాకర్, స్నేహ్‌రాణా, హర్లీన్ డియోల్‌లు ఉన్నారు.



## ఎల్‌ఎస్జీ మెంటార్‌గా సురేష్ రైనా?



**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌లో సురేష్‌రైనా కొత్త పాత్రలో కనిపిస్తున్నాడు. ఈసారి చెన్నైజట్టుకు కాకుండామరోజట్టుకు సేవలందిస్తున్నట్లు తెలిసింది. లక్నో సూపర్‌జెయింట్స్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. మిస్టర్ ఐపిఎల్‌గా పేరున్న సురేష్‌రైనా ఇప్పటికే ఎల్‌ఎస్జీతో ఒపనపందంచేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికితోడు రైనా చేసిన ట్వీట్‌కూడా బలంచేకూరుస్తోంది. అది అంతా అబద్ధం అని నెట్టింట వైరల్ అయితే అది నిజం ఎందుకు కాకూడదు అని రైనా చేసిన ట్వీట్‌తో ఎల్‌ఎస్జీ మెంటార్‌గా వెళుతున్నాడన్నది నిజం అని తెలుస్తోంది. ఇప్పటివరరకూ మాజీ ప్లేయర్ గౌతమ్‌గంభీర్ ఉన్నాడు. వేలానికి మందు ఆ పదవికి రాజీనామాచేసి తన పాతజట్టు కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో డీల్‌కుదుర్చుకున్నాడు.గంభీర్‌స్థానం రైనాతోభర్తీచేసేందుకు ఎల్‌ఎస్జీ సిద్ధం అవుతోంది. ఐపిఎల్‌లో రైనాకు మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకూ సీఎస్కే తరపున ఆడిన ఈ లెఫ్ట్‌హ్యాండర్ 2016, 2017లలో గుజరాత్ లయన్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. సిఎస్కే బ్యాన్ పూర్తయ్యాక మళ్లీజట్టుతరపున వచ్చాడు. 2022 సీజన్‌కుముందు రిటైర్మెంట్ పలికాడు. అప్పటినుంచి వ్యాఖ్యాతగా కొనసాగుతున్నాడు.

## దక్షిణాఫ్రికా పిచ్‌లపై బౌలర్లదే ఆధిపత్యం

### మ్యాచ్‌కు ముందు కెప్టెన్ రోహిత్



**సెంచూరియన్:** భారత్ ప్రొటీస్‌జట్లమధ్య జరిగే తొలిటెస్ట్‌పై మ్యాచ్‌కు ముందు కెప్టెన్ రోహిత్‌శర్మ మీడియాతోమాట్లాడాడు. ఈ సిరీస్‌ను విజయంతోఆరంభించాలని చూస్తున్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ దక్షిణాఫ్రికా పిచ్‌లపై బౌలర్లు ఆధిపత్యంతో ఉంటారన్నాడు. సఫారీ పిచ్‌లు పేసర్లకు అనుకూలంగా ఉంటాయని, బౌన్స్ ఎకునకవగా ఉండే వికెట్‌పై పేసర్లు పట్టు సాధిస్తారన్నాడు. మానయచ్‌జరుగుతున్న కొద్దిపిచ్‌పై పగుళ్లు వల్లబానయటర్లకు కష్టం అవుతుందని, మ్యాచ్‌జరిగే ఐదురోజులు మొత్తంపిచ్ ఒకేలా ఉంటుందని, ఐదు రోజులూ బంతి బౌన్స్ అవుతూనే ఉంటుందన్నాడు. ప్రతిరోజూ బౌలర్లను ఎదుర్కొనడం సవాలేనని, గతంలో ఇక్కడ ఆడిన అనుభవం ఉంది. ప్రస్తుతంజట్టులో చాలామంది సీనియర్లు ఉన్నారని, ఇలాంటపరిస్థితుల్లోప్రొటీస్ క్వాలిటీ బౌలింగ్ అటాక్‌పైచేయి సాధించడం అంత ఈజీ కాదని, ఇలాంటిపరిస్థితుల్లోనే అద్భుతంగా పోరాడి విజయం సాధిస్తే సంతోషంగా ఉంటుందన్నాడు టెస్టుకు సిద్ధం కావడానికి మంచి సమయం ఉందని, విజయం సాధించేందుకుప్రయత్నిస్తామని రోహిత్ అన్నాడు.

## ధోనీ రికార్డుపై కన్నేసిన రోహిత్

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ ఓటమి తర్వాత రెస్ట్‌లో ఉన్న కెప్టెన్‌రోహిత్‌శర్మ మళ్లీ టెస్ట్ సిరీస్‌తో సిద్ధం అయ్యాడు. రోహిత్‌తోపాటు సీనియర్ ఆటగాల్లు విరాట్‌కోహ్లీ, జస్‌ప్రీత్‌బుమ్రా ఈసిరీస్‌లోభాగం కానున్నారు. మంగళవారంనుంచి సెంచరియన్ వేదికగా జరిగే తొలిటెస్టుతోసిరీస్ షురూ అవుతోంది. ఈటెస్టుకుముందు రోహిత్‌శర్మను అరుదైన రికార్డు ఊరిస్తోంది. మొదటి టెస్ట్‌లో హిట్‌మ్యాన్ రెండు సిక్స్‌లు కొడితే టెస్టుక్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన రెండో భారత ఆటగాడిగా రికార్డుల కెక్కుతాడు. ఈక్రమంలో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీని రోహిత్ అధిగమిస్తాడు. టెస్టుల్లో ఇప్పటివరకూ రోహిత్‌శర్మ 77 సిక్స్‌లు, ధోనీ 78 సిక్స్‌లు బాదు. ఇక ఈ అరుదైన ఘనత సాధించిన జాబితాలో టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 90 సిక్స్‌లతో తొలిస్థానంలో ఉన్నాడు.

## బాక్సింగ్‌డే టెస్టుకు భారీ వర్షం ముప్పు

### నేడు టీమిండియా వర్సెస్ సౌతాఫ్రికా తొలిటెస్ట్



**సెంచూరియన్:** దక్షిణాఫ్రికా పర్యటనలోఉన్న టీమిండియా ప్రపంచటెస్ట్ ఛాంపియన్‌షిప్ 23-25లోభాగంగా ఆతిథ్య దక్షిణానరఫికాతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. మంగళవారం జరిగే బాక్సింగ్‌డే టెస్ట్‌కు విజయమే లక్ష్యంగా బరిలోకి వస్తోంది.అయితే ఈ బాక్సింగ్ డే టెస్ట్‌కు భారీ వర్షం అడ్డంకి అవుతోంది. మంగళవారం కూడా భారీ వర్షం పడే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికలతో మైదానాన్ని పూర్తిగా కవర్లతో కప్పి ఉంచారు. వర్షం కారణంగా టీమిండియా తమ చివరి ప్రాక్టీస్ సెషన్‌ను రద్దుచేసుకుంది. మ్యాచ్‌జరిగే సమయంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షంకురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే తొలిరోజు ఆటపూర్తిగా రద్దయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలిరోజే కాకుండా రెండోరోజు ఆటకూడా రద్దయ్యే అవకాశాలున్నాయి. వర్షంకారణంగా మ్యాచ్‌కు అంతరాయం కలిగి ప్రారంభం అయితే పిచ్‌పూర్తిగా బౌలర్లకు సహకరిస్తుంది. పేసర్లు స్వింగ్, రివర్స్ స్వింగ్‌తోనిప్పులు చెరుగుతారు పేస్‌కు అనుకూలంగా ఉండే దక్షిణాఫ్రికా పిచ్‌లపై బ్యాటింగ్ బ్యాటర్లకు సవాలే. ఇక టెస్ట్ టీమ్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్వీజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్ సిరాజ్, ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణలు బరిలోకి దిగుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 11-37, Morampudi Centre, Rajahmundry-533103. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No. 64863